సాహిత్య గవాక్షం గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 129, పేజీలు : 12 వెల : 6.50

కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ డాల్ లేక్

గ్యాంగ్‌స్టర్ హత్యకు రూ. 20 లక్షల సుపారీ

5లో



## నింగిలోకి దూసుకెళ్లిన 'అగ్ని' జ్వాల

### 'ప్రైమ్' పరీక్ష సక్సెస్

**బాలాసోర్, జూన్ 8:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన వ్యూహాత్మక, అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని' ప్రైమ్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని శ్రేణి క్షిపణుల్లో ఒకటైన దీనిని ఒడిశా తీరంలోని బాలాసోర్ వద్ద బుధవారం పరీక్షించారు. ఈ ప్రయోగంలో అగ్ని ప్రైమ్ నిర్ణీత లక్ష్యాలను ఛేదించి ≫2

# ఉత్తమ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు



గురువారం 2023-24 విద్యాక్యాలెండరును విడుదల చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

### అవార్డులు ప్రదానం చేస్తామన్న సిఎం జగన్
### 12 నుంచి విద్యాకానుక కిట్ల పంపిణీ
### నాడు, నేడు రెండోదశ కింద పాఠశాలల అభివృద్ధికి రూ. 3,287.08 కోట్లు
### డిసెంబర్‌కు పనులన్నీ పూర్తి: సిఎం జగన్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆశయాలకు తగినట్లుగానే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 10వ తరగతి విద్యార్థులు సాధించిన విజయాలు ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలకు నిదర్శనమన్నారు. అన్ని తరహా ప్రభుత్వ పాఠశాలల్లో టాప్-10 ర్యాంకులను 64 మంది విద్యార్థులు సాధించారనే అధికార నివేదికను గమనిస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ఇదే పరిస్థితి ప్రభుత్వ కళాశాలల్లో ఉందన్నారు.టాప్-10 ర్యాంకులను 27 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంతటి ప్రతిభను చూపించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ఇస్తామన్నారు. విద్యాశాఖపై సిఎం జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. 2023-24 విద్యాక్యాలెండరును ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటి బాలికలకు, రెండోది కో-ఎడ్యుకేషన్‌గా ఉండాలన్నారు.జనభా అధికంగా ఉన్న ఆ మండలంలోని రెండు గ్రామాలు, పట్టణాల్లో రెండు హై స్కూళ్లను ఏర్పాటు చేసి,వాటిని జూనియర్ కళాశాలలూ అప్‌గ్రేడ్ చేయాలన్నారు.వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. నాడు, నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు.సరిపడిన సిబ్బంది లేని చోట కొత్త సిబ్బందిని నియమించాల ≫2

# ఎ-8 అవినాష్




## వివేకా హత్యకేసులో అవినాష్‌ను 8వ నిందితుడుగా చేర్చిన సిబిఐ

- కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో అవినాశ్, భాస్కర్‌రెడ్డి ప్రమేయం
- తండ్రీ, కుమారుడు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు యత్నం
- శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే హత్యాస్థలికి అవినాష్ చేరిక
- భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే
- భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక విషయాలు
- అవినాష్‌ను అరెస్ట్ చేసిన విషయాన్ని సిబిఐ గోప్యంగా ఉంచడం మరో ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై గురువారం సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. దీనిపై శుక్రవారం సిబిఐ కోర్టు తీర్పును వెలువరించనుంది. కాగా, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో సిబిఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ కేసులో సిబిఐ ఎనిమిదో నిందితుడగా చేర్చింది. గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో అవినాష్‌రెడ్డిని సహనిందితుడిగా పేర్కొన్నారు తప్ప ఎక్కడా కూడా నిందితుడిగా చెప్పలేదు. కానీ, ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో మాత్రం ఏ8గా సిబిఐ ప్రస్తావించింది. వివేకా హత్యకు కుట్ర,సాక్ష్యాలను చెరిపివేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి,అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని,దీనికి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సిబిఐ పేర్కొంది. కేసును పక్కదారి పట్టించే విధంగా,సాక్షులను ప్రభావితం చేసేందుకు భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి అడుగడుగునా ప్రయత్నిస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఎన్.శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి చేరారు.

ఉదయం 5.20కి ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. కేసు పెట్టొద్దని పోస్టుమార్టం వద్దని సిఐ శంకరయ్యకు అవినాష్, శివశంకర్‌ంరెడ్డి చెప్పారు. సిబిఐకి,కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభపెట్టే ప్రయత్నం చేశారు. ఇలా దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,శివశంకర్‌రెడ్డి అనేక ప్రయత్నాలు చేశారు. వివేకా హత్య విషయం సిఎం జగన్‌కు ఉదయం 6.15కి ముందే తెలుసని సిబిఐ పునరుద్ఘాటించింది. వివేకా పిఏ బయటకు చెప్పక ముందే జగన్‌కు తెలుసని దర్యాప్తులో గుర్తించామని సిబిఐ పేర్కొంది. ఈ దశలో భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే దర్యాప్తును, కీలక సాక్షులను ప్రభావితం చేస్తారు. కడప,పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్‌రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి,అతన్ని అరెస్ట్ చేసినప్పుడు కడపలో జరిగిన ధర్నాలు, ప్రదర్శనలే భాస్కర్‌రెడ్డి బలానికి నిదర్శనం. భాస్కర్‌రెడ్డి బయట ఉంటే చాలు ≫2



## కేరళను తాకిన రుతుపవనాలు

### తెలుగు రాష్ట్రాలకు ఆలస్యమయ్యే అవకాశం!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారత వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారమే కేరళను తాకినట్లు అధికారికంగా ప్రకటించింది. అంతకు ముందు శుక్రవారం రుతుపవనాలు కేరళను తాకొచ్చని ఐఎండి అంచనా వేసింది. అయితే ఒకరోజు ముందుగానే చేరుకుంది. రుతుపవనాల రాక ప్రభావంతో రానున్న 48 గంటల్లో కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

ఇక తెలుగురాష్ట్రాల్లో కాస్త ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశించి అవకాశం ఉందని చెబుతోంది. వారం తర్వాతే అంతటా వర్షాలు ఉంటాయని పేర్కొంది. ఈ యేడాది దోబూచులాడిన రుతుపవనాలు, ఆలస్యంగా ≫2



ఈ-ఆటోలకు క్లాప్‌జెండా ఊపుతున్న సిఎం జగన్

## చెత్త సేకరణలో ఇ-ఆటోలు

### పారిశుద్ధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు

### జెండాఊపి ఇ-ఆటోలను లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంతటా ఆరోగ్యవంతమైన వ్యవస్థ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సిఎం పునరుద్ఘాటించారు. అందుకు అనుగుణంగా రాష్ట్రానికి క్షేత్రస్థాయి నుంచి నగర పాలక సంస్థలవరకు స్వచ్ఛంగా ఉంచుతున్నామన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరుస్తూ, క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందిస్తున్నారు. చిన్న, చిన్న మున్సిపాలిటీలను సైతం చెత్త రహితంగా మారుస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు వీలుగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా చిన్న పురపాలక ≫2

# ఎపికి 5 తెలంగాణకు 12

### కొత్త మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం

### దేశ వ్యాప్తంగా 50 కాలేజీలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** దేశంలో కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణలో 12 కొత్త మెడికల్ కాలేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో (ఏలూరు, మచిలీపట్నం,నంద్యాల, రాజమహేంద్రవరం,విజయనగరం జిల్లాల్లో) ఐదింటికి ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీల్లో 150 సీట్లతో మొదలు కానున్నట్లు కేంద్ర వైద్య,ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తెలంగాణలోని మేడ్చల్,వరంగల్,భూపాలపల్లి,కామారెడ్డి,కరీంనగర్,ఖమ్మం,ఆసిఫాబాద్,నిర్మల్,సిరిసిల్ల,వికారాబాద్,జనగాం,హైదరాబాద్‌లలో కొత్త కాలేజీల ఏర్పాటుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో ఆరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సిఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో ఫాదర్ కొలంబో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మిగిలిన అన్ని కాలేజీలు ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే వైద్య రంగంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ మొదటి స్థానం సాధించడమే లక్ష్యంగా ఆ శాఖ ప్రణాళికలు రచిస్తోంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు కావడం చాలా గర్వకారణమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో మంకమ్మతోట పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నగర మేయర్ సునీల్‌రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేయడంతో పాటు కరీంనగర్ జిల్లా మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపితో 'నువ్వా, నేనా'!

### 450 సీట్లలో అధికారపార్టీపై ఒకే విపక్షం పోటీ!

### ఎవరి బలం ఉన్న చోట ఆ పార్టీ బరిలోకి

**న్యూఢిల్లీ, జూన్8:** వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఉమ్మడిగా ఎదుర్కొనే విషయంలో వ్యూహాన్ని రూపొందించడానికి ప్రతిపక్ష పార్టీలు ముహూర్తం ఖరారు చేశాయి. ఈ నెల 23న బీహార్‌లోని పాట్నా వేదికగా విపక్ష నేతలు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా అభ్యర్థుల ఎంపికలో ఓ ముఖ్యమైన ఎజెండాపై ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అత్యధిక స్థానాల్లో బిజెపిపై ద్విముఖ పోరుకు దిగాలని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో కనీసం 450 స్థానాల్లో ఈ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలని విపక్షాలు భావిస్తున్నట్లు సమాచారం. అంటే ఈ స్థానాల్లో బిజెపి అభ్యర్థిపై ప్రతిపక్షాల్లో కేవలం ఒకపార్టీ నుంచే అభ్యర్థిని నిలబెడతారన్న మాట. బిజెపి వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆలోచన చేసినట్లు తెలుస్తున్నది. జూన్23న ఈ వ్యూహంపై ప్రధానంగా చర్చించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యూహంలో భాగంగా ప్రాంతీయ పార్టీలు తమకు బాగా పట్టున్న నియోజవర్గాల్లో బిజెపిపై నేరుగా బరిలోకి దిగుతాయి. ఇక జాతీయ పార్టీలు అధికార బిజెపికి ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న రాష్ట్రాల్లోకాంగ్రెస్, ఆయా జాతీయ పార్టీల అభ్యర్థులను నిలబెట్టనున్నారు. ఈ ఫార్ములాను తొలుత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. అయితే ఆచరణలో ఇది సాధ్యమేనా?అన్నదే ఇక్కడ ప్రధాన సమస్య. ఎందుకంటే జాతీయ స్థాయిలో విపక్షాలైన రెండు పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. దీంతో ఈ అంశంపైనా విపక్షాలు చర్చించనున్నట్లు సమాచారం.

విపక్షాల భేటీకి పాట్నా వేదికగా ఎంచుకున్నందుకు ఓ కారణం ఉంది. ఈ నగరం విపక్ష రాజకీయాలకు హబ్‌గా పేరొందింది. గతం లోనూ ఇక్కడ ప్రతిపక్షాల సమావేశం జరిగింది. ఎమర్జెన్సీ తర్వాత నాటి అధికార కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఆ భేటీ జరిగింది. అయితే ఈ సారి బిజెపికి వ్యతిరేకంగాజరుగుతున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ కూడా పాల్గొంటుంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలో జరిగే సమావేశానికి కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, హాజరయ్యేందుకు అంగీకరించారు. ఇంకా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఝార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఎన్సీపి, శివసేన అధినేతలు శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే తదితరులు పాల్గొంటున్నారు.

## ముక్కలుగా కోశాడు.. కుక్కర్‌లో ఉడికించాడు!

● శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య ● ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని ఘాతుకం

5లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి

## అంబాపురం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అరెస్ట్

### విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లు నమోదు చేసిన కేసులో అరదండాలు

**విజయవాడ క్రైం,జూన్ 8,ప్రభాతవార్త:** విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లుగా టు టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసులో అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి రవీంద్రరెడ్డిని అరెస్ట్ చేసినట్లు డిసిపి వేజెండ్ల అజిత పేర్కొన్నారు. గురువారం విజయవాడ,టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా,యటపాక మండలం, రాఘవాపురానికి చెందిన యువతి విజయవాడ, అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో 2017 నుండి 2020 వరకు జిఎన్ఎం నర్సింగ్ కోర్సు చదివింది. ఆ సమయంలో సదరు కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి తనతో అనేక సార్లు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు అదే విధంగా సర్టిఫికెట్‌లను ఇవ్వనని భయపెట్టి, బలవంతంగా పలుమార్లు ≫2



గురువారం బెల్‌గ్రేడ్‌లో సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ రాష్ట్రపతి ముర్ముకు ఘనస్వాగతం పలికిన దృశ్యం

# ఎ-8 అవినాష్

>> పులివెందులలో సాక్షులు ప్రభావితమైనట్లే. భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే. సాక్షులను, ఆధారాలను ప్రభావితం చేస్తే కేసుకు పూడ్చలేని నష్టం. దర్యాప్తునకు సహకరించానని భాస్కర్‌రెడ్డి చెప్పడం అబద్దం. కడప ఎస్పీ సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డిపై గతంలో 3 కేసులు ఉన్నాయి.

పేలుడు పదార్థాల చట్టం సహా 3 కేసులు గతంలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో రెండు కేసులు వీగిపోగా, మరొకటి తప్పు కేసుగా తేల్చి కొట్టివేశారు. కేసుల ప్రకారం భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. వివేకా హత్య కేసులో ప్రమేయాన్ని చూసినా.... భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకమే. ఏప్రిల్ 16 నుంచి జైల్లో ఉన్నంత మాత్రాన బెయిల్‌కు కారణం కారాదు. దస్తగిరి విషయంలో దర్యాప్తు నిష్పక్షపాతంగానే ఉంది. దస్తగిరికి కడప కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దస్తగిరి అరెస్ట్ చేసి రూ.20వేలు, ఇద్దరి పూచీ కత్తుతో బెయిల్‌పై విడుదల చేశాం. రక్తం మరకలు తుడవక ముందే ఫోటోలు, వీడియో తీశారు కాబట్టి సాక్ష్యాలకు ఆటంకం లేదన్న వాదన సరికాదు. బెయిల్ సమయంలోనే సాక్ష్యాలను లోతుగా పరిశీలించడం తగదు. ప్రస్తుత దశలో సాక్ష్యాలను పరిశీలించడం ప్రాసిక్యూషన్‌కు నష్టం అని సిబిఐ వెల్లడించింది. ఇదిలా ఉండగా, వివేకానందరెడ్డి హత్య కేసులో గోప్యంగా కీలకపరిణామం చోటు చేసుకున్నట్లు తెలిసింది.

ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని గత శనివారం (జూన్ 3,2023) ఆరెస్ట్ చేసి, ఆ వెంటనే విడుదల చేసినట్లు సమాచారం. మే31న హైకోర్టు ముందస్తు బెయిల్ ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులు, రూ.5లక్షల పూచీకత్తుపై అవినాష్ రెడ్డిని విడుదల చేసినట్లు తెలిసింది. అవినాశ్‌రెడ్డిని ఆరెస్ట్ చేస్తే విడుదల చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసిన సిబిఐ, వివేకా హత్యకేసులో ఇప్పుడు అవినాష్‌రెడ్డిని ఏ8గా చేర్చడం గమనార్హం. అవినాష్‌రెడ్డి ఆరెస్ట్‌ను సిబిఐ గోప్యంగా ఉంచడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్ అని పేర్కొన వచ్చు.

**భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు: సునీత**

వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత కోరారు. ఈమేరకు సిబిఐ కోర్టులో లిఖితపూర్వక వాదనలు సమర్పించారు. వివేకా హత్య కేసు లోతుగా దర్యాప్తు జరగాల్సి ఉందని, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులను, దర్యాప్తును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. భాస్కర్‌రెడ్డి ప్రమేయంపై పలువురు సాక్షుల వాంగ్మూలాలు ప్రస్తావించారు. మరోవైపు వివేకాహత్య కేసులో సిబిఐ న్యాయవాదికి సాయంచేసేలా అనుమతించాలని సునీత దాఖలు చేసిన పిటీషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16కు సిబిఐ కోర్టు వాయిదా వేసింది.

# 'అగ్ని' జ్వాల

>> నట్లు అధికారులు గురువారం వెల్లడించారు. ఎపిజె అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డివో) బుధవారం రాత్రి ఈ ప్రయోగంనిర్వహించింది.

అభివృద్ధి దశల్లో మూడుసార్లు విజయవంతంగా పరీక్షించారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి వాటిని విభిన్న లొకేషన్లలో అమర్చి దీన్ని ప్రయోగించారు. క్షిపణిపూర్తిస్థాయి సామర్థ్యం అందుకుందని ఈ పరీక్షతో తేలింది.

# జగనన్న ఆణిముత్యాలు

>> న్నారు. వరుసగా నాలుగవ ఏడాది జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. విద్యాకానుకలో ఏ వస్తువులో నాణ్యత లేకుండా చూడాలన్నారు. జూన్12వ తేది నుంచి పాఠశాలలు తెరుస్తున్నందున ఆ రోజుకు విద్యాకానుక అందాలన్నారు. ఒక వారోత్సవంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు విద్యాకానుక నాణ్యత విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. నాణ్యత పాటించేలా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాతో నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. ఇప్పటికు 93శాతం విద్యాకానుక వస్తువులను నిర్దేశిత కేంద్రాల్లో పంపిణీకి సిద్దం చేసినట్లు తెలిపారు. సిఎం ఆదేశాలకు మేరకు పుస్తకాలన్నింటికి కుడా సిద్ధం చేసామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. మొదటి దశ నాడు, నేడు పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ఆరో తరగతి పైబడిన తరగతుల్లో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటుపైన సిఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ప్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపైన సిఎం జగన్ ఆరా తీసారు. ఫ్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపై సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు. ప్యానెల్స్ ఎలా వినియోగించాలన్న అంశంపై వీడియో కంటెంట్ టీచర్లుకు పంపించాలని సిఎం జగన్ అన్నారు. కంపెనీల ప్రతినిధులు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీలకు శిక్షణ ఇస్తారని, వీరి ద్వారా టీచర్లుకు శిక్షణ ఇస్తామని అధికారులు సీఎం జగన్ తెలిపారు. ఐఎఫ్‌పీలతో పాటు స్మార్ట్ టీవీల వినియోగం, ట్యాబులు, బైజూస్ యాప్‌పైనా టీచర్లుకు శిక్షణకు అందిస్తామన్నారు. నాడు, నేడు రెండో దశ కింద చేపట్టిన పనుల ప్రగతిని సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షించారు. నాడు, నేడు రెండో దశ కింద ఇప్పటికే రూ.3,287.08 కోట్లు ఖర్చు చేసామని అధికారులు వెల్లడించారు. 22,224 స్కూళ్లలో రెండో దశ నాడు, నేడు పనుల జరుగుతాయన్నారు. డిసెంబరు నాటికి నాడు, నేడు రెండో దశ పనులు పూర్తవుతాయని తెలిపారు. నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు, ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సీఎం జగన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది. ఏటా గోరుముద్ద అనే మధ్యాహ్నం భోజనంలో రాగి జావ ఇవ్వడం వలన ప్రభుత్వంపై రూ.86 కోట్లు అదనపు భారం పడుతుంది. రాగి జావ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తం మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లుతో, పాఠశాలలవ విద్యార్థులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిల్లలకు సదుపాయాలు కల్పించడం సహా మేధో వికాసం పెంచడంపై ప్రత్యక దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్, మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడం వలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు. ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని. ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయకూడదన్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబిరెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ ఎంవి శేషగిరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

>> ప్రవేశించాయి. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పడమట గాలులు కొనసాగుతున్నాయి. అంతకుముందు పశ్చిమ గాలుల లోతులో పెరుగుదల, ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్, కేరళ తీర ప్రాంతాలపై మేఘావృతం ఉధృతం కావడం వంటి పరిణామాలు కనిపించాయి. తెలంగాణలో మూడు రోజుల పాటు అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది వాతావరణ శాఖ. అయితే గురు, శుక్రవారాల్లో ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎపికి ఉపశమనం కాస్త ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తోంది.



గురువారం హాజ్‌యాత్రికులతో కలిసి మాట్లాడుతున్న సిఎం జగన్

# హాజ్ యాత్రికులతో కలిసి సిఎం జగన్ ప్రార్థనలు

**విజయవాడ, జూన్8, ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు. హాజ్ యాత్రికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు. వారికి ప్రభుత్వం ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు, గురువారం సాయంత్రం గుంటూరుజిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఏర్పాటు చేసిన హాజ్ యాత్రికులు శిబిరానికి సీఎం జగన్ వెళ్ళారు. అక్కడ నుంచి హాజ్‌యాత్ర బృందం బయలుదేరనున్న సమయంలో సిఎం జగన్ వారిని కలిసారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హాజ్ యాత్రికులు తొలిసారిగా నంబూరు శిబిరం నుంచి బృందంగా బయలుదేరుతున్నారు. వారితో కలిసి ప్రార్దనలు చేసిన అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం తరపున హాజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వ ప్రజాభ్యున్నతి, సంక్షేమ కార్యక్రమాల గురించి, ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని సిఎం జగన్ తెలిపారు. హాజ్ యాత్రలో మీకు ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందన్నారు. హాజ్ యాత్రలో ఇబ్బంది తలెత్తకుండా కమిటీని పంపిస్తున్నామని తెలిపారు. హాజ్ యాత్రికులకు ఏ సమస్య వచ్చినా అంజాద్ బాషా చూసుకుంటున్నారన్నారు. తనతో పాటు, అంజాద్‌పాషా, అధికారులు మీకు అందుబాటులో ఉంటారని సీఎం జగన్ హాజ్ యాత్రికులకు సీఎం జగన్ భరోసా ఇచ్చారు. సీఎం జగన్ ముస్లిం మైనార్టీలకు ఇస్తున్న సహకారం పట్ల డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రిన్సిపాల్ అరెస్ట్

>> తనతో లైంగికదాడికి పాల్పడ్డాడని, మూడు సార్లు గర్భ నిరోధక మాత్రలతో గర్భస్రావం చేయించాడని, అనంతరం అనారోగ్య సమస్యల వలన జిఎన్ఎం నర్సింగ్ ట్రైనింగ్ చేయలేక స్వగ్రామం వెళ్లిపోయానని, ఈ నెల5న ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడని న్యూస్ ఛానెల్స్‌రాగా సదరు యువతి టు టౌన్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేసింది. ఫిర్యాదుపై ఫోక్సో చట్టంతో పాటు ఎస్‌సి ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం, తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు. సదరు సంఘటనపై నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని, తన పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, టు టౌన్‌సిఐ ఎ.సుబ్రహ్మణ్యం, వారి సిబ్బందితో సదరు ఘటనపై విచారించి, నిందితు డైన ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

# మాగుంట రాఘవ్‌కు బెయిల్... సుప్రీంకు ఈడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** ఢిల్లీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు బెయిల్ పిటీషన్‌ను తిరస్కరిస్తే ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చిందని కోర్టు దృష్టికి అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) తీసుకొచ్చారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై వెంటనే విచారణ చేపట్టి స్టే ఇవ్వాలని ఏఎస్‌జీ కోరారు. ఈడీ దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపడతామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ రమేశ్ బిందాల్‌తో కూడిన వెకేషన్ బెంచ్ తెలిపింది. మాగుంట రాఘవకు 15రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ బుధవారం ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:08/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 687593 | 1st Prize Rs.100000/- 168530 |
| 2nd Prize Rs.7000/- 79209 | 2nd Prize Rs.7000/- 27913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15609 43430 43789 45997 61457 | 00068 03620 07000 30132 39574 |
| 64758 76845 84326 91150 92656 | 43829 53204 72094 83834 89692 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1986 2237 2352 3274 5631 7533 7774 | 0070 2641 3230 3813 5206 5256 5774 |
| 7800 8104 9113 | 6081 6281 8705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0139 0709 2143 2443 2642 3036 7139 | 0855 1718 3048 3154 5057 5528 6601 |
| 7653 7874 8305 | 7748 9594 9956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1978 3828 5252 6194 7453 8886 | 0076 1348 2440 4696 5976 7318 8484 |
| 0263 2035 3973 5290 6217 7470 9019 | 0147 1350 2626 4841 6004 7326 8498 |
| 0408 2177 3987 5295 6334 7512 9118 | 0293 1361 3015 5118 6200 7463 8607 |
| 0463 2240 4144 5367 6398 7591 9152 | 0428 1392 3096 5219 6251 7609 8820 |
| 0567 2345 4220 5368 6431 7608 9256 | 0444 1450 3162 5244 6292 7803 8916 |
| 0796 2408 4274 5565 6453 7709 9446 | 0472 1477 3247 5261 6348 7834 9030 |
| 0814 2672 4533 5570 6495 7935 9577 | 0556 1527 3347 5266 6362 7954 9184 |
| 0819 2946 4576 5588 6566 8066 9682 | 0582 1554 3492 5327 6371 7964 9430 |
| 0825 3021 4602 5603 6671 8162 9711 | 0727 1682 3525 5359 6376 7966 9501 |
| 1220 3323 4765 5630 6706 8339 9792 | 0783 1780 3794 5496 6430 7972 9746 |
| 1376 3440 5006 5641 6770 8446 | 0849 1886 4009 5579 6437 8146 |
| 1445 3485 5031 5752 6885 8620 | 1047 2027 4451 5595 6679 8169 |
| 1694 3563 5047 5861 6990 8661 | 1061 2183 4474 5796 6879 8221 |
| 1720 3646 5098 6088 7019 8761 | 1334 2290 4664 5884 6917 8301 |
| 1739 3740 5127 6142 7039 8870 | 1339 2336 4681 5925 7028 8338 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:08/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 858644 | 1st Prize Rs.100000/- 665525 |
| 2nd Prize Rs.7000/- 05829 | 2nd Prize Rs.7000/- 08880 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01595 12332 13477 24786 50325 | 02406 14489 22860 31148 43079 |
| 54361 80837 85440 87154 93284 | 51303 59701 80141 81618 94787 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0274 2549 3101 3210 4504 4761 6435 | 0799 1003 1318 1923 2773 2889 5839 |
| 6535 7238 9846 | 8454 8815 9332 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0344 1915 2782 3725 4207 4582 4686 | 0084 0378 2076 2661 2969 7034 7639 |
| 7274 8478 9549 | 8313 8514 8733 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 0945 2318 4434 5369 7309 8646 | 0109 1491 2086 3354 5151 7350 8912 |
| 0081 1098 2616 4435 5546 7510 8783 | 0197 1544 2162 3492 5183 7518 9001 |
| 0090 1360 2784 4562 5704 7526 8911 | 0263 1628 2171 3574 5222 7529 9192 |
| 0222 1365 2901 4567 5739 7556 9090 | 0255 1667 2196 3628 5392 7589 9266 |
| 0267 1376 2924 4614 6117 7772 9333 | 0325 1688 2203 3931 5956 7626 9375 |
| 0476 1466 3282 4650 6144 7824 9376 | 0417 1727 2483 4029 6166 7627 9575 |
| 0506 1481 3481 4714 6183 7930 9406 | 0538 1759 2488 4106 6223 7657 9631 |
| 0556 1681 3684 4763 6199 8124 9608 | 0615 1770 2735 4180 6227 7738 9742 |
| 0615 1686 3736 4916 6307 8213 9773 | 0638 1782 2769 4246 6287 7864 9743 |
| 0655 1806 3821 4970 6322 8236 9784 | 0729 1823 2834 4346 6342 7900 9864 |
| 0687 1890 4021 4991 6579 8304 | 0746 1836 2985 4483 6467 7920 |
| 0754 1964 4260 5197 6606 8306 | 0920 1843 3033 4531 7015 8051 |
| 0757 2048 4305 5281 6855 8401 | 0978 1892 3081 4590 7225 8415 |
| 0913 2060 4364 5296 6988 8490 | 1052 1987 3091 4741 7237 8420 |
| 0924 2301 4407 5336 7127 8541 | 1277 2072 3127 5049 7274 8716 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:08/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 194276 | 1st Prize Rs.50000/- 469687 |
| 2nd Prize Rs.7000/- 17587 | 2nd Prize Rs.7000/- 38157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15666 20098 21180 26394 27735 | 06617 09482 36144 46266 47174 |
| 45457 60409 65250 79083 98594 | 47392 54357 54693 83133 96826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0992 1016 1924 4362 4691 5235 5355 | 0228 1723 3716 4958 5364 6360 7724 |
| 6087 6267 7708 | 7866 8617 8914 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2105 3577 3742 4578 4730 5238 5282 | 0198 0447 1284 1720 2557 3777 4700 |
| 5649 6351 8897 | 4962 6813 9897 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1621 3780 5187 6212 7385 8869 | 0033 1454 4056 5631 7177 8390 9477 |
| 0146 1669 3791 5190 6324 7616 8957 | 0274 2000 4084 5672 7199 8394 9493 |
| 0180 1810 4070 5221 6695 7789 8993 | 0294 2283 4085 5722 7457 8396 9596 |
| 0389 2318 4136 5421 6768 7791 9154 | 0305 2298 4118 5792 7543 8405 9612 |
| 0485 2365 4161 5429 6886 7802 9250 | 0325 2390 4475 5869 7594 8414 9621 |
| 0507 2485 4254 5436 6889 7851 9334 | 0361 2590 4521 5881 7794 8446 9622 |
| 0680 2650 4284 5483 6894 7871 9393 | 0372 3062 4645 5888 7879 8601 9631 |
| 0720 2705 4365 5487 6921 7886 9618 | 0460 3096 4739 6265 7892 8631 9661 |
| 0963 2834 4497 5576 6925 8062 9748 | 0497 3102 4812 6356 7943 8790 9869 |
| 1050 3105 4581 5688 7005 8088 9959 | 0521 3372 4929 6427 7972 8844 9972 |
| 1252 3238 4600 5967 7012 8172 | 0628 3612 5312 6483 8030 8925 |
| 1331 3269 4864 5992 7134 8370 | 0854 3673 5315 6588 8108 8987 |
| 1357 3355 4880 6086 7214 8523 | 0938 3842 5440 6596 8133 9224 |
| 1492 3371 4902 6134 7254 8688 | 1227 3949 5491 6654 8218 9277 |
| 1545 3532 5050 6174 7368 8817 | 1236 4007 5504 6672 8296 9437 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:08/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 213145 | 1st Prize Rs.50000/- 786988 |
| 2nd Prize Rs.7000/- 93812 | 2nd Prize Rs.7000/- 54388 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28533 31677 47777 58138 61182 | 01460 04263 18563 26289 26604 |
| 72331 80425 95160 95598 97715 | 55610 61118 68483 83168 83172 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1418 2310 2666 3696 3871 4159 4638 | 0635 0703 0970 4123 5049 5608 6086 |
| 5549 5854 9440 | 6244 6421 7309 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0156 0723 1419 2172 3221 4513 4842 | 0276 0826 3244 4328 4498 4518 6393 |
| 5121 6361 9180 | 7194 7917 9032 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 2522 3461 4552 6263 7423 8940 | 0000 1090 3206 4910 6678 7999 9305 |
| 0358 2806 3484 4614 6292 7436 9098 | 0053 1774 3248 5118 6829 8025 9337 |
| 0665 2877 3537 4654 6305 7724 9215 | 0098 1874 3384 5247 6911 8224 9425 |
| 0767 2903 3699 4731 6401 7752 9356 | 0129 1926 3514 5265 6922 8297 9625 |
| 0818 2954 3739 4892 6418 7984 9420 | 0162 2353 3608 5327 7132 8309 9638 |
| 1100 3015 3760 4976 6508 8042 9586 | 0192 2422 3784 5678 7200 8625 9790 |
| 1125 3077 3809 5146 6542 8044 9717 | 0318 2438 3901 5710 7372 8737 9797 |
| 1256 3096 3839 5663 6568 8060 9823 | 0331 2487 4051 5802 7499 8892 9828 |
| 1396 3226 3866 5770 6610 8284 9922 | 0337 2489 4225 5828 7504 8895 9879 |
| 1786 3245 3991 5794 6634 8301 9968 | 0419 2490 4271 5983 7584 8980 9984 |
| 2015 3295 4100 5998 6676 8536 | 0437 2513 4386 6004 7770 9013 |
| 2139 3357 4121 6008 6693 8545 | 0529 2676 4459 6007 7916 9131 |
| 2292 3368 4243 6021 6827 8807 | 0758 2679 4479 6211 7926 9186 |
| 2302 3384 4324 6251 6961 8893 | 0833 2806 4542 6215 7928 9203 |
| 2307 3443 4368 6257 7371 8926 | 1016 3186 4604 6269 7958 9304 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:08/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 946207 | 1st Prize Rs.50000/- 373501 |
| 2nd Prize Rs.7000/- 26134 | 2nd Prize Rs.7000/- 65739 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05883 06675 27536 29567 34884 | 09613 12943 31521 52512 58273 |
| 36799 38502 53762 91014 94997 | 78918 82002 83873 95435 98509 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 0959 1215 2473 2867 3050 3316 | 0047 1276 2372 2477 3980 5404 6832 |
| 3571 4132 8155 | 8131 8424 9223 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1936 3315 3514 5387 5573 5585 6736 | 0418 0428 0785 2274 2994 4230 5360 |
| 7098 7719 8660 | 8145 8886 9944 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1095 3714 4947 6236 7693 8515 | 0041 1875 3263 4784 6647 7657 8930 |
| 0119 1169 3895 5117 6269 7762 8543 | 0078 1899 3447 5121 6669 7712 8950 |
| 0148 1307 3916 5123 6286 7795 8859 | 0391 1927 3477 5359 6837 7867 9030 |
| 0245 1329 4022 5219 6288 7927 8969 | 0484 1964 3522 5385 6872 7951 9049 |
| 0316 1905 4048 5226 6567 7952 9118 | 0706 2068 3596 5394 6924 8033 9306 |
| 0444 2182 4066 5396 6791 8013 9169 | 0867 2078 3753 5611 7036 8075 9329 |
| 0654 2311 4142 5566 6897 8033 9177 | 0989 2376 3894 5712 7042 8078 9589 |
| 0714 2382 4149 5682 6914 8130 9527 | 1096 2725 3904 5863 7148 8165 9746 |
| 0852 2487 4290 5687 7065 8152 9663 | 1114 2796 3939 5949 7240 8225 9835 |
| 0891 2894 4296 5827 7084 8167 9927 | 1126 2801 3989 6077 7333 8297 9994 |
| 0904 2909 4375 5963 7088 8339 | 1177 2876 4095 6080 7441 8498 |
| 0982 3087 4408 5966 7180 8349 | 1335 2917 4164 6178 7443 8534 |
| 1019 3138 4417 6086 7303 8399 | 1446 3051 4505 6419 7458 8800 |
| 1021 3363 4759 6145 7557 8500 | 1686 3136 4632 6454 7589 8829 |
| 1022 3413 4921 6176 7564 8503 | 1751 3180 4652 6633 7599 8879 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:08/06/23

| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351327 | 1st Prize Rs.50000/- 948563 |
| 2nd Prize Rs.7000/- 73841 | 2nd Prize Rs.7000/- 61108 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16679 27213 27802 38508 49649 | 15829 26617 37369 48802 59429 |
| 51767 62211 73500 84504 84964 | 61624 72489 83452 83710 94517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1708 2118 3696 3819 4062 6852 7116 | 0515 2155 2538 4346 5006 6496 6753 |
| 8298 8480 8750 | 8268 8880 9093 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1838 4815 5465 5664 6202 6556 7164 | 3091 3724 5331 5633 6640 6716 7367 |
| 8789 8999 9389 | 7518 7592 8475 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1727 3391 4448 5868 7437 8915 | 0055 1489 2754 3918 5578 7376 8994 |
| 0209 1818 3404 4753 6011 7449 9084 | 0056 1571 2799 4045 5761 7563 9164 |
| 0270 1926 3532 4807 6128 7537 9102 | 0059 1584 2800 4048 5814 7572 9216 |
| 0442 2012 3541 4975 6219 7673 9281 | 0083 1672 2896 4380 5816 8225 9426 |
| 0472 2028 3606 5012 6231 7736 9331 | 0193 1697 2961 4490 5914 8319 9508 |
| 0535 2070 3828 5064 6242 7790 9642 | 0205 1704 3093 4509 6093 8378 9658 |
| 0562 2080 3858 5295 6365 7795 9648 | 0367 1737 3287 4545 6213 8428 9719 |
| 0599 2109 3876 5315 6401 7838 9674 | 0421 1739 3346 4596 6573 8533 9863 |
| 0845 2302 3877 5363 6712 7936 9778 | 0485 1749 3419 4600 6593 8544 9875 |
| 0970 2438 3895 5439 6805 8002 9875 | 0722 1819 3499 4683 6976 8568 9897 |
| 1111 2470 3935 5587 7078 8431 | 1092 1853 3526 4738 6977 8577 |
| 1458 2547 3984 5606 7141 8490 | 1241 1889 3827 5039 7052 8611 |
| 1511 2728 4001 5818 7226 8590 | 1300 2054 3833 5101 7168 8667 |
| 1686 2841 4193 5823 7260 8666 | 1351 2149 3889 5215 7268 8704 |
| 1705 2886 4358 5866 7262 8701 | 1415 2160 3891 5372 7361 8874 |

# చెత్త సేకరణలో ఇ-ఆటోలు

>> సంఘాల్లో చెత్త సేకరణకు పర్యావరణ హితంగా ఉండే విద్యుత్తు ఆటోలు(ఈ- ఆటోలను) ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక్కొక్కటి రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తంగా రూ.21.18కోట్లు వ్యయంతో కొనుగోలు చేసారు. దీని వలన చెత్తసేకరణ సులభతరం కావడంతో మున్సిపాలిటీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి. ఇది మున్సిపాలిటీలపై పెద్దగా ఇంధన భారం పడకుండా నియంత్రిస్తుంది. గురువారం తాడేపల్లిలోని తన కార్యాలయం వద్ద సిఎం జగన్ ఈ ఆటోలను క్లాప్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వీటిని 36 మున్సిపాలిటీలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ఆరంభించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ "ఈ- ఆటోల " డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సాధికారతను కల్పించడం కోసం ఈ-ఆటోల బాధ్యత అప్పగించిందన్నారు. 79 యుఎల్‌బీలలోని గృహాలనుండి వేరు చేయబడి వ్యర్థాల సేకరణ కోసం గ్రేడ్-11 , దిగువ గ్రేడ్ యుఎల్‌బిల్లో ఈ-ఆటోలను సరఫరా చేయాలనే నిర్ణయం చేసామన్నారు. వినియోగదారుల చార్జీ నుంచి డీజిల్ / సీఎన్‌జి ఆటోల నిర్వహణ, నిర్వహణ ఖర్చులను భరించలేని, బలహీనమైన ఆర్థికస్థితిని కలిగివున్న యుఎల్‌బిలు ఈ- ఆటోలను అమలు చేయడానికి ప్రతిపాదించబడినట్లు తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72కోట్లతో 123 మున్సిపాలిటీల్లోను 40లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లోని 120లక్షల చెత్తబుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లును వినియోగిస్తోంది. గుంటూరు, విశాఖపట్టణంలో వేస్టు టు ఏనర్జీ ప్రాజెక్టులను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారి శుద్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

రాష్ట్రమంతటా వ్యర్థ జలాల శుద్దికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. గ్రామాలు. పట్టణాల్లో శానిటేషన్, క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సి వుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు. కార్యక్రమం అమలులో చిత్తశుద్ధిలోపించకూడదన్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలుండాలన్నారు. వాటిని అనుసరించి అన్ని విధాలుగా ఆలోచించి కార్యచరణను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామం. పట్టణం, నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.

మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్దను చేపట్టాలన్నారు. చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఎర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు, మంత్రి ఉషాశ్రీచరణ్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**శంఖవరం, జూన్8, (ప్రభాతవార్త):** విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం కొత్త ముసలయ్య పేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురంకు చెందిన ముగ్గురు మోటారు సైకిల్‌పై ఒంటి మామిడి నుండి శ్రీరాంపురం వెళ్తుండగా ముసలయ్య పేట వద్ద ట్రాక్టర్ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారని తెలిపారు. ముగ్గురు యువకులు కాకినాడ జిల్లా వాసులు కావడంతో ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే శ్రీరాంపురం గ్రామస్థులు శోక సంద్రంలో మునిగారు.

**ప్రకాశం జిల్లాలో మరో ముగ్గురు మృతి**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని మర్లపాడు వెళ్లే రహదారిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన బందిల కోటిరత్నం(35) అనే మహిళ, బందిల ప్రవీణ్ కుమార్(16), ఎం.నిడమానూరుకు చెందిన మేలం దిలీప్‌కుమార్(22)లు మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురెదురుగా వచ్చే మోటారు సైకిల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఖాదర్ భాషా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## వారం - వర్జ్యం

**9-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
షష్ఠి రా.08-12; ధనిష్ఠ రా.09-10
వర్జ్యం తె.03-53 ల 05-22
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విద్యార్థులకు విజయం. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**సింహం:** వ్యాపారులకు యథాతథం. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని దృఢ నిశ్చయం చేసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. వివాదాలకు దూరంగా వుండండి.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలలో టిటిడి ముందు చూపు!



## ఎండిన చెట్లు, శిధిలావస్థ భవనాలపై దృష్టి

### యుద్ధప్రాతిపదికన తొలగింపునకు చర్యలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయంలో వారంరోజుల క్రిందట ఈదురుగాలులు, వర్షానికి వందేళ్ల భారీ రావిచెట్టు కూలి ఒకరు మృతి చెందడం, మరో నలుగురు భక్తులు క్షతగాత్రులు కావడంతో టిటిడి భక్తుల సంచారం ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. టిటిడికి అనుబంధంగా ఉన్న ఆలయాలు పరిసరాలతోబాటు టిటిడి కార్యాలయాల వద్ద పురాతన చెట్లు, శిధిలావస్థకు చేరిన భవనాలపై కన్నేసింది. ఎక్కడైనా కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాలని ఇప్పటికే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం, టిటిడి అటవీవిభాగాన్ని ఆదేశించారు. తిరుమలలో పలుప్రాంతాల్లో నిత్యం భక్తులు పెద్దసంఖ్యలో వేచివుండటం, కదలికలు ఉంటాయి. ఆయా చోట్ల ఏదేని పురాతన వృక్షాలు ఉన్నాయా? శిథిలావస్థకు చేరిన పాత భవనాలు ఉంటే వాటిని తొలగించడం లేదా వాటి మనుగడ పరిస్థితిని అధ్యయనం చేసి తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలలో రాంభగీచా అతిథిగృహాల ప్రాంతం, లేపాక్షి కూడలి, సప్తగిరి విశ్రాంతి భవనం, పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతం, ఎంబిసి, నారాయణగిరి ఉద్యానవనాలు, మేదరమిట్ట, పాపవినాశనం తదితర ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో చెట్లు ఉన్నాయి.

కొండపై దాదాపు యాభై ఏళ్లపైబడిన వృక్షాలు ఎక్కువ గానే ఉన్నాయనేది సమాచారం. ప్రతి ఏడాది ఎండిన చెట్లను తొలగించడం, చెట్ల కొమ్మలను నరికివేయడం వంటి పనులు చేస్తుంటారు. అయితే మళ్లీ వాటి స్థానంలో కొత్తవి వస్తుంటాయి. ఇప్పుడు వర్షాకాలం మొదలుకానుండటంతో బాటు నైరుతిరుతుపవనాలు చురుగ్గా కదులుతూ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు ఎఫెక్ట్‌గా మారనుండటంతో కలియుగ వైకుంఠం తిరుమలలో ముందుజాగ్రత్తగా టిటిడి అధికారులు కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం భక్తుల సంచారం ఉండే, ఉచిత బస్సుల కోసం, బస్సుల కోసం వేచిఉండే అనేక కూడళ్ల వద్ద భారీ చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

తిరుమలలో లేపాక్షి కూడలి ప్రాంతం వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లకు చేరుకునే ప్రధాన మార్గం, ఇక్కడ 24గంటలూ భక్తులు భారీగానే వేచివుంటారు. ఇక్కడ ఉన్న పురాతన చెట్టు ప్రమాదకరమని భావించిన టిటిడి అటవీశాఖ గురువారం ఉదయం పూర్తిగా తొలగించే పనులు చేపట్టింది. అలాగే ఎస్ఎంసి కూడలి వద్ద, ఎస్ఎంసి కూడలి నుంచి సుపథం మార్గం, వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు వెళ్లే మార్గాల్లో పురాతన వృక్షాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిని యుద్ధప్రాతిపదికన తొలగించే పనులు చేపట్టనున్నారు. తిరుపతిలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా, భారీ వానలు కురిసినా, గాలులు తోడైనా చెట్లు కూలిపోవడానికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు.



# జమ్మూవాసులకు వెంకన్న దర్శనం

### వేడుకగా మహాసంప్రోక్షణతో భక్తులకు ఆలయం సేవలు

**తిరుమల,జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలోని మజీన్‌గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం గురువారం మధ్యాహ్నం నుంచి భక్తులకు దర్శనం భాగ్యం లభించింది. ఇప్పటికే ఇక్కడ ఆలయం నిర్మాణం పూర్తిచేసుకుని మహాసంప్రోక్షణ కార్యక్రమాలు జరుపుకున్న ఆలయంలో గురువారం ఉదయం వేదోక్తంగా వైఖానస ఆగమోక్తంగా మహాసంప్రోక్షణ జరిపించారు. ఆలయంలోని యాగశాలలో ఉదయం 6.30గంటల నుంచి 7గంటల వరకు మహాపూర్ణాహుతి, ఆ తరువాత కుంభ ప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 7.30గంటల నుంచి 8.15గంటల మధ్య మిథునలగ్నంలో మహాసంప్రోక్షణ, కళావాహన నిర్వహించారు. ఈ క్రతువుల ద్వారా యాగశాలలోని కలశాలలో ఇమిడి ఉన్న దేవతాశక్తిని శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి, గరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాల్లోకి ఆవాహన చేశారు. అనంతరం అక్షతారోపణ బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం అందించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, కేంద్రమంత్రులు డాక్టర్ జితేంద్రసింగ్, కిషన్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, జుగల్‌కిశోర్ శర్మ, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్‌మెహతా, మేయర్ రాజేంద్రశర్మ, జమ్మూజిల్లా అభివృద్ధి కౌన్సిల్ ఛైర్మన్ భరత్ భూషణ్, డివిజనల్ కమిషనర్ రమేష్‌కుమార్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కంకణ భట్టార్ రామకృష్ణ దీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్

### పిఆర్‌సి కమిటీ ఉద్యోగవర్గాల హర్షం

**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** రెండు దశాబ్దాలుగా వేచిచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయడం, పిఆర్‌సి కమిటీ నియామకం. హెచ్‌ఆర్ పెంపుతో ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి తెలిపారు. రానున్న 20-30 సంవత్సరాల వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుకు భద్రత అవసరం లేదన్నది స్పీకర్ తమ్మినేని వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేకాదని, రాష్ట్రంలో మెజార్టీ ప్రజల అభిప్రాయమన్నారు.గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి కుటుంబసభ్యులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గురువుకు ప్రత్యేక పూజలు, హోమాలు



## ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాత వార్త:** చదువుల గురువు గురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభి షేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్య పూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి,నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# రేపు సుందరతిరుమల శుద్ధ తిరుమల

### మలివిడత 'స్వచ్ఛశ్రమదానం'

### కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్న టిటిడి



**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** 'సుందర తిరుమల శుద్ధతిరుమల' కార్యక్రమంలో భాగంగా తిరుమల ఘాట్‌రోడ్ల పరిసరాలు, కాలినడక మార్గాలు పరిసరాల్లో ఏళ్లతరబడి పేరుకుపోయి నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే 'స్వచ్ఛశ్రమదానం' కార్యక్రమానికి మలివిడత సిద్ధమవుతున్నారు.

ప్రతినెలా రెండవశనివారం స్వచ్ఛశ్రమదానం చేపట్టాలని టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పిరమేశ్వరరెడ్డి నిర్ణయించిన విషయం విదితమే. తొలిసారిగా తిరుమల రెండవ, మొదటి ఘాట్‌రోడ్లతోబాటు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో సుమారుగా 2వేలమంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి మే 13వతేదీ శ్రమదానం చేశారు. ఒక్కరోజే మొదటిఘాట్‌రోడ్డు(డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండో ఘాట్ రోడ్డు (అప్‌రోడ్డు) 686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మళ్లీ రెండవ మలి విడత శ్రమదానం కోసం ఈనెల 10వతేదీ టిటిడి సిద్ధమవుతోంది. పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల కొండలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఏళ్లతరబడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ సీసాలు, నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను ఏరివేసేలా చూస్తారు.

## మచిలీపట్నం-కర్నూలు ఎక్స్‌ప్రెస్ మంత్రాలయం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 8 ప్రభాతవార్త :** ప్రయాణికుల విజ్ఞప్తి దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వేలో నూతనంగా నిర్మించబడిన గద్వాల-రాయచూరు రైలు మార్గం మీదుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మచిలీపట్నం- కర్నూలు-మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గద్వాల, రాయచూరు రైలు మార్గం మీదుగా మంత్రాలయం వరకు పొడగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంకు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో బయల్దేరే నెంబర్ 07067 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆయా నిర్ణీత రోజుల్లో రాత్రి 8:00 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, విజయవాడ 09:44/55, ద్రోణాచలం (డోన్) తెల్లవారుజామున 5:45/55, కర్నూలు ఉదయం 7:30/40, గద్వాల 8:50/09:10, రాయచూరు 10:20/25, మంత్రాలయంకు 11:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ, శుక్ర, ఆదివారాల్లో మధ్యాహ్నం 3:10 గంటలకు మంత్రాలయం నుంచి బయల్దేరి, రాయచూరు 03:55/4:25, గద్వాల 05:400/6:00, కర్నూలు రాత్రి 7:50/8:00, ద్రోణాచలం (డోన్) 9:20/25, విజయవాడ తెల్లవారుజామున 4:50/5:00 మచిలీపట్నంకు ఉదయం 7:05కు చేరుకుంటుంది.

# సామాజిక సేవలో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణి చేస్తున్న దృశ్యం

### మహిళలకు కుట్టు పనిలో శిక్షణ: మిషన్లు పంపిణి

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద వెలసిన ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ సంస్థ కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక రంగంలో కూడా తమ వంతు బాధ్యతగా సహకరిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం ఫ్యాక్టరీ ఆవరణలో 30 మంది మహిళలకు కుట్టుపనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ముగిసిన తరువాత వారికి కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ స్వీయ సాధికారిత సాధించే దిశగా మా ప్రయాణంలో మద్దతుగా నిలిచేలా ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ సమూహాల జీవనోపాధిని మెరుగు పరచే లక్ష్యంతో ఆరోగ్యం, విద్య,సాధికారిత,మౌళిక సదుపాయాల కల్పన అభివృద్ధి, క్రీడా రంగాలపై దృష్టి పెట్టి క్రియాశీలకమైన సిఎస్ఆర్ ద్వారా కంపెనీ చొరవ చూపటంను అభినందించారు.

**సామాజిక సేవే పరమావధిగా..**

శ్రీకాళహస్తిరాచగున్నేరి వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ కంపెనీకి సంబంధించిన సామాజిక కార్యక్రమాలకు సంబంధించి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖందేల్వాల్ మాట్లాడుతూ భారత దేశంలో డక్టైల్ పైప్స్ మరియు ఫిట్టింగ్స్‌ని ఉత్పత్తి చేయటంలో భారతదేశంలో కంపెనీ ముందంజలో ఉందన్నారు. ఈ కంపెనీ కేవలం వ్యాపార పరంగానే కాకుండా కార్మిక కుటుంబాలను సాధికారికత దిశగా నడిపించటంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ నేపథ్యంలో మహిళలకు టైలరింగ్ మరియు ఫ్యాషన్ డిజైన్‌పై 100రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది మహిళకు కుట్టుమిషన్లు అందించి వీడ్కోలు పలకటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల్లో పని చేస్తున్న మహిళలను ఎంపిక చేసి వారిని స్వయం అభివృద్ధిలో భాగంగా మహిళలకు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు నెలకు రూ.15వేలు ఆ దాయం వచ్చే విధంగా రూపకల్పన చేసామన్నారు.మహిళలకు జాకెట్లు, సాంప్రదాయక దుస్తుల తయారి చీరల ఫాల్స్ కుట్టడంలో ప్రత్యేక శిక్షణ కల్పించామన్నారు. అదనపు ఆదాయాన్ని సంపాదించటానికి,పురుషుల దుస్తులు,పిల్లల యూనిఫారాలు కుట్టడాన్ని నేర్చుకోవాలని ఉందన్నారు.ఈ ఏడాది తరువాత బ్యాచ్‌లో అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.గురువారం మహిళలతో ఫ్యాక్టరీ ఆవరణ కళ కళలాడింది.

# ఎసిబి వలలో సిఐ, ఎస్సై

### లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డవైనం



**శ్రీకాకుళం, జూన్ 8 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మురళి అవినీతి నిరోధకశాఖ అధికారులు పన్నిన వలలో చిక్కారు. మద్యం అక్రమ రవాణా కేసులో 15వేలు రూపాయలు లంచం తీసుకుంటూ బుధవారం ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని జి.సిగడాం మండలం నిద్దంకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మే 25వ తేదీన 5 మద్యం సీసాలను తీసుకెళ్తుండగా పొందూరు సమీపంలో ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. అయితే స్థానిక పెద్ద మనుషుల మధ్య వర్తిత్వంతో దీనిపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీనిపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే 15వేల రూపాయలు లంచం ఇవ్వాలని సీఐ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా రూ.15వేలు ఇస్తే అతడికి బదులుగా మరో వ్యక్తిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. అంత నగదు ఇవ్వలేని పరిస్థితుల్లో రూ.5వేలు ఇచ్చి తన కేసును మరొకరిపై నమోదు చేసేందుకు అతడే మరో వ్యక్తిని తీసుకుని రావాలని నిందితుడితో సిఐ అన్నారు. ఈవిధంగా నిందితుడు లంచం ఇస్తే అతడిని కేసు నుంచి తప్పిస్తామని ఆయన చెప్పారు. అయితే నిందితుడు నగదు ఇవ్వకపోవడంతో రోజూ అతడిని స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. దీంతో విసుగు చెందిన నిందితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారిసూచనల మేరకు నిందితుడు ఎస్ఈబీ సీఐకి ఫోన్ చేసి అడిగిన నగదును ఇస్తానని డబ్బులను స్టేషన్‌లో ఉన్న ఎస్సైకు ఇవ్వమని సిఐ చెప్పారు. దీంతో నిందితుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై మురళికి రూ.15వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విశాఖలో ఉన్న శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు పొందూరు తీసుకొచ్చారు. సీఐ, ఎస్సైలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బిజెపి సభలకు శ్రీకాళహస్తి ముస్తాబు



బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కరపత్రాలు విడుదల

**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభలను నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి నాలుగుమాడావీధులు బిజెపి జెండాల తోరణాలతో ముస్తాబైంది. శ్రీకాళహస్తిలో బిజెపి జెండాలను రెప రెప లాడించటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ కృషి చెప్పుకోదగినది. ఈ నెల 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభకు జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరౌతున్నారు.

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి ప్రచారం చేపట్టనున్నారు.ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న మొట్టమొదటి బహిరంగ సభను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో ఈ నెల 10న జరిగే బహిరంగ సభకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బహిరంగసభకు ఆహ్వానంగా కరపత్రాలను గురువారం రాష్ట్ర అధ్యక్షులు సోమూ వీర్రాజు ఆవిష్కరించారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అలాగే కేంద్రం రాష్ట్రాభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలును కరపత్రంలో పొందుపరచారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రంగులమార్చి రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని కరపత్రాల విడుదల సందర్భంగా వివరించారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని నాలుగుమాడావీధుల్లో బేరివారి మండపం వద్ద బిజెపి బహిరంగ సభలను నిర్వహించటం ఆనవాయితి.గతంలో బిజెపి నాయకులు వెంకయ్యనాయుడు, యోగి ఆదిత్యనాధ్‌లు ఇక్కడ బహిరంగ సభను నిర్వహించారు.ఇదే స్థలంలో జెపి నడ్డా బహిరంగ సభను ఏర్పాటు చేసారు. సభ సాయంత్రం 4.15గంటలకు ప్రారంభమౌతుందని ప్రకటించారు.ఈ మేరకు గురువారం నుంచే నియోజవర్గంలోని పల్లెపల్లెల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కరపత్రాలను అందిస్తున్నారు. కరపత్రాల్లో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి అందించిన అభివృద్ధి పథకాలను గురించి పేర్కొన్నారు. కరపత్రాల విడుదల కార్యక్రమాలను కోలా ఆనంద్‌కుమార్ ఏర్పాటు చేయగా రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్రప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సామంచి శ్రీనివాసులు నియోజకవర్గ ఇన్‌చార్జి మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో ముద్దులు పెట్టుకున్న సినిమా బృందంపై ఫిర్యాదు

**తిరుపతి,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో పవిత్రత మరచి ఏకంగా సినీనటి కృతి సనన్‌ను కౌగిలించుకుని ముద్దు పెట్టిన ఘటనపై గురువారం తిరుపతిలో ఎస్వీయూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదిపురుష్ చిత్రం బృందం సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా, శ్రీవారి భక్తుల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించిన చిత్రం సభ్యులపై చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ ఫిర్యాదుచేశారు. మరి పోలీసులు కేసు నమోదు చేస్తారా?లేదా సినిమారంగం వాళ్ళని వ్యవహరిస్తారా చూడాల్సిందే.

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

-సెనెకా

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులై కోట్లకు పడగలెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యారంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని పరీక్షల్లో ర్యాంకులు సంపాదించుకోవాలని కొందరు విద్యార్థులను రంగంలోకి దించి కోట్లాది రూపాయలు దండుకుంటుంటే మరికొందరు దళారులు నిరుద్యోగులను ప్రశ్నపత్రాల ఆశచూపి చేస్తున్న మోసాలు అంతకంతకు శృతిమించిపోతున్నాయి. ప్రశ్నపత్రాలు సంపాదించుకున్న కొందరు, వాల్యూయేషన్‌లో మార్కులు వేయించుకొని ఇంకొందరు, ఏకంగా జవాబుపత్రాలను మార్చి వేసే ప్రయత్నంలో మరికొందరు ఇలా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ ర్యాంకులు సాధించేందుకు, ఉద్యోగాలు పొందేందుకు ఆరాటపడడంతో రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమవుతుందని చెప్పకతప్పదు. ఈ పరీక్షా ఆ పరీక్షా అని కాదు. పదో తరగతి నుంచి మొదలుపెడితే ఎంసెట్‌తోపాటు ఉద్యోగాలకు జరిగే పరీక్షల్లో కూడా ప్రశ్నపత్రాలు సంపాదించుకునేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు బయటకు వస్తున్నా, మరికొన్ని సార్లు మూడోకంటికి తెలియకుండా జరిగిపోతున్నాయి. లీక్ అయినట్లు స్పష్టంగా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయిన కేసుల్లో సిఐడి చేస్తున్నదర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి మరో రెండుమూడు రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ కేసులో ఇప్పటివరకు యాభైమంది అరెస్టుకాగా పదిహేను మంది బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. ప్రధాన నిందితులు ఇద్దరితోసహా 35 మంది జైలులో ఉన్నారు. ఈ యేడాది మార్చి ఎనిమిది టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వెలుగుచూడడంతో ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. గత మూడు నెలలుగా జరుగు తున్న ఈ దర్యాప్తులో రకరకాల కొత్తకోణాలు వెలుగు చూస్తున్నాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఇప్పటికే దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితుల్లో ఒకరు కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే డెబ్బైఎనిమిది మంది అభ్యర్థులకుపైగా ప్రశ్నపత్రాలు అమ్మి కోటి రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు సిట్ అధికారులు కనుగొన్నారు. మూడు ముఠాలు దాదాపు ఐదు కోట్ల రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు చెప్తున్నారు. ఇక మొన్నఆదివారం జరిగిన జెయిఇ మెయిన్, అడ్వాన్స్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కుపాల్పడిన ఐదుగురు విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవు తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ పరీక్షలు ఈసారి నిర్వహించిన గుహావతి ఐఐటి అధికారులు వచ్చినతర్వాత వారినిర్ణయం మేరకే చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించినట్లు సమాచారం. భారతదేశంలోనే 23ఐఐటిల్లో వచ్చే విద్యాసంవత్సరం (2023-2024)కోసం బిటెక్ సీట్లభర్తీకి ఆదివారంనాడు జెయిఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలునిర్వహించారు. జెయిఇ మెయిన్‌లో కట్టాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణులైన రెండున్నర లక్షలమంది అభ్యర్థులు అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హులుకాగా వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ముప్పైఐదువేల మంది ఉంటారని అంచనా. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈపరీక్షల్లో కూడా మాస్ కాపీయింగ్‌కు శ్రీకారంచుట్టారు. ఇవేకాదు ఏపరీక్షలు జరిగినా ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రశ్నపత్రాలు లీక్ కావడం సర్వసాధారణమైపోయింది. దీంతో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. అధికారంలో ఎవరున్నా పరీక్షల నిర్వహణలో అవకతవకలను నివారించలేక పోతున్నారు. గతంలో బయటపడిన సందర్భాల్లో విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నారే తప్పఅందుకు కారకులపై పటిష్టమైన చర్యలు తీసుకున్నదాఖలాలు లేవు. ఇలా ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. దీంతో సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన ఎందరో నిరుద్యోగులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం దురదృష్టకరం. ఇందుకు ముందుగా ఈ పరీక్ష నిర్వహణకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యతవహిస్తున్న అధికారులను నిలదీయాలి. ఇప్పటికైనా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాలనుంచి తొలగించడమే కాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియపరచాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులకు ప్రశ్నపత్రాలు అమ్మేవారికి కొనేవారికిభయముండదు. ఇవి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంటాయి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

# ప్రజావాక్కు

## విద్యాశాఖ సమీక్షించాలి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో హైస్కూలు విద్యార్థుల పాఠ్యగ్రంథంలో దేశంలో నిరుద్యోగ సమస్యకు మూలకారణం మహిళలు అన్న అంశాన్ని తొలగించమని ఆరాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశమంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ చక్కని విద్యను అభ్యసిస్తూ అన్ని రకాల ఉద్యోగాల్లో చేరుతూ ఉండడం వల్ల సహజంగానే పోటీ ఎక్కువైంది. ఉద్యోగాలలోఅభ్యర్థులసంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. ఫలితంగానే నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని ఎంతో చక్కగా ఒక పాఠంలో వివరించడం నిజంగా మహిళా సమాజాన్ని కించపరచడమే అవుతుంది. స్త్రీ, పురుషులందరూ దేశ పౌరులయినప్పుడు పౌరులకు సమాన హక్కులున్నప్పుడు అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు పనిచేయాలి. ఉద్యోగావకాశాలు కల్పించాలి. అంతేగాని మహిళలుచదువుకొని ఉద్యోగాలకు పోటీపడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందనడం అసంబద్ధంగా ఉంది. ఇటువంటి అంశాలను తక్షణం పాఠ్యగ్రంథం నుండి తొలగించాలి.

-సిహెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సిపిఎస్ తుస్!

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి రెండు వందల వారాలుదాటిన తర్వాత అమల చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవైశాతం ఉన్నఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, పద్నాలుగు ఏళ్లక్రితం విధుల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే అదీ కండిషన్ మీద పర్మినెంట్ చేస్తామనడం జాబ్ క్యాలెండర్, రెండు లక్షల నలభైవేల ఖాళీలపూరింపు ప్రస్తావించకపోవడం, ఏడుడిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, ప్రభుత్వం మరో మారు మోసగించేదిగా రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## రైలు దుర్ఘటన అత్యంత విషాదకరం

ఇది భారత రైల్వేచరిత్రలో జరిగిన అత్యంత తీవ్ర విషాదకరమైన సంఘటన. ఎంతో మంది అమాయకులు చనిపోవడం అత్యంత విషాదకరం. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులు అందరూ త్వరగా కోలుకోవాలి. ఈ ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. .

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

## న్యాయం కోసం కుస్తీ

దేశానికి తమ క్రీడా నైపుణ్యంతో వన్నె తెచ్చిన మల్లయోధులు తమకు సహజంగా అందాల్సిన న్యాయం కోసం నెలల తరబడి పోరాడాల్సి రావడం జాతికే అవమానకరం. దేశంలో అధికార కేంద్రానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం ఎంత కష్టమో తెలియ చెప్తున్న ఉదంతం. దేశంలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు జనాభా ప్రకారం చూస్తే అతి తక్కువ. అందులోనూ మహిళా క్రీడాకారులు మరీతక్కువ. ప్రభుత్వం, సమాజం వారిని ప్రోత్సహించడం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. క్రీడలవైపు యువత చూడడం మొదలైంది. ఇలాంటిసత్ఫలితాలుంటాయి. పైగా ఎన్నో అవరోధాల్ని అధిగమించి తమనుతాము రుజువు చేసుకున్న కొందరు క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని ప్రభుత్వం దృష్టికితెస్తే సత్వరంస్పందించాలి. అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## భూకబ్జా చోరులు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లాలో భూకబ్జాల మండలంగా కోట్లాదివిలువచేసే ప్రభుత్వ,ప్రైవేట్ భూములు కబ్జాలకు గురవుతూ ఉన్నాయి. కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లో కబ్జాలపర్వం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూములు మండలంలో రెవెన్యూ అధికారుల రికార్డులో ప్రతి అంగుళం నమోదు చేయబడి ఉంటుంది. అట్టి ప్రభుత్వ భూమి అధికారుల అండతో చోటామోటా లీడర్లు, ప్రజాప్రతినిధులు భూమి కబ్జాలపై భయం భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి భూమి అక్రమాలు జరిగినట్లు తెలిసినా కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి నఅధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

## బస్సులను పునరుద్ధరించాలి

చాలా రూట్‌లలో కరోనా కారణంగా ఆర్టీసీ వారు బస్సులను రద్దుచేశారు. కరోనా వైరస్ విజృంభణ కారణంగా అప్పట్లో తీసుకున్న నిర్ణయం సబబే అయినప్పటికీ ప్రస్తుతం వరకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరణ చేయకపోవడం చాలా బాధాకరం. చాలా రూట్‌లలో బస్సు లేని కారణంగా ప్రయాణం చేయడానికి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రద్దు చేసిన రూట్‌లలో బస్సులు పునరుద్ధరణ చేయడానికి చర్యలు తీసుకుంటే చాలా మంచిది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైల్వే నిర్లక్ష్యానికి పరాకాష్ట కోరమాండల్ ప్రమాదం

*వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యా యి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కోరమాండల్ రైలుకు జరిగిన ప్రమాదం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. దీనిని గతం లో జరిగిన ఏ ప్రమాదంతో పోల్చ డానికి వీలులేదు. ఒక రైలు ప్రమా దానికి గురై బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడివున్నా రైల్వే స్టేషన్ల కు సమాచారం అందించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సమా చారం అందించి ఉంటే ఇంత పెద్ద మొత్తంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగి ఉండేది కాదు. రైలు ప్రమాదం వల్ల జరిగిన నష్టం కంటే రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం జరుగుతుందనే ఆందోళనే అధికార పార్టీనేతలలో కనిపిస్తోంది. అందువల్ల మానవ తప్పిదమో, సాంకేతిక లోపమో అని కాకుండా ప్రమాదానికి కుట్ర కారణమని ప్రచారం చేస్తున్నారు. కొంత మంది నీచాతినీచంగా రైల్వే ఉద్యోగుల కులాలు, మతాల అంశం కూడా ముందుకు తీసు కువచ్చారు. ప్రమాదం జరిగి అయిదారు గంటలు కూడా కాకుం డానే బిజెపి అనుకూల సోషల్‌మీడియా కుట్ర కోణం అంటూ పోస్టులు ప్రారంభించాయి. కుట్ర పేరుతో జరిగిన ఘోరం నుంచి భయపడాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మంత్రిగారు చెప్పినట్లే కుట్ర జరిగిందే అనుకున్నా కుట్రను నివారించలేకపోవడం కూడా రైల్వేశాఖ వైఫల్యమే అవుతుంది. చివరకు మూడు రైళ్లు ఢీకొన్న 12 గంటలు దాటిన తర్వాత కూడా తగిన సమాచారం అందలేదు. సమాచారం వెంటనే అందించకపోవడం వెనుక కూడా కుట్ర దాగివుందేమో ఏలినవారే చెప్పాలి. రైల్వే మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార నేతలు మాత్రం గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు రాజీనామా చేయలేదుగా అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజమే రైలు ప్రమాదాలు కొత్త కాదు. గతంలోనూ జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగవనే గ్యారంటీ లేదు. గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఏ మాత్రం కూడా రాజీనామా చేయలేదు. కానీ 1956లో జరిగిన ప్రమాదానికి ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా చేశారు. లాల్ బహదూర్ తర్వాత వచ్చిన మంత్రులందరూ పదవి వ్యామోహంతో వ్యవహరించారు. నీతి వ్యాఖ్యలు మాట్లాడే బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రుల మాదిరిగానే పదవి వ్యామో హంలోనే



ఉన్నా మని చెప్పకనే చెబుతున్నారు. భారతదేశ రైల్వేలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేస్తోంది. ట్రాక్‌కు సంబంధించిన పాయింట్ మారిన తర్వాత మాత్రమే గ్రీన్‌సిగ్నల్ వస్తుంది. కోరమాండల్‌కు ముందు మెయిన్ ట్రాక్‌పై ఉన్న గూడ్స్ పాయింట్ మారడం వల్ల లూప్ లైన్‌లోకి వెళ్లింది. గూడ్స్ వెళ్లిన తర్వాత పాయింట్ యథావిధిగా మెయిన్‌కు రావాలి. అయితే పాయింట్ మారకుండానే కోరమండల్‌కు గ్రీన్ సిగ్నల్ రావడం వల్ల కోరమండల్ కూడా లూప్‌లైన్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. మూడు దశాబ్దాల క్రితం 2000 రైళ్లు నడిచేవి. ప్రస్తుతం 12,600 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల సంఖ్య పది రెట్లు పెరిగినా ట్రాక్‌ల అభివృద్ధి కనీసం 50 శాతం కూడా పెరగలేదు. పాత ట్రాక్‌లే 12వేల రైళ్లను భరిస్తున్నాయి. రైల్వేశాఖలో ప్రస్తుతం 3.15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అందులో రెండు లక్షల ఉద్యోగాలు భద్రత విభాగానికి సంబంధించినవే. కుట్ర పేరుతో ప్రమాద తీవ్రత తగ్గించాలని చూస్తున్న రైల్వేపెద్దలు ఖాళీల గురించి మాత్రం పెదవి విప్పరు. సర్వరోగ నివారిణి జిందాతిల్స్మాత్ అన్నట్లుగా అన్నింటికి ప్రైవేటీకరణ మంత్రాన్ని జపిస్తున్నారు. చివరకు కీలకమైన విభాగాలను కూడా ప్రైవేటీకరణ చేయడం. ఉదాహరణకి అత్యంత కీలకమైన ట్రాక్ నిర్వహణను కూడా ప్రైవేటీకరణ చేశారు. ప్రైవేటీకరణ చేయకముందు ఒక ట్రూప్‌లో వంద కార్మికులు (ట్రాక్‌మెన్‌లు) ఉండేవారు. రైల్వే ట్రాక్ (పట్టాలు) నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఎంత గొప్ప రైలు అయినా పట్టాలపై నడవాల్సిందే. అటువంటి పట్టాలను కలిపే చోట చిన్న నట్ ఊడిపోయినా రైళ్లు పట్టాల మీద ఉండవు. ఇంత కీలకమైన ట్రాక్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సమంజసంకాదు. ప్రైవేట్ కాంట్రాక్టర్లు ప్రజాసేవ కోసం రారు. కేవలం లాభాల కోసమే పనిచేస్తారు. అందువల్ల ట్రాక్ నిర్వహణ 100 మందితో చేయించే పనిని పది మందితో చేయిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సుందరీకరణ, సదుపాయాల పేరుతో రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లను రెండేళ్లకు ఒకసారి మారుస్తుంటారు. ప్రయాణీకుల భద్రత గురించి పట్టించుకోవడం లేదనేది అందరికి తెలిసిన విషయం. వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యాయి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు. ●

# అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం కావాలి

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే

వ్యవసాయం దేశానికి వెన్నెముక అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమైనప్పటికీ, భారతదేశంలో రైతులకు తరచుగా అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ఛేదించేందుకు అనేక రైతు సంఘాలు, అనేక పార్టీలు అహోరాత్రులు శ్రమించినా ఇప్పటి వరకు ఏ రైతులకు న్యాయం జరగలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఆల్‌టైమ్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కష్టపడి తనకు న్యాయం చేసి భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలో అమలైతే మహారాష్ట్ర రైతాంగం ఆనందంగా ఉంటుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి అది సాధ్యంకాదు కాబట్టి బాలి రాష్ట్రాన్ని తీసుకురావడానికి భారత రాష్ట్రసమితి పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణరాష్ట్రం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా సబ్సిడీ పథకాలు అమలు చేస్తేనే రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెంది వ్యవసాయ వ్యాపారం అభివృద్ధి చెంది మహారాష్ట్ర సుజలం సుఫలం అవుతుందనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో రైతులకు 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనిని నియంత్రించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఒక్కోసారి మోటారు కాలిపోవడం, పైప్‌లైన్ పగిలిపోవడం, ఒక్కోసారి విద్యుత్ షాక్‌కు గురై రైతు మృత్యువాతపడుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు యోజన కింద సీజన్ ప్రారంభం కాకముందే రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.10వేలు సాయంగా అందచేస్తోంది. రైతులు, కార్మికులను కేంద్రంగా భావించి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలు అమలు



చేస్తూ రాష్ట్రంలో హరితహారం పథకాన్ని ప్రారంభించారు. ధన్‌గర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధి అందించడానికి, సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. తెలంగాణలో ఆయన హయాంలో వైద్యం, విద్య, 24 గంటల కరెంటు, పరిశ్రమలు, వ్యవసాయం, తదితర రంగాలకు చేసిన కృషిని సరిహద్దు ప్రాంతాల్లోని పల్లెలు మెచ్చుకుంటున్నాయి. రైతు చనిపోతే లేదా ఆత్మహత్య చేసుకున్నట్లయితే, రైతుబంధు యోజన పేరుతో ప్రభుత్వం 8 నుండి 15రోజులలోపు అతని ఇంటికి ఐదులక్షల రూపాయలను పంపుతుంది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటిచూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటిచూపు అనే ఉచిత పథకాన్ని అమలుచేస్తోంది. తెలంగాణరాష్ట్రంలో24గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేనివారికి పథకాలు, రాష్ట్రంలేదా ఇంత అభివృద్ధి దృక్పథంతో సత్తాచాటిన రాష్ట్రం. అభివృద్ధి చేసి చూపించాలనే దృక్పథంఉన్న నాయకుడు తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్. వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించేవరకు దేశం పేరుకు మాత్రమే వ్యవసాయాధారంగా ఉంటుందని, వ్యవసాయానికి పారిశ్రామిక హోదా వస్తేనే ఆదాయం ఉత్పత్తి పెరుగుతాయని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. సంప్రదాయ వ్యవసాయాన్ని వదలి ఆధునిక వ్యవసాయం ఎలాచేయవచ్చో ప్రతి రాష్ట్రప్రభుత్వం కూడాచర్యలు తీసుకోవాలి. చాలామంది రైతు తండ్రులు కూడా రైతు అల్లుడుని కోరుకోరు. ఎందుకంటే వారు పడిన కష్టాన్ని నా అల్లుడు భరించకూడదనే భావనకూడా ఉంది. భారతదేశం వంటి వ్యవసాయాధారిత దేశంలో రైతుల దుస్థితి తరచుగా తలెత్తడం దురదృష్టకరం. మనం రైతులంకాకపోయినా మనం ఖచ్చితంగా రైతుల కుమా రులం అనేవిషయాన్ని భారతదేశంలో ఎవరూ మరచిపోకూడదు. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తామని హామీలు గుప్పి స్తున్న రాజకీయ నేతలు, వాటిని అమలు చేసేటప్పుడు ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నారు. ●

# ఉద్దండులను ఉపయోగించుకోలేని బిజెపి!



శ్రీనివాస్ గుండోజు

తెలంగాణలో గత పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే బిజెపి ఎందరో ఇతర పార్టీలకు చెందిన ఉద్దండులను, ప్రముఖులను తమ పార్టీలో చేర్చుకొంది. బిజెపిలో చేరిన కొత్తలో ఆ లీడర్లపై ప్రజల్లో ఎంతో ఇమేజ్ ఉండేది. ఎప్పుడైతే బిజెపి తీర్థం పుచ్చుకున్నారో అప్పటి నుండి వారి ఇమేజ్ క్రమక్రమంగా వారు ప్రజల మనస్సులో చెరిగిపోతూ, మసకబారిపోతూ వస్తూండడం గమనించదగ్గ విషయం. ఇందుకు బిజెపిలో చేరిన ఆయా నాయకుల, నాయకురాళ్ల వ్యక్తిత్వం అలాగే ఉన్నప్పటికీ వారి వారి శక్తియుక్తులను ఇతర పార్టీలు వినియోగించుకున్నంతగా బిజెపి వినియోగించుకోకపోవడమే అనడంలో అభ్యంతరమేమి లేదని భావించవచ్చు. సినీనటి విజయశాంతిని తెరాస తరువాత కాంగ్రెస్ తరువాత బిజెపిలో చేరడం జరిగింది. అయితే ఆమెను బిజెపిలో చేర్చుకోవడంతో ఆమె సినీ గ్లామర్‌ను పార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటూనే కెసిఆర్‌తో ఆమెకున్న వైరుధ్యాన్ని సరైన రీతిలో వినియోగించుకొని బిజెపి మైలేజీ పొందుతుందని అందరూ భావించారు. కానీ అదేమీ బిజెపి చేయకుండా ఆమె శక్తియుక్తులను ఆవగింజంతైనా వినియోగించుకోకపోవడం మనం కళ్లారాచూస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఒక నాయకురాలిగా ఆమెకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో వచ్చిన గుర్తింపులో కనీసం సగమంతైనా బిజెపిలో రాకపోవడం గమనార్హం. ఒకప్పుడు నాగం జనార్దన్‌రెడ్డి తన దైన వాగ్ధాటితో నిప్పులు కురిపించే పదునైన విమర్శలతో ఎదుటి పార్టీ నాయకులకు కొరకరాని కొయ్యగా ఆయన టిడిపి పార్టీలో ముఖ్యభూమిక పోషించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రీత్యా తెలంగాణలో టిడిపి బలహీనపడడంతో చేసేది లేక ఆయన పార్టీ మారాల్సిన గత్యంతరం వచ్చింది. దీనితో ఆయన 2013 సంవత్సరంలో బిజెపిలో చేరారు. ఆయన బిజెపిలో చేరినప్పుడుబిజెపి అమ్ములపొదిలో పదునైన ఆయుధం వచ్చి చేరిందని అందరూ భావించారు. కానీ ఆయన సేవలను, శక్తియుక్తులను, వాగ్ధాటిని బిజెపి సరైన రీతిలో వినియోగించుకోలేకపోయింది. అంతేకాదు బిజెపిలో చేరిన నాటి నుండి ఆయన పార్టీలో కనుమరుగవుతూ చివరికి ఎవరీ నాగం జనార్దన్‌రెడ్డి అన్నంతగా దయనీయ స్థితికి చేరుకోవడంతో 2018లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు ఆయన ఏపార్టీలో ఉన్నారోకూడా ప్రజలకు తెలియకుండా పోయింది. డికె అరుణ కాంగ్రెస్‌లో పేరుగాంచిన మహిళా లీడర్. ఈమె విమర్శలు ప్రత్యర్థిపార్టీకి ఊచకోతను తలపించేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ రాష్ట్రనాయకురాలిగా పేరుగాంచిన డికె అరుణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడడంతో చేసేది లేక మరో జాతీయపార్టీ అయిన బిజెపిలో చేరింది. ఆమె బిజెపిలో చేరినప్పుడు సైతం ప్రజలు బిజెపికి ఓ పవర్‌ఫుల్ లేడీ టైగర్ లాంటి లీడర్ దొరికిందని, ఇక బిజెపికి తెలంగాణలో తిరుగేలేదనిఅందరూ భావించారు. కానీ డికె అరుణలోని నాయకత్వ పటిమను, వాగ్ధాటిని శక్తియుక్తులను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకున్నంతలో బిజెపి ఆవగింజంతైనా ఆమె నాయకత్వాన్ని శక్తియుక్తులను వినియోగించుకోలేదన్నది కాదనలేని వాస్తవం. దీనితో ఒకప్పుడు స్టేట్ రాజకీయాల్లో మీడియా హెడ్‌లైన్స్‌లో చక్కర్లుకొట్టి ప్రజల చర్చల్లో మునిగితేలే శక్తివంతమైన నాయకురాలిగా ఉన్న డికె అరుణ ఇప్పుడు ఏస్థితిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటా. కెసిఆర్ నాయకత్వంలోని తెరాస పార్టీ తొలినాళ్లలో ఉన్న నాయకులలో రఘునందన్ రావు ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసిన తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు. వాక్చాతుర్యానికి పెట్టింది పేరు. స్వయంగా లాయర్ కావడంతో ప్రత్యర్థిని ఇరుకున పెట్టే న్యాయపరమైన వ్యాఖ్యలతో పదునైన విమర్శలు చేయడం, ప్రజలను తన ఉపన్యాసాలతో ఆకట్టుకోవడం రఘునందన్ రావు ప్రత్యేకత. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆ పార్టీని వీడిన రఘునందన్‌రావు 2014లో బిజెపిలో చేరారు. ఈయన చేరిక సైతం బిజెపికి అద్భుతంగా కలిసొస్తుందని, బిజెపికి రఘునందన్ రావు రూపంలో మరో వజ్రాయుధం దొరికిందని తెలంగాణ రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ఆయనను, ఆయనలోని రాజకీయ చతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని వక్తను తెరాస పార్టీ వాడుకున్నంతలో బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోలేదని బిజెపిలో రఘునందన్ రావు ప్రస్తుత స్థాయిని చూస్తుంటే అర్థమవుతుంది. తెరాస పునాది రాళ్లలో ఒకరుగా భావించే నాయకులలో ఈటెల రాజేందర్ ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసి తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు, వాక్చాతుర్యం కలిగిన బిసి నేతగా ఈటెలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఇమేజ్ ఉంది. ప్రత్యర్థి పార్టీ నాయకులను పదునైన విమర్శలతో సమాధానం ఇస్తూ తెరాసను కంటికి రెప్పలా కాపాడే నాయకునిగా ఈటెల ప్రత్యేకతను చాటారు. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్థలతో ఆ పార్టీని వీడిన ఈటెల 2021లో బిజెపిలో చేరారు. ఈయన చేరికతో బిజెపిలో అద్భుతాలు జరగవచ్చునని, తెలంగాణలో బిజెపి దిశదశ మారిపోనుందని, ఇతన్ని సరిగా వాడుకుంటే తెలంగాణ బిజెపికి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే, ఆయనను ఆయనలోని రాజకీయచతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని, శక్తియుక్తులను తెరాస వాడుకున్నంతగా బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోకుండా, ఆయనను కేవలం చేరికల కమిటీకి వినియోగించుకోవడం గమనార్హం. పైపెచ్చు బిజెపిలోచేరాక ఆయనకు ప్రజల్లో ఉన్న గుర్తింపు క్రమక్రమంగా తగ్గుతూవస్తోందని ప్రజల్లో అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పుకుంటూపోతే 2022లో బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిపోయిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ 2021లో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో సహా తెలంగాణలో రాష్ట్రస్థాయి నుండి జిల్లాస్థాయివరకు ఎంతోమందిప్రముఖ శక్తివంతమైన నాయకులు పలుపార్టీల నుండి బిజెపిలో చేరి లిస్ట్ చెంతాడంత ఉన్నా వారితో పార్టీ లబ్ధి పొందకపోవడంపై పైపెచ్చు చేరినవారు వారిగతంకన్నా బిజెపిలో చేరిన తరువాత క్రమక్రమంగా వారి ఇమేజ్‌ను దిగజార్చుకుంటూ లైంలైట్‌లో లేకుండాపోవడం మనం గమనిస్తూనేఉన్నాం. అయితే ఇతర పార్టీల నుండి చేరిన శక్తివంతమైన నాయకులద్వారా బిజెపి బలపడకుండా, చేరినవారి ఇమేజ్‌ను దిగజార్చేలా ఇలాంటిచర్యలకు ఎందుకు పాల్పడుతున్నట్లో ఆపార్టీ అభిమానులకుసైతం తెలియకపోవడం ఆశ్చర్యకరమే. అయితే కొందరు విశ్లేషకులు మాత్రం ఈ విషయమై ఎంత బయటిపార్టీల నుండి బిజెపిలోకివచ్చినా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపై విశ్వసనీయత లేనివారు, ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేయనివారిని బిజెపి పరాయివారిగానే చూస్తుందని అభిప్రాయపడు తున్నారు. వారివాదన నిజమే అయితే ఇక ఇతర పార్టీల నుండి శక్తివంతమైన నాయకులను తమపార్టీలో చేర్చుకోవడం ఎందుకు? పాపం వారిని చేర్చుకొని వారి రాజకీయ భవిష్యత్‌ను కాలరాయడం ఎందుకు? దాని మూలంగా అటు బిజెపి, ఇటు బిజెపిలో చేరిన నాయకులు ఇరువురికీ ఎలాంటిలాభం ఉండదుగా! కేవలం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలున్నవారు, ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేసిన వారిని మాత్రమే బిజెపిలోనాయకులుగా ఎదగనిస్తే బండిసంజయ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులతో తెలంగాణలోనేకాదు మరే ఇతర దక్షిణాదిరాష్ట్రాలలో సైతం బిజెపి అధికారం అటుంచి కనీసంప్రధాన ప్రతిపక్షహోదాను దక్కించుకోగలదా?అనేవి విశ్లేషకుల ప్రశ్నలుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా తమపార్టీలో చేర్చుకునే శక్తివంతమైన నాయకుల శక్తియుక్తులను తమపార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటేనే దక్షిణాదిలో బిజెపికి మనుగడఉంటుంది. లేదంటేఅదే నాలుగైదు స్థానాలకు పరిమితమైపోక తప్పదనిరాజకీయ విశ్లేషకుల అభిప్రా యం. ఇప్పటికైనాబిజెపి దక్షిణాదిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణరాష్ట్రంలో పార్టీభవిష్యత్ రీత్యాతమపార్టీలోని శక్తివంతమైన నాయ కుల శక్తియుక్తులను రాబోయేఎన్నికల్లో తమ గెలుపునకు అనుకూలంగా వినియోగించుకుంటుందో లేదా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అంటూ తనటతమికి తామేబాటలు వేసుకుంటుందో తెలియాలంటే రాష్ట్ర రాబోయే అసెంబ్లీఎన్నికల సమయందాకావేచి చూడాల్సిందే. ●

# మెర్సీ కిల్లింగ్‌కు అనుమతి కోరిన జ్ఞానవాపి పిటిషనర్



**లక్నో, జూన్8:** వారణాసి జ్ఞానవాపి మసీదు కేసుకు సంబంధించి పిటిషన్లు వేసిన అయిదుగురు బృందంలోని రాఖీసింగ్ అనే మహిళ తన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. తనకు అనాయాస మరణం ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆమెలేఖ రాయడం సంచలనంగా మారింది. జ్ఞానవాపిపై కేసు దాఖలు చేసిన అయిదుగురు మహిళల మధ్య విభేదాలు తలెత్తడం వల్లే రాఖీసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురవుతున్నానని, అందుకే మెర్సీ కిల్లింగ్‌కు అనుమతించాలని ఆమె కోరారు. అయితే ఈ విషయంలో రాష్ట్రపతి స్పందన కోసం వేచి చూస్తానని ఆ తర్వాతతాను ఓ నిర్ణయాన్ని తీసుకుంటారని ఆమె వెల్లడించారు. తోటి పిటిషనర్లు తనను వేధిస్తున్నట్లు రేఖాసింగ్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జ్ఞానవాపి మసీదు కేసులో హిందువుల తరఫున పిటిషన్ వేసిన విశ్వవేదిక్ సనాతన సంఘం అధ్యక్షుడు జితేంద్రసింగ్‌విసేన్‌కు రాఖీసింగ్ బంధువు. తమ కుటుంబం ఆకేసు నుంచి విత్‌డ్రా చేసుకుంటున్నట్లు జితేంద్ర విసేన్ గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన భార్య కిరణ్‌సింగ్, కోడలురాఖీసింగ్ కూడాజ్ఞానవాపి సంబంధితకేసుల ఉంచి విముక్తి కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జానవాపిపై కేసు వేయడం పెద్ద తప్పు అని, హిందూ పిటిషనర్లతో పాటు అనేక మంది నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆయన వాపోయారు. అటువంటి పరిస్థితిలో పరిమిత బలం, వనరులకారణంగా నేను ఇకపై ధర్మం కోసం ఈ యుద్ధం చేయను. అందుకే నేనుఈ కేసు నుంచి వైదొలగుతున్నాను. మతం పేరుతో జిమ్మిక్కులుచేసి తప్పుదోవ పట్టించే వారి చుట్టూ మాత్రమే ఈ సమాజం తిరుగుతోంది అని ఆరోపించారు.

# భారత సంతతినుద్దేశించి 23న అమెరికాలో మోడీ ప్రసంగం

**వాషింగ్టన్, జూన్ 8:** ప్రధాని మోడీ తన అమెరికా పర్యటనలో ఈనెల 23వ తేదీ ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అమెరికాలో ఈనెల 21నుంచి 24 వరకూ ప్రధాని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆహ్వానం మేరకు పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌లు మోడీ గౌరవార్థం శ్వేతసౌధంలో విందును కూడా ఇస్తున్నారు. అలాగే అదేరోజు ప్రధాని అమెరికా పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అదే క్రమంలో ఈనెల 23వ తేదీ భారతీయ అమెరికా సంతతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రవాసభారతీయప్రజల నాయకుడు డా.హరత్ బారాయి వెల్లడించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ పేరిట ఈ వేదికను ఏర్పాటుచేసారు. 23వ తేదీ సాయంత్రం ప్రధానిమోడీ ఈ వేదికపై ప్రవాసభారతీయులతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. ఇదిలా ఉంటే ప్రధాని మోడీ రాకను అటు




రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లుకూడా స్వాగతిస్తున్నారు. అమెరికా ప్రతినిధులసభ సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యతను హైలెట్‌చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపి జో విల్సన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అమెరికాపర్యటనకు రావడం సంతోషకరమని, రెండుదేశాలమధ్య ఉన్న ఉన్నతస్థాయి సంబంధాలకు ఇదొక నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను రెండుదేశాలు ఎంతో గౌరవించుకుంటాయని, చట్టాలను గౌరవించే సాంప్రదాయం ఉన్న రెండుదేశాలమధ్య మరింత సంబంధాలు పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో హూస్టన్‌లో జరిగిన హౌడీమోడీ ఈవెంట్, గార్డెన్స్ హౌస్ ఛాంబర్ కార్యక్రమంలో మోడీకి లభించిన ఆదరణలే ఇందుకు నిదర్శనమని ఈసందర్భంగా పార్లమెంటు ప్రతినిధులు వెల్లడించారు. అమెరికాలో అత్యంత బిజీ షెడ్యూలులో పర్యటిస్తున్న ప్రధానిమోడీ భారతీయ పారిశ్రామిక వేత్తలనుద్దేశించి ప్రసంగించడంతోపాటు పారిశ్రామిక సిఇఒలతో భేటీ అవుతారు. అనంతరం భారతీయ సంతతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రసంగించనున్నారు.



## కెనడాలో ఇందిర హత్యను వేడుక చేసుకున్న ఖలిస్థానీలు

**న్యూఢిల్లీ,జూన్ 8:** దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యను కెనడాలో ఖలిస్థాన్ మద్దతుదారులు వేడుకలు చేసుకున్నారన్న వార్తలపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఆగ్రహం వ్యక్తంచేసారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత్‌తో మంచి సంబందాలు కోరుకునే కెనడాకు ఇది సరికాదని స్పష్టంచేసారు. కెనడాలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు హింసను సమర్థించే వ్యక్తులకు అవకాశం ఇవ్వడం సరికాదని, ఇది భారత్‌తోను సత్సంబంధాలకు మంచిది కాదన్నారు. ఇందిర హత్యను కెనడాలో వేడుకచేసుకున్నవారిపై స్పందిస్తూ ఇందులో పెద్ద సమస్య ఉన్నట్లు తాను భావిస్తున్నానన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల అవసరాలు కాకుండా ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారో మనం అర్థంచేసు కోలేకపోతున్నామన్నారు. వేర్పాటువాదులకు, తీవ్రవాదులకు హింసను సమర్థించే వ్యక్తులకు చోటు కల్పించడం సమంజసం కాదని, ఇది కెనడాకు మంచి సాంప్రదాయం కాదని అన్నారు. కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో ఇందిరాగాంధీ హత్యను వేడుకగా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై కాంగ్రెస్‌పార్టీ స్పందించింది. ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి కెనడాతో మాట్లాడాలని కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. బ్రాంప్టన్ నగరంలో ఇందిర హత్యను వేడుకలుచేసుకున్న విడియోను కాంగ్రెస్‌నేత మిలింద్ డియోరా సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో ఈ వివాదం పతాకస్థాయికి చేరింది.



## ట్రంప్‌తో పోటీకి పెన్స్ సై!

**వాషింగ్టన్, జూన్ 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఊహించని వైపు నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున రంగంలోకి దిగాలని భావిస్తున్న ట్రంప్‌ను ఆయన సన్నిహితుడు, మాజీ ఉపాధ్యక్షుడు పెన్స్ సవాలు చేస్తున్నారు. తాజాగా అధ్యక్ష ఎన్నికల కోసం పెన్స్ తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూనే ప్రచారాన్ని ప్రారంభించారు. 2021లో ట్రంప్ మద్దతుదారులు కేపిటల్ హిల్స్ భవనంపై చేసిన దాడిని తీవ్రంగా విమర్శించారు. ఐయోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్స్ మాట్లాడుతూ, ఎవరైనా రాజ్యాంగం కంటే తాము అధికులమని భావిస్తే వారు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవ్వకూడదు. అంతేకాకుండా తమను రాజ్యాంగం కన్నా అధికులుగా చూడాలని కోరిన వారిని కూడా మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకోకూడదు అని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వానికి దీంతో పోటీ మొదలైనట్లయింది. వాస్తవానికి పెన్స్ వాఖ్యలు ట్రంప్ ఏమాత్రం జీర్ణించుకోలేనివిగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ట్రంప్‌ను విమర్శించడానికి పెన్స్ దూరంగా ఉన్నారు. దీనికి తోడు చాలా మంది రిపబ్లికన్ ఆశావహులు కూడా జనవరి 6 నాటి ఘటనను ప్రస్తావించేందుకు వెనుకాడారు.

## కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ దాల్‌లేక్
## సాలీనా 70వేల టన్నుల వ్యర్థాల శుద్ధి

**శ్రీనగర్, జూన్ 8:** శ్రీనగర్‌లోని దాల్ సరస్సును కాలుష్యరహిత సరస్సుగా మార్చేందుకు కేంద్ర పాలితప్రాంతప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న కంపెనీ క్లీన్ ఎఫెన్‌టెక్ ఇంటర్నేషనల్ సంస్థ నాఫెడ్‌తో కలిసి వృధా నిర్వహణ కార్యాచరణను చేపట్టింది. సరస్సునుంచి వెలికి తీసిన వ్యర్థాలు లిల్లీలను సేంద్రియ ఎరువుగా మారుస్తోంది. ఈ వ్యర్థాలనుంచి తయారుచేసిన ఎరువులను రైతులకు కనీసధరలకే విక్రయించనున్నట్లు వెల్లడించింది.



సెఫ్‌గ్రూప్ సిఇఒ మనీందర్‌సింగ్ నయ్యర్ మాట్లాడుతూ కంపెనీ గుప్త్ గంగా ప్రాంతంలో ఒక వ్యర్థాల శుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేసిందని, దాల్ సరస్సులో ఘనవ్యర్థాలను శుద్ధిచేసేందుకు ఈ ప్లాంట్ పనిచేస్తోందన్నారు. దాల్ సరస్సునుంచి సాలీనా 70వేల టన్నుల వ్యర్థాలు బయటకు వస్తున్నట్లు సిఇఒ తెలిపారు. కాశ్మీర్ సరస్సు సంరక్షణ పర్యవేక్షణ అథారిటీ ఎల్సీఎంఎ వివరాలప్రకారం వ్యర్థాలను శుద్ధిచేసి ఎరువులుగా మారుస్తున్నట్లు తెలిపారు. సెఫ్‌గ్రూప్ అధ్యయనంలో వ్యర్థాలు అత్యధికంగా రావడానికి కల అసలు కారణాలను అన్వేషించి పరిష్కారం కూడా గుర్తించింది. ఈ ఏడాది ఆగస్టునుంచే 70వేల టన్నులనుసైతం శుద్ధిచేస్తామని 24వేల టన్నుల సేంద్రీయ ఎరువును ఇతర ఉత్పత్తులను రూపొందించనున్నట్లు నయ్యర్ తెలిపారు. తాము ఏర్పాటుచేసిన యూనిట్‌లో రోజుకు 300 టన్నులు వేస్ట్‌ను శుద్ధిచేస్తామని, సాలీనా 90వేల టన్నుల వ్యర్థాలను శుద్ధిచేసే సామర్థ్యం ఉందని అన్నారు. నాఫెడ్ ఎంపికచేసిన ఆర్థిక, సాంకేతిక భాగస్వాములతో ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోందని, నాఫెడ్ ఇప్పటికే బయో ఎరువులను సొంతంగా తయారుచేస్తోందని, వాటి సొంత యూనిట్ ఇండోర్‌లో ఉందని తెలిపారు. తాము ఉత్పత్తిచేసే శుద్ధిచేసిన ఎరువులను రైతులు నామమాత్రపు ధరలకే కొనుగోలుచేసుకోవచ్చన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వానికి కూడా తక్కువ రేట్లకే అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుద్వారా శ్రీనగర్‌లోని దాల్‌సరస్సును పూర్తిగా పర్యావరణ హితంగా మార్చనున్నట్లు తెలిపారు.

## నాకూతురు మైనర్ కాదు
## రెజ్లర్ల ఆందోళనలో మరో బిగ్ ట్విస్ట్

**న్యూఢిల్లీ, జూన్8:** రాజదాని ఢిల్లీలో రెజ్లర్ల ఆందోళన రోజుకో మలుపు తిరుగుతోంది. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లలో ఒకరు మైనర్ ఉన్న విషయం తెలిసిందే. అయితే తనపై బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడే



సమయానికి తాను మైనర్‌ను కాదని తాజాగా కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించారు. ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆమె తండ్రి ఈ విషయాన్ని తెలిపారు. వయసుకు సంబంధించిన విషయం మాత్రమే మారిందని చెప్పారు. లైంగిక వేధింపుల ఫిర్యాదు అలాగే ఉందన్నారు. ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని మీడియాలో వస్తున్న కథాలను ఆయన ఖండించారు. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవని తేల్చి చెప్పారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తాను మైనర్ అని చెప్పడంతో పోస్కో చట్టం కింద కేసు నమోదుచేశారు. కోర్టుకు ఆమె తాను మైనర్‌ను కాదని చెప్పడంతో బ్రిజ్ భూషణ్‌పై ఉన్న కేసులో పోస్కో సెక్షన్‌ను తొలగించనున్నారు. ఒకవేళ నిందితుడిపై పోస్కో చట్టం కింద కేసు నమోదై దోషిగా నిర్ధారణ అయితే గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. మహిళలపై అత్యాచారం అయితే రెండేళ్ల శిక్ష ఉంటుంది. బ్రిజ్‌భూషన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ఏడుగురు రెజ్లర్లు ఏప్రిల్ 29 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆయనపై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాక పోవడంతో సుప్రీంకోర్టు స్పందించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో జూన్15లోగా చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌తో జరిగిన చర్చల్లో పాల్గొన్న రెజ్లర్ల డిమాండ్‌లో ఇదీ ఒకటి. తమకు మద్దతిచ్చే వ్యక్తులు, సంస్థల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత తమ స్పందనను తెలియచేస్తామని రెజ్లర్లు చెప్పారు. ఈ సందర్భంగా రెజ్లర్లు ప్రధానంగా 5 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయడంతో పాటు రెజ్లింగ్ సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలిని నియమించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.

## ప్రపంచదేశాల్లో 69.06 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు
## 68.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిద రకాల వేరియంట్లతోమానవాళిని సతమతంచేస్తున్న ఈవైరస్‌కు సర్వత్రా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 69.06కోట్లమందికికరోనాసోకి వారిలో 68.89 లక్షలమందిచనిపోయారు. మరో 37,656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాదితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6015 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.23 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు.15,229 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మృతుల్ని గుర్తించేందుకు కృత్రిమ మేధ



## 45 మంది విషయంలో కచ్చితమైన సమాచారం
## కీలకంగా 'సంచార్ సా' పోర్టల్ సేవలు
## సిమ్‌ల ద్వారా దొరికిన ఆచూకీ

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొట్టిన ప్రమాద ఘటనలో గుర్తింపునకు నోచుకోని మృతుల విషయంలో అధునాతన సాంకేతికతపై రైల్వేశాఖ ఆధారపడుతోంది. వేలిముద్రలు, సిమ్‌కార్డులు సహా సాంకేతికంగా ఏ చిన్న ఆధారం లభ్యమైనా మృతదేహాలను ఆయా కుటుంబాల వారికి అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది మృతుల్లో 83 మంది గుర్తింపు ఇంతవరకు పూర్తికాలేదు. మృతుల వేలిముద్రలు సేకరించి, వారి ఆధార్ వివరాల ద్వారా కుటుంబసభ్యుల గురించి తెలుసుకునేందుకు 'విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) బృందాన్ని బాలేశ్వర్‌కు పిలిపించాలని తొలుత భావించారు. చాలా మంది చేతుల వేళ్లు బాగా దెబ్బతినడంతో అది ఫలించలేదు. దీంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా పనిచేసే సంచార్ సాథీ పోర్టల్‌ను ఉపయోగిస్తునానరు. 64 మృతదేహాల విషయంలో ఈ పోర్టల్‌పై ఆధారపడగా 45 కేసుల్ని విజయ వంతంగా గుర్తించగలిగింది. వినియోగదారులు తమ పేరుపై ఎన్ని సిమ్ కార్డులు జారీ అయ్యాయో తెలుసుకునేందుకు, పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్లను బ్లాక్ చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను ఉద్దేశించిన విషయం విదితమే. ఐటి శాఖకూ మంత్రిగా ఉన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే దీనిని ఇటీవల ప్రారంభించారు. మృతుల ఫొటోల ఆధారంగా వారి ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలను ఈ పోర్టల్ సమకూర్చింది. వీటి ఆధారంగా కుటుంబసభ్యుల్ని సంప్రదించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి కొద్దిసేపటి ముందు అక్కడి సెల్‌ఫోన్ టవర్ల ద్వారా ఏయే కాల్స్ వెళ్లాయో తెలుసుకుని, ఆ తర్వాత ఆగిపోయిన ఫోన్లతో ఆ వివరాలను క్రోడీకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే కోరమండల్ దుర్ఘటన జరిగాక అక్కడ తీవ్రంగా దెబ్బతిన్న రైలు మార్గాన్ని 51 గంటల్లోనే పునరుద్ధరించిన విషయం విదితమే.

దీని కోసం మంత్రిత్వ శాఖ ఎనిమిది బృందాలను నియ మించింది. ఒక్కో దానిలో 70 మంది ఉన్నారు. నాలుగు బృందాలకు డిఆర్ఎంలు, మరో నాలుగు బృందాలకు జీఎంలు నేతృత్వం వహిం చారు.

ఐదు కెమెరాలు నిరంతరం ప్రత్యక్ష ప్రసా రాన్ని ఢిల్లీలోని రైల్‌భవన్‌కు అందించాయి. ఈ సమన్వయం వల్లనే రికార్డు సమయంలో రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించగలిగామని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో జర్మనీలోని హానోవెర్‌లో రెండు గూడ్స్‌రైళ్లు ఢీకొంటే పునరుద్ధరణకు 24 రోజులు పట్టిందనీ, గ్రీస్‌లో ఒక ప్రయాణికుల రైలు, గూడ్స్ రైలు ఢీకొంటే ఐదు వారాల తర్వాతే అక్కడ మళ్లీ రైళ్లు నడిచాయనీ గుర్తుచేశాయి.

# ముక్కలుగా కోశాడు కుక్కర్‌లో ఉడికించాడు

## శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య
## ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని నిర్వాకం
## పక్కింటి వాళ్లకు అనుమానం రావడంతో వెలుగులోకి

**ముంబయి, జూన్8:** ముంబయిలో సహజీవన భాగస్వామిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలంగా మారింది. మహిళను కొట్టి చంపి చెట్లను నరికే యంత్రంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసిన నిందితుడు కొన్నింటిని కుక్కలకు ఆహారంగా వేశాడు. మరికొన్ని శరీరభాగాలను ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికించి ప్లాస్టిక్ కవర్లో వేసి పడేశాడు. నిందితుడు మనోజ్ సహానీను పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్లుగా హతురాలు సరస్వతి వైద్య సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిరీ రోడ్డులోని ఆకాశగంగ అపార్ట్‌మెంట్ ఏడో అంతస్తులోని ఓ ప్లాట్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు తెలిపారు. ఫ్లాట్ నుండి దుర్వాసన రావడంతో పొరుగువారు గమనించిన అధికారులకు సమాచారం అందించడంతో హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. దుర్వాసన రావడంతో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు కాలింగ్ బెల్‌కొట్టినా ఎవరూ తలుపు తీయలేదు. స్ప్రే శబ్దం వినిపించింది. మనోజ్‌సేన్ బయటకు వచ్చాడు. పనిమీద నేను బయటకు వెళుతున్నాను అని చెప్పాడు. అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ యాజమాన్యాన్ని అప్రమత్తం చేయగా పోలీసులకు సమాచారం ఇచ్చారు అని శ్రీవాస్తవ వెల్లడించారు. పోలీసులు ఫ్లాట్‌లోకి వెళ్లేసరికి రెండు కట్టర్లు ఉన్నాయని, అందులో ఒకటి ఎలక్ట్రిక్‌ది ఉందన్నారు. అలాగే మృతదేహాన్ని ముక్కలు చేసి వేసిన మూడు బకెట్లను కిచెన్‌లో గుర్తించారు. కొన్ని శరీరబాగాలు కనిపించకుండా పోయాయని, ఆ వ్యక్తి వాటిని క్రమంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో పడేసి ఉంటాడని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫ్లాట్‌లో దుర్వాసన రావడంతో పోలీసులు వెతకడం కష్టంగా ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. నేరం తనమీదకు రాకుండా నిందితుడు ఆధారాలను నాశనం చేసే ప్రయత్నం చేశాడన్నారు.

మనోజ్‌సహానీ, సరస్వతి వైద్య గత మూడేళ్లుగా అక్కడ ఉంటున్నా ఎప్పుడూ తమను కలిసేవారు కాదని శ్రీవాస్తవ, మరో పక్కింటి ఆయన చెప్పారు. గత ఏడాది మే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో శ్రద్ధావాకర్‌ను ఈ విధంగానే ఆమెప్రియుడు అఫ్తాబ్ పునావాలా దారుణంగా హత్యచేసి మృతదేహాన్ని ముక్కలు చేసి వేర్వేరు ప్రాంతాల్లో విసిరేసిన విషయం తెలిసిందే. హత్య జరిగిన ఆరు నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది. మే 18న శ్రద్ధా హత్యకు గురికాగా ఆమె తల్లిదండ్రులు అక్టోబరులో పోలీసులను ఆశ్రయించడంతో ఉదంతం బయటపడింది. దేశవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది. ప్రస్తుత కేసులో నిందితుడు తన పైశాచికత్వాన్ని బయటపెట్టాడు. ముక్కలు కోసి కొన్ని కుక్కలు ఇతర జంతువులకు ఆహారంగా వేయడంతోపాటు మరికొన్నింటిని కుక్కర్‌లో వేసి ఉడికించి ప్లాస్టిక్ బాగ్‌లలో కట్టి పడేసినట్లు తెలుస్తోంది. ఆతడి మానసిక ప్రవృత్తిని ఈచర్యలు స్పష్టంచేస్తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడికి 56 ఏళ్లుకాగా హతురాలికి 32 ఏళ్లుమాత్రమే. వీరిద్దరికి ఎలా పరిచయం అయిందో తెలియదని, గతమూడేళ్లుగా కలిసి జీవిస్తున్నట్లుపోలీసులకు తెలిపారు.



## తొలితరం న్యూస్‌ప్రెజంటర్ గీతాంజలి అయ్యర్ కన్నుమూత

**న్యూఢిల్లీ,జూన్ 8:** దూరదర్శన్‌లో ఆంగ్లవార్తల ప్రసారంలో కీలక యాంకర్‌గా పనిచేసిన గీతాంజలి అయ్యర్ కన్నుమూసారు. 71 ఏళ్ల అయ్యర్ గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వ రంగపరిధిలోని ప్రసార మాధ్యమం దూరదర్శన్‌లో ఇంగ్లీషు వార్తలు చదివే యాంకర్‌గా గీతాంజలి చిరపరిచితురాలు. న్యూస ప్రెజంటర్‌గా ఆమె ధారాళంగా వార్తలు చదవడంలో ప్రసిద్ధి గాంచారు. అప్పట్లో దూరదర్శన్‌లో గీతాంజలితోపాటు నీతి రవీంద్రన్, రినిసైమన్‌లు బహుముఖ ప్రచారం పొందారు. వారి తరహాలోనే ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకోవాలని అప్పట్లో టీచర్లుసైతం విద్యార్థులకు బోధించేవారు. గీతాంజలి పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. బుధవారం మార్నింగ్ వాక్ అనంతరం ఆమె ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.



## గ్యాంగ్‌స్టర్ హత్యకు 20 లక్షల సుపారీ
### పోలీస్ విచారణలో హంతకుడు వెల్లడి

**లక్నో, జూన్ 8:** జిల్లాకోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ సంజీవ్‌జీవా హత్యపై పోలీసులు ప్రాథమిక నివేదికనుపూర్తిచేసారు. హంతకుడు విజయ్‌యాదవ్ అనే 24 ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. విచారణలో ఆతడు సంజీవ్‌ను హత్యచేసేందుకు 20 లక్షలరూపాయలు ఆఫర్ ఇచ్చారన్నాడు. ఏడునుంచి తొమ్మిదిరౌండ్ల బుల్లెట్లను కాల్చినట్లు తెలిపాడు. చెకోస్లోవేకియాలో తయారుచేసిన మాగ్నమ్ ఆల్ఫా రివాల్వర్‌ను వినియోగించాడు. ఆతడినుంచే పోలీసులు రివాల్వర్‌ను స్వాధీనంచేసుకున్నారు. పోస్టు మార్టం నివేదికప్రకారం సంజీవ్ శరీరంలో ఎనిమిది బుల్లెట్ గాయాలున్నట్లు తేలింది. మరో ఆరు బుల్లెట్లు శరీరంలోకి దూసుకువచ్చి మరోవైపునుంచి బయటకు వచ్చేసాయి. రెండు బుల్లెట్లు చెరొకచేతిలోను గాయాలుచేసాయి. అన్ని బుల్లెట్లు కూడా సంజీవ్ వెనుకవైపు ఎడమభాగంలోనే తగిలినట్లు వెల్లడించారు. జానుపూర్‌ప్రాంతంలోని కేరాకత్‌కు చెందిన విజయ్ ఉపాధికోసం అన్వేషిస్తుండగా సంజీవ్‌జీవాను హత్యచేసే ఆఫర్ వచ్చిందని చెప్పాడు. అయితే ఎవరు ఆఫర్ ఇచ్చిందీ మాత్రం చెప్పలేదు. ఆతడు తనకు గుర్తులేదని చెపుతున్నాడు. యాదవ్‌కు రెండు క్రిమినల్ కసులున్నాయి. పోక్సో చట్టం కింద ఆజామ్ఘర్‌లో 2016లో ఒక మైనర్‌పై అత్యాచారం చేసినందుకుగాను ఆరునెలలపాటు జైలులో గడిపాడు. కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను జాన్‌పూర్‌లో 2021లో మరోసారి ఆతనిపై కేసునమోదయింది. ఆతని తమ్ముడు సత్యం యాదవ్ 11వ తరగతి చదువుతున్నాడు. విజయ్ నిరంతరం విలాసంగా గడపాలన్న కాంక్షతో ఉండేవాడు. కొన్నిరోజులనుంచి ఆతని మొబైల్ స్విచాఫ్‌లో ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 199, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,293

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 199 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,293కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు కోలుకోగా 2687 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,886 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,428కి చేరగా,80,20,706మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,597కి చేరింది.అందులో 68,33,271మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,484కి చేరింది.అందులో 40,48,042మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,531కి చేరింది.అందులో 35,72,423మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## పాక్ మాజీ ప్రధానిపై 'ఉగ్ర'చట్టం కింద కేసు

**కరాచి, జూన్ 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నూ ఉగ్ర' కేసులు వెంటాడుతున్నాయి. ఇపుడాయన మెడకు సుప్రీంకోర్టు న్యాయవాది అబ్దుల్‌రజాక్ హత్యకేసు చుట్టుకుంది. పోలీసులు ఆయనపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద



కేసునమోదుచేసారు. అబ్దుల్‌రజాక్ రెండురోజులక్రితం హైకోర్టుకువెళుతుండగా బెలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గుర్తుతెలియని దుండుగులు ఆయనపై కాల్పులుజరిపి హతమార్చారు. తన తండ్రి హత్యవెనక ఇమ్రాన్ హస్తం ఉందని ఆయన కుమారుడు సిరాజ్ అహ్మద్ ఆరోపిస్తూ కేసునమోదుచేసారు. ఇమ్రాన్‌పై కేసునమోదయిన విషయాన్ని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ధారించింది. 2022 ఏప్రిల్‌లో జాతీయ అసెంబ్లీని చట్టవిరుద్ధంగా రద్దుచేసారని ఆరోపిస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్, డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరికి వ్యతిరేకంగా న్యాయవాది అబ్దుల్ రజాక్ బెలూచిస్తాన్ హైకోర్టులో రాజ్యాంగపిటిషన్ దాఖలుచేసారు. ఈ ఘటన తర్వాత తన తండ్రిని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు ఆయనకుమారుడు సిరాజ్ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. కాగా ప్రభుత్వ బహుమతులను తక్కువ ధరలకు కొనుగోలుచేసి బహిరంగ మార్కెట్‌లో అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ ఇప్పటికే తోషాఖానా కేసు ఎదుర్కొంటున్నారు. అలాగే ఖదీర్‌ట్రస్టు భూముల కేటాయింపు వ్యవహారంలో భారీ అవినీతికి పాల్పడ్డారంటూ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో కూడా ఆయనపై కేసులునమోదుచేసింది. ఈకేసులో బెయిల్‌మంజూరయినప్పటికీ మరికొన్ని కేసులు ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. కాగా తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను ఈనెల 21వరకూ అరెస్టుచేయకుండా పాక్ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.

# సీఎం జగన్‌ను కలిసిన టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు



**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని టీమిండియా మాజీ క్రికెటర్,చైన్నయి సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ ఆటగాడు అంబటి తిరుపతి రాయుడు గురువారం కలుసుకున్నారు.తాడేపల్లిలోని సీఎం నివాసంలో అంబటి ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.అంబటి రాయుడుతో పాటు సీఎస్‌కె ఫ్రాంచేజీ ఓనర్ ఎన్,శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాథ్‌కుడా సీఎం జగన్‌ను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇటీవల తమ జట్టు ఐపీఎల్ 2023 ట్రోఫిని సీఎం జగన్‌కు చూపించారు.ఇటీవల ఐపిఎల్ ట్రోఫిని గెలుచుకున్న చైన్నయి సూపర్ కింగ్ క్రికెట్ టీమ్ సభ్యుల ఆటోగ్రాఫ్స్‌తో కూడిన జెర్సీని రూపా గురునాథ్,అంబటి సీఎం జగన్‌కు బహుకరించారు.

ఈ సందర్భంగా ఏపీలో క్రీడారంగం అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన ద్వారా క్రీడలను ప్రోత్సహించడానికి తాను ఆసక్తిగా ఉన్నట్లు సీఎం జగన్‌కు అంబటి రాయడు వివరించారు.వారి సూచనలను అనుసరించి ప్రభుత్వం పటిష్టమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీఎం జగన్ రాయుడుకు చెప్పారు.అంబటి రాయుడు సీఎం జగన్ ఇటీవల కలువడం ఇది రెండో సారి.ఐపీఎల్ ఫైనల్‌కు మందుకు కుడా అంబటి తిరుపతి రాయుడు సీఎం జగన్‌ను కలిసారు.అంబటి రాయుడు రాజకీయాల్లో చేరుతారనే ప్రచారం విస్తృతంగా వ్యాప్తిలో ఉన్న క్రమంలో రాయుడు సీఎం జగన్‌ను కలువడం సర్వత్రా ఆసక్తిగా మారింది.రాష్ట్రంలో అంబటి క్రికెట్ అకాడమీని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే అందుకు పూర్తి స్దాయి సహకారాన్ని అందిస్తామని సీఎం జగన్ చెప్పినట్లు చెబుతునాన్నరు.రాయుడు మాత్రం తాను రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సీఎం జగన్‌తో చర్చించినట్లు తెలిపారు.ఐపిఎల్ ట్రోఫీని ఆయనకు చూపిస్తే తమను అభినందించారని తెలిపారు.

## శ్రీశైలం డ్యాంను సందర్శించిన కేంద్ర జలవనరుల శాఖ ఆర్గనైజేషన్ ఇంజనీరు



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్08,ప్రభాతవార్త** బహుళార్ధక సాధక ప్రాజెక్టుగా పేరు గాంచిన శ్రీశైలం జలశయంను గురువారంనాడు కేంద్ర జలవనరులశాఖ కమీషన్,కృష్ణ,గోదావరి బేసిన్ ఆర్గనైజషన్ ఇంజనీర్ వీరే ంద్రశర్మ జలశయం ఇంజనీర్లతో కలసి సందర్శించారు.ఈ పరిశీలనలో డ్యామ్ బద్రత నీటి వినియేగం,గ్యాలరీ విబాగం,నీటి నిల్వలు తదితర వంటివాటని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జలశయం ఇంజనీర్లును పూర్తి స్థాయిలో వివవారలు అడిగితెలుసుకున్నారు.అదే విధంగారానున్న వర్షాకాలంలో జలాశయానికి వరద నీరు వచ్చిచేరితే క్రస్ట్‌గేట్ల పనీతీరు,టెలిమీటర్,గ్యాలరీ,గేజింగ్ పాయింట్ తదితర అంశాలపై వివరాలు ఆరా తీసారు.జలశయాల సందర్శనానంతరం పరిశీలన నివేదిక కేంద్రప్రభుత్వంకు అందజేయనున్నారు.వీరి వెంట స్థానిక జలవనరులశాఖ డ్యూప్యూటి ఎస్.ఈ గంగధర్‌రెడ్డి తదితర ఇంజనీర్లు ఉన్నారు.

# హైదరాబాద్‌లో నేడు, రేపు చేప ప్రసాదం పంపిణీ
## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ ఏర్పాట్లు

**గోషామహాల్,జూన్ 8 ప్రభాతవార్త:** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలంగా మూడు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం వచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగు కుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని వివిధ విభాగాల అధికారులను తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు.

దాదాపు 30 సంవత్సరాల తరువాత మృగ శిర కార్తె మారడంతో చేప ప్రసాదం పంపిణి చేసే బత్తిని సోదరులు ఆస్తమా రోగులకు ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేసిన శిభిరంలో ఆస్తమా రోగులకు ఈనెల 9వ తేదిన శుక్రవారం ఉదయం 7గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి చేప ప్రసాదాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా మృగశిర కార్తె జూన్8వ తేదిన ప్రారంభ మవుతుందని వివిధ రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు చేప ప్రసాదం కోసం తరలి రావడం కనిపించింది.9వ తేదిన ప్రారంభించి 10వ తేది వరకు చేప ప్రసాదం కొనసాగుతుందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు.

-ప్రతి యేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్..

గ్రౌండ్స్‌లో జూన్ 9,10 తేదిల్లో జరుగనున్న చేప ప్రసాదం పంపిణికి ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేశారు.భారత దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే ప్రజలందరూ(ఆస్తమారోగలు)తమ వంతు వచ్చే వరకు క్యూలైన్లలో వేచి ఉండి ప్రశాంతంగా ప్రసాదం స్వీకరించి సురక్షితంగా తిరిగి వెళ్లాలని తెలంగాణ పాడిపరిశ్రమ,పశుసంవర్ధకశాఖ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ కోరారు.వివిధ విభాగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్షించారు.పోలీసు,రెవెన్యూ,అర్‌అండ్‌బి.వాటర్ వర్క్స్ మత్స్య,సమాచార,విద్యుత్, వైద్య,జిహెచ్ఎంసి,అగ్నిమాపక,జలమండలి,ట్రాఫిక్ తదితర శాఖల సమన్వయంతో రోగులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలుగ కుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.ముఖ్యంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేస్తూ తగు చర్యలు తీసుకునేందుకు ప్రజలకు తగు సూచనలు అందించేందుకు వీలుగా పోలీసు సమాచార,రెవెన్యూతదితర శాఖల అధికారులతో కూడిన కంట్రోల్ రూంను ఏర్పాట్లు చేశారు.ఇందులో తెలుగు,హిందీ,ఉర్దూ తదితరభాషలో ప్రజలకు సూచనలు ఇచ్చేందుకు అనౌన్సర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే బ్యారికేడింగ్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,సూచికలు,మంచినీరు,షెడ్లు,పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేశారు.రోగులకు అత్యవసర పరిస్దితుల్లో చికిత్సలు అందించడానికి వీలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఆరోగ్య శిభిరాలు 4,అంబులెన్స్ 4,సర్వీసులు,కూడా సిద్దం చేశారు.మత్స్య శాఖ ద్వారా ఇప్పటికే లక్షకు పైగా చేపపిల్లలు సిద్దం చేశారని,34 టోకెన్ కౌంటర్లు,34 చేప పిల్లల కౌంటర్లు ఏర్పాటు చేశారు. తెలిపారు.జలమండలి ద్వారా మంచి నీటి ట్యాంకర్లు త్రాగునీటి ప్యాకెట్లు సిద్దం చేసినట్లు చేశారు.హైదరాబాద్ ఆర్‌డిఓతో పాటు ఆయామండల తహాసిల్దార్లు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

-75చోట్ల సిసి కెమోరాలు ఏర్పాట్లు....

నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో జరిగే చేపప్రసాదాన్ని తిలకిచేందుకుగాను సమాచారశాఖ తో పాటు పోలీసులువిభాగం ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి కదలికను తెలుసుకు నేందుకు గాను 75సిసి కెమెరాలు ఏర్పాట్లు చేశారు.చేప ప్రసాదం ముగిసే వరకు కొన సాగుతుంది.

-నగర అదనపు ట్రాఫిక్ కమీషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో ఈనెల9,10 తేదిలలో చేప ప్రసాదం కోసం వాహనాదారుల కోస ం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అఫ్జల్‌గంజ్‌వైపునుంచి వచ్చే వాహనాలను ఎంజె మార్కెట్ చౌరస్తానుంచి అబిడ్స్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు.అదే విధంగా నాంపల్లివైపునుంచి గాంధీభవన్ వైపు వచ్చే వాహనాలను బషీర్‌బాగ్ జగ్జీజీవన్ రాం విగ్రహం నుంచి అబిడ్స్‌వైపు మళ్లించనున్నట్లు వివరించారు.అదేవిధంగా ఎక్‌మినార్ వైపు ట్రాఫిక్ రద్దీని బట్టి తగ్గిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.చేపప్రసాదం కోసం వచ్చేవారు తమ వాహనాలను ఇందిరా ప్రియదర్శిని జూనియర్ కళాశాల,గగహన్ వివహర్,గృహ కాంప్లెక్స్,గాంధీభవన్ టిఎన్‌జి భవన్ ముందు పార్కింగ్ చేసుకో వచ్చునన్నారు.చేప ప్రసాదం కోసం విధులకు వచ్చే అధికారులు తమ వాహనాలను భీమ్‌రాంబాడాలో పారి ్కంగ్ చేసుకోవాలన్నారు.

-దూద్‌బౌలిలో బత్తిని నివాసంలో ప్రత్యేకపూజలు..

బత్తిని హరినాథ్‌గౌడ్ సోదరులు ఈనెల 9వ తేదిన దూద్‌బౌలిలో తమ నివాసంలో ప్రత్యేక పూజలు చేసి చేప ప్రసాదాన్ని భారీ పోలీసు బందోబస్తుమధ్య నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానికి తీసుకు రానున్నట్లు చెప్పారు.34 కౌంటర్ల ద్వారా చేప ప్రసాదాన్ని అందచేయడ జరుగుతుందనా న్నరు.బత్తిని సోదరులు ఉచితంగా చేపప్రసాదం ఆస్తమా రోగులకు అందిస్తున్నారు.ఆర్‌టిసి రైల్వేస్టేషన్లు,బస్‌స్టాండ్‌లతో పాటు విమానాశ్రయం తదితర ప్రాంతాల నుంచి 60 ప్రత్యేక బస్సులు నడుపుతారన్నారు.

-34 కేంద్రాల ద్వారా ప్రసాదం టోకెన్‌ల పంపిణి...

ఎగ్జిబిషన్ గ్రౌండ్ అజంతా గేట్ వద్ద ఏర్పాటు చేసిన 34భారీ కేడ్‌లలోవెళ్లే ఆస్తమా రోగులు అర కిలో మీటర్ తరువాత గాంధీదర్శన్ ముందు 34 కేంద్రాల ద్వారా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేప ప్రసాద టోకెన్‌లను కౌంటర్‌లలో తీసుకు వలసి ఉంటుంది.ఈ ప్రాంతంలో ఎలాంటి తొక్కి సలాటకు తావులేకుండా అన్ని విభాగాల అధికారులు ఏర్పాట్లు చేశారు.

## చిత్తూరులో రాజస్థానీ వాసి ఆత్మహత్య

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త: రాజస్థాన్ నుండి చిత్తూరు నగరం వచ్చి కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్న చగ్నారామ్(30) బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. రాజస్థాన్ రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం భార్య పిల్లలతో కొంతకాలం క్రితం చిత్తూరు నగరానికి వచ్చిన చగ్నారామ్ మిట్టూరులోని రంగారెడ్డి వీధిలో నివాసం వుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి భోజనం చేసిన చగ్నారామ్ ఆపై అర్ధరాత్రి ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. తెల్లవారుజాము 3 గంటలకు చగ్నారామ్ భార్య పపిత తన చిన్నకుమార్తెకు పాలు పట్టించడానికి లేస్తే బెడ్ రూమ్‌లోని ఫ్యాన్‌లో భర్త చగ్నారామ్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నది చూసి షాక్‌కు గురైంది. ఈ మేరకు గురువారం భార్య పపిత చిత్తూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇన్స్‌పెక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎసిబికి చిక్కిన రౌతులపూడి ఎంఇఒ

**రౌతులపూడి, జూన్8, (ప్రభాతవార్త):** రౌతులపూడి మండల విద్యాశాఖ అధికారి ఎస్వీ నాయుడు గురువారం ఏసీబీ వలకు చిక్కారు. ఏసీబీ రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బంగారయ్య పేటలో ఉన్న స్వర్ణ భారతి ప్రైవేటు స్కూల్ పది సంవత్సరాల కాల పరిమితికి రికగ్నైజేషన్ అండ్ రెన్యువల్ చేయడానికి కరస్పాండెంట్ ఏంఈఓను సంప్రదించారు. ఈ దరఖాస్తుకు ఎంఈఓ పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. రూ.7,500 ఇవ్వడానికి కరస్పాండెంట్ అంగీకరించారు. దీనిపై ఏసీబీ ట్రోల్ ఫ్రీ నెంబర్ 14400కు కరస్పాండెంట్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదుపై వలవేశామని ఏఎస్పి తెలిపారు. గురువారం కరస్పాండెంట్ వద్ద నుండి రూ.7500 రూపాయలను ఎంఈఓ గిడజాంలో తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు.

ఎంఈఓ తీసుకున్న సొమ్మును పింకు ఇంకుతో పరిశీలించగా లంచం సొమ్ముగా గుర్తించామన్నారు. ఎంఈఓ పై కేసు నమోదు చేసి రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏఎస్పి సౌజన్య పేర్కొన్నారు. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్లు వి.పుల్లారావు, డి.వాసు కృష్ణ, బి.శ్రీనివాసరావు, వై.సతీష్, ఎస్సై విల్సన్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**చికెన్ ధరలు భారీగా పెరిగాయి. కిలో చికెన్ ధర ఇప్పటి వరకూ 240 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 300 రూపాయలకు చేరింది. దీంతో చికెన్ కొనాలంటేనే మాంసాహార ప్రియులు ఠారెత్తుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో కోళ్ల మృత్యువాత పడుతున్నాయి. దీంతో కోళ్ల సంఖ్య తగ్గి చికెన్ ధరలపై ప్రభావం పడుతోంది.

# ఆదాయంలో దూసుకుపోతున్న రవాణా శాఖ

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఆదాయంలో రవాణా శాఖ దూసుకుపోతోంది. మే నెలలో ఒక్క పన్నుల ద్వారానే 1,045.30 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఇందులో క్వార్టర్లీ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, లైఫ్ టాక్స్ ద్వారా 699.65 కోట్ల రూపాయలు, గ్రీన్ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, ఫీజుల కింద 83.02 కోట్ల రూపాయలు, సేవ పన్నుల ద్వారా 33.10 కోట్ల రూపాయలు, డిటెక్షన్‌తో 33.10 కోట్ల రూపాయలు ఇలా కేవలం పన్నుల ద్వారానే రవాణా శాఖకు 1,045.30 కోట్ల రూపాయలు చొప్పున ఖజానాకు చేరింది.

గత ఏడాది మే నెలలో 865.73 కోట్ల రూపాయల పన్నులు వసూలు అయితే ఈ ఏడాది ఇదే నెలలో అంతకన్నా 179.57 కోట్ల రూపాయలు ఎక్కువ. ఇక వార్షిక సంవత్సర ఆదాయం విషయానికి వస్తే ఏటా రవాణా శాఖ ఆదాయం పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 6,055 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం సమకూరింది. ఇదే 2021-22 సంవత్సరంలో 3,971 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చింది. కాగా ప్రతీ ఏటా లక్ష్యాలకు మించి రవాణా శాఖకు ఆదాయం సమకూరుతోంది. కొత్త వాహనాల కొనుగోళ్లు భారీగా పెరగడంతో పాటు, వివిధ పన్నుల వసూళ్లను అధికారులు భారీగా వసూలు చేశారు. ముఖ్యంగా పన్నులు చెల్లించకుండా తిరుగున్న వాహనదారులపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ప్రత్యేక దృష్టి సారించింది. కొన్నేళ్లుగా వాహనాల పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనదారుల నుండి సైతం ఈ సారి పన్నులు వసూలు చేశారు.

# 21 రోజుల సంబురాల పేరిట కోట్లు వ్యయం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో 21 రోజుల సంబురాలు చేసుకోంటుందని, మంచినీళ్ల సంబురాల పేరుతో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల రంగానికి రూ.1లక్షా 55వేల 210 కోట్ల 86లక్షలు రూపాయలు ఖర్చు చేసిందన్నారు. దీనిద్వారా 17లక్షల 23 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించినట్లు చెబుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో విడుదల చేసిన ప్రగతి నివేదికలో చెప్పిందన్నారు. అదే నివేదికలో ఇంకో విచిత్రమైన మాట చెప్పారన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగు నీరిచ్చామని చెప్పింది. ఇది కాకుండా ఆ ప్రాజెక్టు ద్వారానే 18.82లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని చెబుతోంది. ఇదేట్టా సాధ్యం అన్నారు.

అదే నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తావన వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా 19లక్షల 63 వేల ఎకరాల ఆయకట్టును సృష్టించనట్లు చెప్పారు. అట్లాగే ఇరిగేషన్‌శాఖ వెబ్‌సైట్‌లో కాళేశ్వరం ద్వారా 57వేల ఎకరాలకు సాగునీరిందించనట్లు చెప్పారు. ఇందులో ఏది నిజం? మీ వన్ని తప్పుడు లెక్కలు, అంకెల గారడి చేస్తున్నారడనానికి చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు.

రీ డిజైన్ల పేరుతో లక్షలపైగా కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సాధించేదేమిటయ్య అంటే గుండు సున్నా అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల యేటా విద్యుత్ చార్జీల ద్వారా ప్రజలు మీద పడే భారం ఎంతో తెలుసా? అన్నారు.

**18.25 లక్షల ఎకరాలకు కొత్తగా నీరిచ్చినట్లు చెప్తున్నారు.. శ్వేతపత్రం విడుదల చేయాలి**

**బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి**

8వేల 677 కోట్ల రూపాయలు అన్నారు. అంటే ఒక్క రూ.47వేల ఖర్చు అవుతుందన్నారు. 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరిచ్చినట్లు చెబుతున్నారు, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ ఛేశారు. 2014 టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా కట్టిన ప్రాజెక్టుల వల్ల ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. డిఓఈఎస్ లెక్కల ప్రకారం తెలంగాణ భౌగోలిక విస్తీర్ణం 2.76కోట్ల ఎకరాలు ఉంటే 61.77లక్షల ఎకరాలు అని, అటవీ భూమి 34.59లక్షలు, భీడు భూములు 22.33లక్షల ఎకరాలు ఉన్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కారణంగా మన వాటా నీళ్లు కూడా మనకు దక్కకుండా పోయాయన్నారు. ప్రధానంగా కృష్ణా నదీ జలాలను కాపాడడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు.

నేను చెప్పేవన్ని పచ్చి నిజాలే అన్నారు నీకు దమ్ముంటే నేనే చెప్పేది అబద్దాలనుకుంటే బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. నీటి ప్రాజెక్టుల పేరుతో నవ్వు దోచుకున్నదెంత? నీళ్లు ఇచ్చింది ఎంత? సొంత ఫాంహౌజ్‌కు వాడుకున్నదెంత? నీటి కేటాయింపులలో ఏపికి, మహారాష్ట్రకు దొచిపెట్టింది ఎంత? అంటూ ప్రశ్నించారు. ఈ వివరాలు బయట పెట్టేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు సంబంధించిన ఏర్పాటు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు అవుతున్నారన్నారు.

## దేశీయ రూట్లలో 61% తగ్గిన విమాన టికెట్ ధరలు
### కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**న్యూఢిల్లీ, జూన్ 8:** విమానయాన రంగంలో ఢిల్లీనుంచి బయలుదేరే కొన్ని రూట్లలో ఈనెల ఆరవ తేదీ భారీగా తగ్గించాయని, 14నుంచి 61శాతం రేట్లు తగ్గినట్లు ఆశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. ఈనెల 6వ తేదీ జరిగిన ఎయిర్‌లైన్స్ సలహా కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. డిజిసిఎ, మంత్రిత్వ శాఖల నిత్యపర్యవేక్షణ కారణంగానే విమానయానరంగంలో రేట్లు గణనీయంగా తగ్గినట్లు సింధియా వివరించారు. ఢిల్లీనుంచి శ్రీనగర్, లేహ్, పూణె, ముంబయి రూట్లకు విమానఛార్జీలు గణనీయంగా తగ్గినట్లు ఆయన చెప్పారు. డిజిసిఎ, మంత్రిత్వశాఖలు నిత్యం ఈ రేట్ల వివరాలను పర్యవేక్షిస్తున్నాయని సింధియా అన్నారు. టికెట్ల ధరలను నిర్ణయించేందుకు ఆల్గోరిథమ్ వ్యవస్థను అనుసరిస్తుందని, వివిధ అంశాలను పరిగణనలోనికి తీసుకోవడంతోపాటు మార్కెట్‌స్థితిగతులను కీలకంగా అంచనావేస్తామన్నారు. విమానసంస్థలకు టికెట్లధరలు ఫిక్స్‌చేసుకునేందుకు హక్కులు ఉన్నాయని, మార్కెట్ నియంత్రణకు అనుగుణంగా ఏవియేషన్ మార్కెట్ వృద్ధిని బట్టి టికెట్లు ఉంటాయన్నారు. మార్కెట్ సీజనల్ డిమాండ్‌కు అనుగుణంగాధరలు ఉంటాయని సామర్థ్యం తక్కువగా ఉండి డిమాండ్ ఎక్కువ ఉన్నా, నిర్వహణ వ్యయాలు తగ్గనిపక్షంలో రేట్లు ఎక్కువ ఉంటాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అయితే ప్రైవేటు ఎయిర్‌లైన్లకు కూడా సామాజిక బాధ్యత ఉన్నదని, నిర్ణీత పరిమితికి లోబడి టికెట్లదరలు పెంచాల్సి ఉంటుందన్నారు.

## సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యరంగాల్లో
# దేశంలోనే అగ్రభాగాన తెలంగాణ

- చెరువుల పండుగ కార్యక్రమంలో

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్ల చెరువు, అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులపై నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో సాగునీటికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు , పట్టణ ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... సమైఖ్య పాలనలో సాగునీటి కోసం ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ రావద్దనే రాష్ట్రంలో సాగునీటి కోసం ప్రత్యేకంగా ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో 60, 70 ఏళ్లుగా ఉన్న రాష్ట్రాల కంటే 9 ఏళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చిందని వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ఒకప్పుడు దుర్గంధానికి నిలయంగా ఉండేదని తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి ఆహ్లాదాన్ని పంచుతున్నామని మంత్రి తెలిపారు. నేడు కృష్ణా నీటితో వనపర్తి చుట్టూ ఉన్న చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయన్నారు. అన్యాక్రాంతమైన రాజనగరం అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులను ఆధునీకరించామని గతంలో చెప్పిన విధంగా ఎవరూ ఊహించని విధంగా చెరువులను బాగు చేయడంతో పట్టణంలో ఇళ్లల్లో ఉండే బోర్లు రీచార్జ్ అయ్యాయని గతంలో నీళ్లు లేక పాడి పశువులు మేతలకు వలస పోయేవని, నేడు పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని మంత్రి తెలిపారు. మురికినీళ్లు చెరువుల్లో చేరకుండా నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామని అది పూర్తయితే వనపర్తి మరింత సుందరంగా కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ, బోనాలతో చెరువుల దగ్గరికి వెళ్తున్న మహిళలు

## తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలకు ఒబిసి రిజర్వేషన్లు
### జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ గంగారాం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రిజర్వేషన్లపై జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 4 శాతం ఒబిసి రిజర్వేషన్లను ముస్లిం వర్గాలకు ఇస్తున్నారని ఆరోపించారు. దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్ల వ్యవస్థ లేదని, కుల ప్రాతిపదికన జనగణన నిర్వహించడం మా పని కాదన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తాము జనగణన నిర్వహిస్తామని తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒబిసి రిజర్వేషన్లలో రిగ్గింగ్ జరుగుతోందని బంగ్లాదేశ్ నుండి వచ్చే ముస్లింలతో పాటు, రోహింగ్యాలను కూడా ఒబిసి జాబితాలో చేర్చారన్నారు. దాంతో 118 ముస్లిం కులాలు ఒబిసి రిజర్వేషన్లు పొందుతున్నాయని ఆరోపించారు.

## భారీగా పెరిగిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**చికెన్ ధరలు భారీగా పెరిగాయి. కిలో చికెన్ ధర ఇప్పటి వరకూ 240 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 300 రూపాయలకు చేరింది. దీంతో చికెన్ కొనాలంటేనే మాంసాహార ప్రియులు ఠారెత్తుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో కోళ్ల సంఖ్య తగ్గి చికెన్ ధరలపై ప్రభావం పడుతోంది. దీనికి తగినట్లుగా వివాహాలు, ఇతర ఫంక్షన్లు వంటి కార్యక్రమాలు జరుగుతుండడంతో చికెన్‌కు డిమాండ్ పెరిగింది. గత నెల కిలో 154 రూపాయలు ఉన్న ధర నెల మధ్యలో 200 రూపాయలకు, నెలాఖరుకు 250 రూపాయలు దాటింది. తాజాగా 300 రూపాయలను చేరుకుంది. ఈ నెల మొత్తం ఇదేధర కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# రాష్ట్రంలో చేప మాంసం వినియోగం పెంచాలి


గురువారం వనపర్తి జిల్లాలో ఫిష్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

- చికెన్, మటన్ వినియోగం తగ్గించాలి
- మత్స్య కళాశాల విద్యార్థులు చేపల వంటలు చేసి అమ్మడం అభినందనీయం : మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త:** చికెన్, మటన్ వినియోగం తగ్గించి తెలంగాణలో చేప మాంసం వినియోగాన్ని పెద్దఎత్తున పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫెస్టివల్‌ను మంత్రి నిరంజన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో సమృద్ధిగా చేపలు లభిస్తున్నాయని ప్రతి గ్రామంలో కృష్ణా నీళ్లతో నిండుగా చెరువులు కళకళలాడుతున్నాయని, వానలు వస్తే తప్పా గతంలో చేపలు దొరికేవి కావని, ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో రిజర్వాయర్లలో ఏడాది పొడవునా చేపలు లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువులను ఆధునీకరణ, పటిష్టంచేసి నీటి సౌలభ్యతను ఏర్పాటు చేయ డం వల్ల చెరువులు చేపపిల్లలతో కళకళలాడుతున్నాయని ఇందుకు తోడుగా ప్రభుత్వం కూడా ఉచితంగా మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయడంతో మత్స్యకారులను ఆర్థిక అభివృద్ధి చేయడంతో పాటు మత్స్య సంపదను గణనీయంగా పెంచుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు తెలంగాణ ప్రాంత చేపలను ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో తొలి మత్స్య కళాశాలను పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేశామని ఆ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లిపోయారని మంత్రి తెలిపారు. మత్స్య కళాశాలకు చెందిన విద్యార్థులు స్వయంగా చేపల వినియోగం పెంచేందుకు వంటలు తయారు చేసి వాటిని అమ్మడం అభినందనీయమని మంత్రి కళాశాల విద్యార్థులను కొనియాడారు. మత్స్య సహకార సంఘంలోని సభ్యులు ఉచిత చేప పిల్లలతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆర్థికంగా పురోగతి సాధించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి మత్స్య పారిశ్రామిక అసోసియేట్ అధ్యక్షుడు బొలెమోని కృష్ణయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట బాల రాజు, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది మత్స్య సహకార సంఘం సభ్యులు, మత్స్య కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌క్యామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి అల్కేష్ కుమార్, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్, వీసి ప్రొ.రవీందర్ యాదవ్

## దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు కృషి

### కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్

### ఓయులో ఎన్‌క్యామ్ మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 8, ప్రభాతవార్త:** భారత దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకుకేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్ పేర్కొన్నారు. ఒ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆద్వర్యంలో ప్రతిష్టాత్మక నేషనల్ సెంటర్ ఫర్ ఆడిటివ్ మ్యానిఫ్యాక్చరింగ్ (ఎన్‌క్యామ్)నుసెంటర్‌ను గురువారం ప్రభుత్వ ఐటిఈ అండ్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒగా అల్కేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఆరోగ్యం సహా వాటి అనుబంధ రంగాల్లో మరింత వృద్ధికి మన వద్ద అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సహకారం,సమిష్టి కృషి ద్వారనే ఇది సాధ్యమవుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలను తీర్చడంతో పాటు వినూత్న స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ సంకలిత తయారీ( త్రిడీ ప్రింటింగ్) అంకితమైన అత్యాధునిక సాంకేతికతలకు ఇది మొదటి జాతీయ కేంద్రం అన్నారు. దేశంలో తయారీ రంగానేన్న ఇది మార్చివేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్‌క్యామ్ సీఈవో జస్‌ప్రీత్ సిద్దూ మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ ఆవిష్కరణలతో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి, తయారీ భవిష్యత్తును రూపొందించడానికి ఈ సెంటర్ ఎంతో తోడ్పడుతుందన్నారు. వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణులు, పరిశ్రమ భాగస్వాములు, పరిశోధకులను ఒకచోట చేర్చడం ద్వార సంకలిత తయారీ మరింత వేగంగా వృద్ధిని నమోదు చేయవచ్చన్నారు. ఈ కేంద్రం దేశ త్రీడి తయారీ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ఛీఫ్ ఇనివిస్టిగేషన్ ఆఫీసర్ రమాదేవి, డా. సందీప్ చటర్జీ, టెక్నికల్‌అండ్‌ఇండస్ట్రీ ఆఫీసర్ రాకేష్ కొప్పునూర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## 'దళిత బంధు'లో మాలలకు 50 శాతం యూనిట్లు కేటాయించాలి

### మాల సంఘాల జెఎసి డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 8, ప్రభాతవార్త:** 'దళిత బంధు' రెండో విడతలో మాలలకు 50 శాతం యూనిట్లను కేటాయించాలని, మాల సామాజిక భవనంకు స్థలం, నిధులు కేటాయించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని మాల సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాల ప్రజా సంఘాల జేఏసీ ఛైర్మన్ జి.చెన్నయ్య అధ్యక్షతన పెద్ద ఎత్తున మాలల మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వివిధ రూపాలలో ముందు వరసలో నిలబడి పోరాడిన పోరాట యోధులైన మాలలు నేటికీ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తు న్నారని గుర్తు చేశారు. అటువంటి మాలల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని, తక్షణమే సామాజిక భవనం నిర్మించాలని, దళితబంధులో 50 శాతం యూనిట్లను కేటాయించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ ఛైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, పుశ్య భానుప్రకాష్, పేరోజు మహేశ్వర్, గోపోజు రమేష్, కే.ఇందిర, ఆవుల సుధీర్, మన్నె శ్రీధర్, మన్నె రంగ, జంగా శ్రీనివాస్, బైండ్ల శ్రీనివాస్, రఘురాం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంక్షేమ రంగంలో తెలంగాణ స్వర్ణయుగం

**ఇప్పటి వరకు రూ.5 లక్షల కోట్ల ఆసరా పెన్షన్లు, సంక్షేమ పథకాలు**

**హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:** స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు, ఆసరా అవసరమైన సకల జనులకు కనీస జీవన భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. సిఎం కెసిఆర్ దార్శనికతతో దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి యేటా రూ.50వేల కోట్ల రూపాయలను ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. పదేళ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పాలన కాలంలో దాదాపు రూ.5లక్షల కోట్ల రూపాయలను ఆసరా పెన్షన్లతో పాటు ఇతర సంక్షేమ పథకాల కోసం కేటాయించారు. 2014-2023 తొమ్మిది సంవత్సరాలలో ఆసరా పెన్షన్ల కోసం రూ.58,696 కోట్లు ఖర్చు చేసింది. 2014లో తెలంగాణాలో పెన్షన్లు పొందే వారి లబ్దిదారుల సంఖ్య 29,21,828 మందికి రూ.861 కోట్లు ఖర్చు అయిందని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 44,82,254 మంఇకి రూ.11,628కోట్లు ఖర్చు అవుతుందన్నారు. 4,25,793 మంది బీడీ కార్మికులకు రూ.2016 చొప్పున పెన్షన్లు ఇస్తుంది. దీని కోసం రూ.5712.30కోట్లు ఖర్చు చేస్తుంది. దివ్యాంగులు, ఫైలేరియా బాధితులు, గీత కార్మికుల పెన్షన్ ఇస్తున్నారు. నేత కార్మికులకు, డయాలసిస్ బాధితులకు పెన్షన్లు, ఏయిడ్స్ బాధితులు, కళాకారులకు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, నేతన్న సంక్షేమం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. నేత కార్మికులు చేనేత మిత్ర ద్వారా 40శాతం సబ్సిడీతో పాటు పావలా వడ్డీకే రుణ సదుపాయాన్ని అందిస్తున్నారు. బ్రాహ్మణులకు ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ఆలయాలలో విధులు నిర్వహించే అర్చకులకు ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు అందిస్తుంది. రూ.2500 నుంచి రూ.5000లకు పెంచారు. ప్రస్తుతం 2645 దేవాలయాలకు ఈ పథకాలను అమలు చేస్తున్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర

### టిపిసిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ ఎలక్షన్‌లో యూత్ కాంగ్రెస్ క్రియా శీలక పాత్ర పోషించబోతుందని టిపిసిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లోకి ఉండే వారికి పదవులు అన్నారు. బునియాద్ పుర్ యూత్ కన్వెన్షన్‌పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యూత్ కాంగ్రెస్‌లో మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామస్థాయిలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా బలోపేతంపై కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయికి తీసుకెళ్లే కార్యాచరణపై చర్చించడం జరిగిందన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలి

### ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి


గురువారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్రం కార్యాలయంలో పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏడాదిపాటు పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవు, మెడికల్, జీపీఎఫ్ తదితర బిల్లులను ఆమోదిస్తూ ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్రం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం పొందిన మెడికల్ బిల్లులు, తామే నెలనెలా దాచుకున్న జీపీఎఫ్ నుంచి అనారోగ్య మరియు పిల్లల వివాహ ఖర్చుల నిమిత్తం రుణాన్ని పొందినప్పటికీ అట్టి బిల్లులు నగదుగా మారకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ఇబ్బందిని ఆసరాగా తీసుకొని జిల్లా ట్రెజరీ కార్యాలయాల్లో పర్సెంటేజీలు తీసుకుని బిల్లులు మంజూరు చేస్తూ పలు అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 13వ తేదీ అనంతరం కోర్టు తీర్పును అనుసరించి బదలీలు వీలుకాని పక్షంలో అడ్‌హక్ పద్ధతిలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మోడల్ స్కూల్ బదలీలు, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెసిడెన్షియల్ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ఏం సాధించారని ఉత్సవాలు జరపుకుంటున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలు కూడా తెలంగాణలో పునరావృతం అవుతాయన్నారు. ధరణితో భూస్వాములు బాగుపడ్డారన్నారు. పేద రైతులు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తొలగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చారన్నారు. పక్క రాష్ట్రాలలో మున్సిపల్ కౌన్సిలర్లు గెలువని పార్టీ జాతీయ పార్టీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ కార్యాలయాలకు డబ్బు ఎక్కడిదని, అది కేవలం ప్రజలదన్నారు. బడా కంపె నీలకు కట్టపెట్టిన స్థలాన్ని ప్రజలకు పంచి పెడతామని తెలిపారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏంచేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం సాధించారని బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఓట్లు అడుగతారని నిలదీశారు. 100 రోజుల్లో పసుపుబోర్డు అని చెప్పి ఎంపి అరవింద్ ఎటూ పోయారని మహేష్ కుమార్ ప్రశ్నించారు.


సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఎఎస్ అకునూరి మురళి తదితరులు

## చెన్నూరు ఎత్తిపోతలను ఆపి.. తుమ్మిడిహెట్టిని పూర్తిచేయాలి

### జలసాధన సమితి రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్

**హైదరాబాద్, జూన్ 8,ప్రభాతవార్త:** చెన్నూరు ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంకుస్థాపన ఆపేసి ..తుమ్మిడి హెట్టిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పలువురు అఃలపక్షం నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జలసాధన సమితి ఆధ్వర్యంలో ,గ్రావిటీ నీళ్ల వస్తుంటే ..చెన్నూరు ఎత్తిపోతలకు సిఎం ఎందుకు శంకుస్థాపన చేస్తున్నారు ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ వినాయకరెడినడ అధ్యక్షత వహించగా ..తెలంగాణ సమితి నాయకులు నైనాల గోవర్ధన్ చెన్నూరు ఎత్తిపోతలకు ప్రత్యామ్నాయంగా గ్రావిటీతీ ప్రత్యామ్నాలపై టోపో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్‌తో ప్రజెంటేషన్‌ఇచ్చారు. శ్రీరామ్ సాగర్ ఉత్తర కాలువ సెకండ్ ఫేస్ నెహ్రూ ప్రణాళిక ప్రకారం అదే ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన రెండవ దశ మందానికి కాలువతో చెన్నూరు ప్రాంతం అంతటికి గ్రావిటీ నీరు ఇవ్వవచ్చునన్నారు.

డిపిఆర్ పూర్తయిన కుప్టి ప్రాజెక్ట్ ,కడెం, ఎల్లంపల్లి , తుమ్మిడి హెట్టితో కూడా ఈప్రాంతానికి నీరివ్వచ్చునన్నారు. సిఎం కెసిఆర్ ప్రారంభించిన గూడెం ఎత్తిపోతల ప్రాజెక్ట్ 55సార్లు విఫలమైందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కెసిఆర్ పెట్టే ఎత్తిపోతల పథకాలన్నీ భారీ వ్యయంతో కూడుకున్నవని పక్కరాష్ట్రాల్లో మన రాష్ట్రంలో ఎత్తిపోతలన్నీ విఫలమైన అనుభవాలు ఉన్నాయన్నారు. అందుకు ఉదాహారణ కాలేశ్వరం ఎత్తిపోతల పథకమేనన్నారు. పంట సాగు చేస్తే 20వేల రూపాయల లాభం వస్తే ,కాళేశ్వరంతో నీళ్ళిస్తే ఎకరాకు లక్ష రూపాయల ఖర్చు వస్తుందన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని కానీ ..అప్పులను అవినీతిని విపరీతంగా పెంచాడని విమర్శించారు.

రిటైర్డ్ ఇంజనీర్ విటల్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలువైపులా భారీ నదులు ఉన్నా ...అన్ని ఉండి అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఆనీరు జిల్లా ప్రజల బతుకు మార్చడం లేదన్నారు. చెన్నూరుకు వెళ్లే గ్రావిటీ కాలువలను సర్వే ఆఫ్ ఇండియా మ్యాచ్‌ద్వారా వివరించి చెప్పారు. ఈకార్యక్రమంలో సిపిఎంఎల్ నేత వేములపల్లి వెంకటరామయ్య, కాంగ్రెస్ నేత కోదండరెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, అదిలాబాద్ అభివృద్ధి వేదిక అధ్యక్షులు కొండేటి సత్యనారాయణ, నాగరాజు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని గురువారం నగరానికి చేరుకున్నారు. అమెరికాలో ఇండియన్ ఓవర్సిస్ కాంగ్రెస్ చేపట్టిన న్యూజెర్సీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా న్యూయార్క్‌లో రాహుల్‌గాంధీ సభలలో కూడా రేవంత్‌రెడ్డి హాజరు అయ్యారు. అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి నగరానికి చేరుకున్నారు.

## టిఎస్ఎంఎస్ఐడిసికి ఐఎస్ఓ 9001: 2015 సర్టిఫికెట్

- ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించిన మొదటి కార్పొరేషన్
- దేశంలో రెండో మెడికల్ కార్పొరేషన్

సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఎంఎస్ఐడీసీ)కు ఐఎస్‌వో 9001: 2015 సర్టిఫికెట్‌ను సాధించింది. ఐఎస్‌వో సర్టిఫికెట్ సాధించిన రాష్ట్రంలోని మొదటి కార్పొరేషన్ అని.. దేశంలో రెండవ మెడికల్ కార్పొరేషన్ అని టీఎస్ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పటిష్టమైన నాణ్యత నిర్వహణ పద్ధతులను అమలు చేయడం మరియు కార్యాచరణ సామర్థ్యం నిరంతర అభివృద్ధి మరియు కస్టమర్ కేంద్రీకృత సేవల కోసం మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం వల్ల కార్పొరేషన్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు ప్రోత్సాహం హరీష్‌రావ్ నిరంతర కృషితో టీఎస్ఎంఎస్ఐడీసీ బృందానికి, ఆరోగ్య శాఖలోని అధికారులకు వైద్య సిబ్బందికి మనోధైర్యం పెరగడం వలన ఇది సాధించగలిగామన్నారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుంటూ కేసీఆర్ నాయకత్వం దేశానికి ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తామని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

## చేతకాని దద్దమ్మలంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నారు

### వైఎస్సార్‌టిపిఅధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 8. ప్రభాతవార్త:** చేతకానీ దద్దమ్మలంతా బందిపోట్ల రాష్ట్ర సమితిలోనే ఉన్నారన్నది జగమెరిగిన సత్యం అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీలాంటి చేతకాని దద్దమ్మలను, సన్నాసులను ఆశీర్వదించడం కాదు తన్ని తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలివిలేనోళ్ల కాంగ్రెసోళ్లయితే, ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొన్ని మీద అతి తెలివి కాదా చిన్న దొర అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు చేతాకాని దద్దమ్మలు అయితే 2014లో ఆరుగురిని కొన్న మీరు పెద్ద దద్దమ్మలు కాదా అన్నారు. 2018లో 12 మందిని కొన్నందుకు మీరు పెద్ద సన్నాసులు అన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వెంకటనారాయణరావు మృతి


పి.వెంకటనారాయణరావు (ఫైల్)

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, హైకోర్టు న్యాయవాది, గొప్ప సంఘసంస్కర్త పి.వెంకటనారాయణరావు (93) గురువారం ఉదయం హిమాయత్‌నగర్‌లోని స్వగృహంలో మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నారాయణరావు పెద్ద కుమారుడు, లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వరరావు. వెంకటనారాయణరావు విద్యార్థి దశలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. కొన్ని రోజులపాటు జైలుశిక్ష అనుభవించారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా విశేషమైన సేవలు అందించారు.

## కాంగ్రెస్ నేతలపై మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు సన్నాసులు, దద్దమ్మలు అంటూ మంత్రి కెటిఆర్ మాట్లాడటం ఆయన రాజకీయ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. మంత్రి కెటిఆర్ అహంకారంతో రాజకీయ దుర్బుద్ధితో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపైన, నాయకులపై కెటిఆర్ చేస్తున్న అసంబద్ధ మాటలు అవాకులు చవాకులు అహంకారానికి పరాకాష్ట అన్నారు. కాంగ్రెస్ పార్టీది 140 సంవత్సరాల రాజకీయ చరిత్ర, కాంగ్రెస్ పార్టీ పుట్టిన తరువాత 100 సంవత్సరాలకు కెటిఆర్ పుట్టాడని, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే కనీస అర్హతకూడా మంత్రి కెటిఆర్‌కు లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే ఈ దేశం. ఈ దేశ చరిత్ర అంటేనే కాంగ్రెస్ చరిత్ర అన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం కాంగ్రెస్ నాయకులు వందలాది మంది అనేక రకాల త్యాగాలు చేశారు. తెలంగాణ భౌగోలిక సంఘం ఏర్పడి తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా కెటిఆర్, మంత్రి కెటిఆర్ పదవులు అనుభవిస్తున్నారంటూ అది కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో మంత్రిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం రాజకీయ కుటిల నీతికి నిదర్శనం అన్నారు. కెటిఆర్ ఎన్ని పిచ్చి ప్రేలాపణలు చేసినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయం అన్నారు.

## 12న నిర్వహించే తెలంగాణ రన్‌ను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి


గురువారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీన నిర్వహించే తెలంగాణలో రన్‌లో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కోరారు. తెలంగాణ రన్ నిర్వహణ గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి అంజనీకుమార్‌తో సహా పలు వురు సీనియర్ పోలీసులు అధికారులు, వివిధ శాఖల ఉన్న తాధికారు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్ర హం సమీపంలోని మైదానం నుంచి జరిగే 2కె, 4కె రన్‌లను ప్రధానంగా నిర్వహిస్తున్నామని, ఈ రన్‌లో కనీసం నాలుగువేల మంది రన్నర్లు పాల్గొం టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబిచేలా ఈ రన్‌లలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ సమావేశానికి జిఎడి కార్యదర్శి శేషాద్రి, ఎస్సి అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనోల్ రోస్, అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్, ఐజి రమేష్‌రెడ్డి, అదనపు సిపిలు విక్రమ్‌సింగ్‌మాన్, సుధీర్‌బాబులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను అందలమెక్కించడంలో కెసిఆర్ తనకుతానే సాటి

- టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఉల్టా చోర్ కొత్వాల్ కో డాటే లా మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు ఉన్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మాటల వలలో పడి మోస పోయి ప్రజలు గోసపడుతుంటే, మంత్రి కెటిఆర్ మాత్రం కాంగ్రెస్ వలలో పడి మోసపోవద్దని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ములుగు, వరంగల్ జిల్లాల్లో మాట్లాడిన కెటిఆర్ కాంగ్రెస్‌పై విషయం జిమ్మడం, ప్రజలను తప్పుదోవడ పట్టించడమే అన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరచేతిలో స్వర్గం చూపెట్టడం, ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు దిట్టలు అన్నారు. ఒకరిని మించి ఒకరు ప్రజలను నమ్మబలుకుతున్నారన్నారు. ధరణి గురించి మొన్న గొప్పలు చెప్పిన కెసిఆర్‌కు అందులో ఉన్న లోసగులతో లక్షలాది మంది రైతులు పడుతున్న వ్యధలు కానరావడం లేదా అంటూ ప్రశ్నించారు. రైతులపై ప్రేమ వెళ్లగక్కుతున్న కెసిఆర్, ధరణి దరఖాస్తులపై చెల్లించాల్సిన రూ.1200లను ఎందుకు మాఫీ చేయడం లేదన్నారు. ప్రభుత్వ భూములను పొదుపుగా వాడి, భవిష్యత్తు తరాల అవసరాలకు అందించాల్సిది పోయి విచ్చల విడిగా కేటాయించడం, నిధులు గురించి అమ్మడం ఎంత వరకు సబబు అంటూ ప్రశ్నించారు. జిహెచ్ఎంసి ఎన్నికల ముందు వర్షాలతో మునిగిన కుటుంబాలకు రూ.10వేల చొప్పున నగదు పంపిణీ చేసి, ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆపి ఎన్నికల తరువాత చెల్లిస్తామని చెప్పిన కెటిఆర్ ఎన్నికల తరువాత మిగిలిన వారికి ఆర్థిక సహాయం అందించారా అంటూ ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తమ సొంత డబ్బా కొట్టుకోవడాన్ని ప్రజలు హర్షించరన్నారు. చెరువుల పండగల పేరుతో సర్పంచ్‌లపై భారం వేసి పబ్బం గడుపుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోమేష్‌కుమార్ జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఉన్నప్పుడు కెసిఆర్ సూచనల మేరకు లక్షలాది ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎలక్షన్ కమిషన్ ప్రస్తుత సిఈఓ, డిఈఓలను ఓటర్ల జాబితాలపై ఎటువంటి జోక్యం లేకుండా మార్పు చేయడంతో, అటువంటి అధికారిని సీఎం తన ప్రధాన సలహాదారుగా నియమించుకుని వ్యవహారాలు నడపడం శోచనీయం అన్నారు. అనర్హులను అందలం ఎక్కించడంలో కెసిఆర్ తనకు తానే సాటి అన్నారు.

# 'భోళా శంకర్' సంగీత్ వేడుక

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈమూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో మెగాస్టార్‌కు జోడీగా తమన్నా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి చెల్లెలు పాత్రలో కన్పించనుంది.. కీర్తికి జోడీగా హీరో సుమంత్ కన్పించబోతున్నారు. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ అందుకున్న తర్వాత మెగాస్టార్ చేస్తున్న చిత్రమిది.. భారీ అంచనాలు ఈచిత్రంపై ఏర్పాడ్డాయి. గత నెలలో స్విడ్జర్లాండ్‌లో తమన్నా, చిరంజీవిపై డ్యూయెట్ సాంగ్ షూట్‌ను కంప్లీట్ చేశారు. ఈసందర భంగా మెగాస్టార్



చిరంజీవి చిరు లీక్స్ పేరుతో అక్కడి ఫొటోలను పంచుకున్నారు.. ప్రస్తుతం కీర్తిసురేష్, సంగీత్ ఈవెంట్ సాంగ్‌ను షూట్ చేస్తున్నారు. సినిమాలో నటిస్తున్న నటీనటులందరూ కూడ ఈ సాంగ్‌లో కన్పించబోతున్నారు.. తాజాగా ఈసాంగ్‌ను లీక్ చేస్తున్నట్టు మెగాస్టార్ ట్విట్టర్‌లో ఒక ఆడియో రిలీజ్ చేశారు. చెప్పినట్టుగానే 5 గంటలకు ఇన్‌స్టాగ్రామ్‌లో సంగీత్ సాంగ్ షూట్‌కు సంబంధించిన దృశ్యాలు అన్ని కూడ వీడియో రూపంలో పంచుకున్నారు. షూటింగ్ సెట్‌లో మెగాస్టార్ చిరంజీవి అందరితో ఫుల్‌గా కలిసిపోయి కుర్రాడిలో మారిపోయి ఎంజాయ్‌చేస్తూ కన్పించారు. దర్శకుడు మెహర్ రమేష్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్‌తో కూడ చిరంజీవి మాట్లాడుతూ కన్పించారు. వీడియో ఫైనల్‌గా తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్‌తో కలిసి డ్యాన్స్ స్టెప్పులు వేసిఅలరించారు. ఈ వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది.

# తెలంగాణ సిఎంకు శర్వానంద్ ఆహ్వానం



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఇటీవల రక్షితను వివాహం చేసుకున్నారు. జైపూర్‌లోని లీలా ప్యాలెస్ లోని విక్రమ్ ఆదిత్య బాల్‌రూమ్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్‌చరణ్, సిద్ధార్థ్, ఆదితి రావు హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ , విక్రమ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కాగా ఈనెల 9 (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో సాయంత్రం 7.30 గంటలకు వివాహ రిసెప్షన్ జరగనుంది.. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కాగా ఈ రిసెప్షన్‌కు తెలంగాణ సిఎం కేసిఆర్‌ను శర్వానంద్ స్వయంగా ఆహ్వానించారు.. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతున్నాయి..

# నాగశౌర్య 'రంగబలి' టీజర్



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య తాజా చిత్రం రంగబలి.. ఈచిత్రం ద్వారా పవన్ దాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఎస ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధ మవుతోంది.. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. తాజాగా మేకర్స్ అన్ని ప్రధాన పాత్రలు, బ్యాక్‌డ్రాప్‌ను పరిచయం చేస్తూ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.. దూకుడు స్వభావం, లోకల్ ఫీలింగ్స్ ఉన్న హీరో చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతూ ఉంటాడు.. తనని అందరూ విమర్శి స్తుంటే హీరోయిన్‌మాత్రం తను చాలా సాఫ్ట్ అని భావిస్తుంది.. హీరో తండ్రికి మెడికల్ షాప్ ఉంది.. కానీ హీరోకి మెడిసిన్‌కి సంబంధించిన బేసిక్స్ తెలియవు.. హీరోయిన్ వృత్తిరీత్యా డాక్టర్.. నాగశౌర్యఈ పాత్రను చాలా యీజ్‌తో డైనమిక్‌గా పోషించారు. గోదావరి యాసలో డైలాగులు చెప్పి అలరించారు.. యుక్తి తరేజా కూల్‌గా కన్పించింది. సత్య, సప్తగిరి, ఇతర హాస్య నటులు తగిన వినోదాన్ని పంచారు. వినోదం, రొమాన్స్‌తోపాటు యాక్షన్ కూడ ఉంటుంది. పవన్ భాసంశెట్టి అన్ని కమర్షియల్ హంగులతో కూడిన చిత్రంతో ముందుకు వచ్చారు. ఈచిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.. టీజర్ సినిమాపై మంచి అంచనాలను పెంచేసింది.

# బాలకృష్ణ మూవీకి 'భగవంత్ కేసరి' టైటిల్



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ బ్యానర్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది, డెడ్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం ఎన్‌బికె108కు 'భగవంత్ కేసరి' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఇది ఈచిత్రంలో బాలకృష్ణ పాత్ర పేరు.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది.. టైటిల్ లోగో భారతదేశ చిహ్నం (అశోక సింహ రాజధాని)తో అద్భుతంగా డిజైన్ చేశారు. బాలకృష్ణ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో డిఫరెంట్ డ్రెస్సింగ్ స్టైల్‌లో కన్పించారు. బ్రౌన్ కలర్ కుర్తా, ఫార్మల్ ప్యాంట్ ధరించారు. అయన చేతులకు ఒక బ్రాస్‌లెట్, ఒక వాచ్, మెడలో స్టోన్ కన్పించాయి.. మోకాళ్లపై కూర్చున్న బాలకృష్ణ ఆవేశంతో ఒక ఆయుధాన్ని నేలపై కొట్టారు.. బ్యాగ్రౌండ , బాలకృష్ణ ఎక్స్ ప్రెషన్స్ చూస్తే ఈ పిక్చర్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లోనిదని తెలుస్తోంది.. అనిల్ రావిపూడి ఈసిని మాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని గెటప్, క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు.. టైటిల్ లాగే పోస్టర్ కూడ మన దృష్టిని ఆకర్షిస్తోంది.. నిర్మాతలు దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.. టైటిల్ పోస్టర్‌ను ప్రత్యేక పద్ధతిలోలాంచ్ చేశారు.. టైటిల్ పోస్టర్ల 108 లొకేషన్లలో 108 హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. అంతే కాదు బాలకృష్ణ పుట్టినరోజు జూన్ 10 కోసం మరిన్ని సర్‌ప్రైజ్‌లు అందించబోతున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలకపాత్రలో కన్పిం చనుంది.. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌కు పరిచయం అవుతు న్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. భగవంత్ కేసరి విజయదశమి (దసరా) కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'కాలింగ్ సహస్త్ర'లో కొత్త సుధీర్‌ను చూస్తారు

యాక్టర్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'.. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహిస్తున్నారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సుధీర్ సరసన డాలిశ్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం నుంచి



తాజాగా కలయా నిజ మా.. అనే లిరికల్ సాంగ్‌ను మీడియా వారి చేతులమీదుగా విడుదల చేశారు.. అనంతరం సుడిగాలి సుధీర్ మాటా ్లడారు. మీడియాఫ్యామిలీకి థాంక్స్ అన్నారు. మోహిత్, లక్ష్మీప్రియాంకగారికి ధన్యవాదాలుఅని తెలిపారు. చిత్రమ్మగారి ఆశీస్సులు మాకెపుడూ ఉంటాయ న్నారు.. సన్నీ బ్యూటిఫుల్ విజువల్స్ అందించారని అన్నారు.. మూడేళ్ల కష్టం ఈచిత్రమన్నారు.. చాలా స్ట్రగుల్స్ దాటి ఈ స్టేజ్‌కి చేరుకున్నామని తెలిపారు. దర్శకుడు కథ చెప్పే సమయలో బ్లూటూత్ స్పీకర్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ కథను చెబుతూ వచ్చారన్నారు. అంత రేంజ్‌లో మూడ్ క్రియేట్ చేసిన సినిమా అన్నారు. ఇప్పటి వరకు తానుచేసిన సినిమాలకు భిన్నంగా డిఫరెంట్ జానర్‌లో చేసిన సినిమా అన్నారు. అందరూ చాలా కష్టపడ్డార న్నారు..కార్యక్రమంలో కెఎస్ చిత్ర, లిరిసిస్ట్ లక్ష్మీ ప్రియాంక, సంగీత దర్శకుడు మోహిత్, సినిమాటోగ్రాఫర్ సన్నీ.డి, యూ ట్యూబర్ రవితేజ, నిర్మాత వెంకటేశ్వరుల, నటుడు శివబాలాజీ, చిత్ర దర్శకుడు అరుణ్ విక్కిరాలా, హీరోయిన్ డాలిశ్య తదితరులు మాట్లాడారు.

# 'నరసింహనాయుడు' రీరిలీజ్



నందమూరి బాలకృష్ణ హీరోగా బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం నరసింహనాయుడు మరో సారి ప్రేక్షకులను అలరించనుంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 10న 4కె వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ప్రసన్నకుమార్ మాట్లాడారు.. నరసింహనాయుడు హిస్టరీ సృష్టించిన చిత్రమన్నారు. ఇపుడీ చిత్రాన్ని డిజిటలైజ్ ఏసి ప్రపంచ వ్యాప్తంగా 750నుంచి 1000 థియేటర్లలో ఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. మేడికొండ మురళీకృష్ణ మాట్లాడుతూ, బాలకృష్ణ, బి.గోపాల్ ఎంత పెద్దహిట్ కాంబినేషనో అందరికీ తెలిసిందే అన్నారు.. ఆ రోజుల్లో ఎంత ఘన విజయం సాధించిందోవిదితమే అన్నారు. ఇపుడు రీరిలీజ్ చేస్తున్నామని మళ్లీ ఈచిత్రం ఓసెన్సే షన్ అవుతుందన్నారు.

# వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్ డేట్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఇపుడు పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కొన్నిరోజుల నుంచి వరుణ్ , తన కోస్టార్ హీరోయిన్ లావణ్య త్రిపాఠిలకు సంబంధించి కొన్ని రూమర్స్ విన్పిస్తూ వచ్చాయి.



త్వరలో వీరు పెళ్లిచేసుకోనున్నారని ప్రస్తుతానికి ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే టాక్ వచ్చింది.. అయితే ఇపుడు అఫీషియల్‌గా క్లారిటీ బయటకు వచ్చింది. ఈ ఇద్దరూ అతి త్వరలోనే వివాహ బంధంతో ఒకటి కానున్నారు. ఈనెల 9న వీరు పెద్దల సమక్షంలో ఎంగేజ్‌మెంట్‌కు రెడీ అవుతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది. దీంతో ఈ శుభవార్త రాగానే ఫ్యాన్స్‌తోపాటు సినీవర్గాలకు ఈ యంగ్ జోడీకి ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు.

# ఫ్యామిలీ అంతా కలిసిఎంజాయ్ చేసేలా 'అన్‌స్టాపబుల్'

హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్... బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న (శుక్రవారం) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈనందర్భంగా తాజాగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ నిర్మాత రజిత్‌రావుగారు సినిమా అంటే అంకిత భావం ఉన్న నిర్మాత అన్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ తప్పకుండా



ప్రముఖ సంస్థల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. భీమ్స్ మంచి సంగీతం అందించారని అన్నారు.. ఈచిత్రానికి పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.. పోస్టర్‌ను చూస్తుంటే ఈవివిగారి సినిమా లాంటి అనుభూతి కలుగుతుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. తొలి షో ఎక్కడ పడినా ఒక సీట్‌ను ఈవివిగారి కోసం ఉంచుతామని అన్నారు.. ఇది ఆయనకు మేము ఇచ్చే ఓ చిరుకానుక అన్నారు. నేను నవ్వించిన సినిమా విజయాన్ని సాధించిందని, ఈసినిమా కూడ తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని అన్నారు. నిర్మాత రజిత్‌రావు మాట్లాడుతూ, మా అబ్బాయి పేరుతో ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌ను స్థాపించటం జరిగిందన్నారు.
ఈసినిమాలో పనిచేసిన సన్నీ, సప్తగిరి, దర్శకుడు రత్నబాబుఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా ఫ్యామిలీ అంతా కలిసి చూసే క్లీన్ ఎంటర్‌టైనర్ అన్నారు. క్వాలిటీ కామెడీ ఉంటుం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, హీరోలు విజే సన్నీ, సప్తగిరి తదితరులు మాట్లాడారు.









# మటన్ త్వరగా ఉడకాలంటే..

సండే వచ్చిందంటే చాలు.. చికెన్, మటన్,చేపలు, రొయ్యలు.. ఇలా ఏదో ఒక నాన్‌వెజ్ వంటకం ఉండాల్సిందే ! బయటి నుంచి ఆర్డర్ చేస్తే అది వేరే విషయం.కానీ వండాలంటే మాత్రం కష్టపడాల్సిందే.. అందులోనూ మటన్ అయితే చెప్పే పనే



లేదు. ఒక్కోసారి త్వరగా అయిపోతే మరోసారి ఎన్ని విజిల్స్ వచ్చినా మటన్ ఉడకనే ఉడకదు.ఆ సమయంలో మనం చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే ఇబ్బందిని అధిగమించడమే కాదు. గ్యాస్ కూడా పొదుపు చేయొచ్చు. అవేంటో తెలుసుకుంది.

**రాళ్ల ఉప్పు ....** మాంసాన్ని కడిగి నీళ్లన్నీ పోయేలా బాగా గట్టిగా పిండాలి. ఆ తర్వాత ఆ మాంసంలో కొద్దిగా రాళ్ల ఉప్పు (మామూలు ఉప్పు వేయకూడదు) వేసి బాగా కలిపి ఒక గంట తర్వాత వండితే మాంసం త్వరగా ఉడికిపోతుంది. ఉడకలేదంటూ మళ్లీ స్టౌపై పెట్టాల్సిన అవసరమే ఉండదు. మాంసం ఉప్పును బాగా పీల్చుకుని మెత్తగా ఉడికిపోతుంది.



**టీ ....** మాంసాన్ని వండే ముందు టీ డికాషన్ ( చక్కెర వేయకుండా) వడబోసి, దాన్ని మాంసంలో పోసి ఒక అరగంట లేక గంట ఉంచాలి. ఆ తర్వాత వండితే మటన్ త్వరగా ఉడికిపోతుంది. టీలో ఉండే ట్యానిన్లు మాంసాన్ని త్వరగా, మెత్తగా ఉడికేలా చేస్తాయి.

**వెనిగర్, నిమ్మరసం...** వెనిగర్ లేదా నిమ్మ రసం కూడా మాంసం ఉడకడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇవి ఆమ్ల ద్రవాలు కాబట్టి మాంసాన్ని త్వరగా ఉడికేలా చేయడంతో పాటు కూర వండేటప్పుడు మంచి ఫ్లేవర్ కూడా వచ్చేలా చేస్తాయి.

**టమాటోలతో...** టమాటోలో కూడా ఆమ్ల గుణం ఉంటుంది. అందుకే వీటిని పేస్ట్ చేసి వేయడం లేదా టమాటో సాస్ వేయడం వల్ల ఫలితం కనబడుతుంది. చాలామంది నాన్‌వెజ్ వంటకాల్లో టమాటో ముక్కలను వేసుకుంటూ ఉంటారు. కొంతమంది సాస్‌ని కూడా ఉపయోగిస్తారు. కాకపోతే వీటిని కూర ఉడికిన తర్వాత వేసుకోవడం వారికి అలవాటు.

అయితే తర్వాత వేయడం కన్నా పోపు సమయంలోనే వేసుకోవడం వల్ల మాంసం తొందరగా ఉడుకుతుంది.

**బొప్పాయి ఆకు...** మటన్ మెత్తగా ఉడకడానికి బొప్పాయి ఆకు లేదా పచ్చిబొప్పాయిని కూడా ఉపయోగించవచ్చు. ఇందులోని పెపైన్ అనే పదార్థం మాసంలోని బంధాలు విడిపోవడానికి, తద్వారా అది మెత్తగా మారడానికి ఉపయోగపడుతుంది.

**అల్లం తురుముతో...** అల్లంలో ఉండే ప్రొటియోలైటిక్ ఎంజైమ్‌ల కారణంగా మాంసం త్వరగా, మెత్తగా ఉడికేలా చేస్తాయి. సాధారణంగా మనం కూడ వండేటప్పుడు అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను ఉపయోగిస్తుంటాం. అలా కాకుండా అల్లం తురుమును ముందే వేసి మాంసం ఉడికిన తర్వాత వెల్లుల్లి పేస్ట్ వేసకోవడం వల్ల మాంసం తొందరగా ఉడుకుతుంది.

**ఎరుగు :** మటన్ వండటానికి ఒక గంటసేపు ముందు పెరుగులో నానబెట్టి ఆ తర్వాత వండితే సరి. మటన్ తొందరగా ఉడికి పోతుంది. పెరుగుకు బదులు మజ్జిగ వాడినా ఫలితం ఉంటుంది. దీనివల్ల మన శరీరానికి క్యాల్షియం కూడా అందుతుంది.



**పండ్లు కూడా....** మటన్ మెత్తగా ఉడకడానికి మనకు అందుబాటులో ఉండే పండ్లను కూడా ఉపయోగించవచ్చు. కివీ, ఫైనాపిల్, బొప్పాయి లాంటి పండ్లలో ఉన్న ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒక పండును తీసుకొని మెత్తగా చేసుకొని దాన్ని మాంసంలో వేస్తే సరిపోతుంది.అయితే మరీ ఎక్కువగా వేసేస్తే రుచి మారిపోయే అవకాశం ఉంటుంది.



కాబట్టి కొద్ది మొత్తాల్లో ఉపయోగించాలి. ❑

# వైకల్యాన్ని అధిగమించి విజేతలయ్యారు!

శరీరంలో ఏ అవయవం లోపించినా.. ఇక తమ జీవితం వ్యర్థమన్న నిరాశలోకి కూరుకు పోతుంటారు చాలామంది. కానీ తమలో ఉన్న ప్రతిభ, పట్టుదలతో ఈ లోపాల్ని అధిగమించి విజేతల య్యారు ముగ్గురమ్మాయిలు. ఇటీవలే విడుదలైన యూపిఎస్సీ-2022 ఫలితాల్లో ర్యాంకర్లుగా సత్తా చాటారు. ఈ ముగ్గురి విజయ ప్రస్థానం ఇలాంటి ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయకం !

**ఐదేళ్ల వయసులో చేయి పోగొట్టుకొని..** కేరళలోని తిరువనంతపురానికి చెందిన అఖిల బిఎస్ చిన్నతనంలో



అందరమ్మాయిల్లాగే ఆడుతూ పాడుతూ పెరిగింది. అయితే తనకు ఐదేళ్ల వయసున్నప్పుడు బస్సు ప్రమాదానికి గురైన ఆమె.. కుడి చేతిని కోల్పోయింది. ఆపై ఆమెకు ప్రోస్థటిక్ చేతిని అమర్చినా.. భుజం ఫ్రాక్చర్ కావడంతో అది సరిగ్గా ఇమడలేదు. ఇకపై ఒంటి చేత్తోనే తన పనులు చేసుకోడం, రాయడం నేర్చుకుంది. స్కూల్లో, కాలేజీలో టాపర్‌గా నిలిచిన ఆమె.. ఐఐటి మద్రాస్‌లో 'ఇంటిగ్రేటెడ్ ఎంఏ' పూర్తి చేశాక సివిల్స్‌పై దృష్టి పెట్టింది. మూడో ప్రయత్నంలో సివిల్స్ సాధించిన అఖిల.. ఐఎఎస్ కావడం తన చిన్ననాటి కల అంటోంది. 'సివిల్స్‌లో నాకు 760 ర్యాంకు వచ్చింది. స్కూల్లో ఉన్నప్పుడే మా టీచర్ నా మనసులో దీనికి సంబంధించిన బీజం వేశారు. దీంతో ఐఎఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఇక గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక దీనిపై పూర్తి దృష్టి పెట్టా. 2020 నుంచి వరుసగా మూడేళ్లు సివిల్స్‌రాశాను. మూడో ప్రయత్నంలో అర్హత సాధించా. ఏదేమైనా ఇదో పెద్ద సవాలనే చెప్తా. ఎందుకంటే నాలో ఉన్న శారీరక లోపం కారణంగా గంటల తరబడి కూర్చోలేను. ఒకవేళ అలా కూర్చుంటే వెన్నునొప్పి విపరీతంగా వస్తుంది. మెయిన్స్ పరీక్ష సమయంలో ఈ నొప్పితోనే పరీక్ష పూర్తిచేశా. అయినా సివిల్స్‌కు అర్హత సాధించడంతో నా ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. అయితే ఈ సారి ఐఎఎస్‌కు ఎంపిక కాకపోతే మళ్లీ ఎంట్రన్స్ రాస్తా. లక్ష్యాన్ని చేరుకునే దాకా ప్రయత్నం ఆపను.

అంటూ చెప్పుకొచ్చింది అఖిల.

**'థెయ్యం'.. గెలిపించింది!** సాధారణంగా ఇంటర్వ్యూలో మన మెదడుకు పదను పెట్టే ప్రశ్నలతో పాటు.. మన అభిరుచుల పైనా ప్రశ్నలడుగుతుంటారు. యూపిఎస్సీ ఇంటర్వ్యూలో అలాంటి ఓ ప్రశ్నకు సమాధానమిచ్చి.. ముఖాముఖి చేసే వారి మనసులు గెలుచుకోవడంతో పాటు అంతిమ ఫలితాల్లో 910 ర్యాంకు సాధించింది కేరళకు చెందిన కాజల్‌రాజు. అయితే కుడిచేతి మణికట్టు లేకుండానే జన్మించిందామె. పుట్టుకతోనే అరుదుగా వచ్చే ఫొకోమేలియా సిండ్రోమ్ అనే సమస్య ఇది. అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగానంటోంది కాజల్. మలబార్ జిల్లాలోని నీలేశ్వర్ నా స్వగ్రామం అక్కడ థెయ్యం అనే సంప్రదా నృత్యవేడుకను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పురుషులు పాల్గొనడం ఆనవాయితీ. అయితే నా అభిరుచుల్లో భాగంగా దీని గురించి ప్రస్తావించిన నాకు. ఇంటర్వ్యూలో ఇదే అంశంపై ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా.. ఇది కేవలం పురుషుల నృత్య వేడుక అని, మహిళలు చేయరని.. ఇలా దీనికి సంబంధించిన విషయాలను అర్థవంతంగా వివరించా. నా



విశ్లేషణాత్మక నైపుణ్యాలు ముఖాముఖీ బృందానికి నచ్చాయి. స్కూల్లో ఉన్నప్పుడే భవిష్యత్తులో జిల్లా కలెక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఐఐటి మద్రాసులో చదివా. తొలి ప్రయత్నంలోనే సివిల్స్‌కి అర్హత సాధించినందుకు సంతోషంగా ఉంది. అయినా మళ్లీ తదుపరి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం ప్రయత్నిస్తా. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు నేను చెప్పేది ఒక్కటే. రోజూ వార్తాపత్రికలు చదవండి. కరెంట్ అఫైర్స్‌పై పట్టు పెంచుకోండి. సమాజంలో ఏం జరుగుతోందో గ్రహించండి. అంటూ నేటి యువతకు మార్గనిర్దేశనం చేస్తోంది సివిల్స్ ర్యాంకర్.

**ఆ ప్రమాదం పట్టుదల పెంచింది ...**
కేరళ వయనాడ్‌కు చెందిన షెరిన్ షహానా కథ వింటే కళ్లు చెమర్చక మానవు. ఐదేళ్ల క్రితం అందరిలాగానే అన్ని పనులు



చేసుకునే ఆమె. ఆ సమయంలో ఇంటి టెర్రస్‌పై నుంచి ప్రమాదవశాత్తూ కింద పడిపోయింది. దీంతో రెండుచోట్ల పక్కటెముకలు విరగడంతో పాటు వెన్నెముకకు గాయాలయ్యాయి. రెండు చేతులు, కింది శరీర భాగం పక్షవాతంతో చచ్చుబడి పోయింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ పాజిటివ్‌గా ఆలోచించింది షెరిన్. శారీరక లోపాల్ని అధిగమించి.. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. ఇదే సివిల్స్ సాధించాలన్న పట్టుదల తనలో పెంచిందంటోందామె. ప్రమాదం తర్వాత నా జీవితం పునః ప్రారంభినట్లనిపించింది. రెండేళ్ల పాటు మంచానికే పరిమితమయ్యా. అయితే అదే సమయంలో నా శారీరక లోపాన్ని అధిగమించాలనుకున్నా. నాకు సాధ్యమయ్యేవి, సాధ్యం కానివి విభజించుకొని ముందుకు సాగాను. ఇదే నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రి పూర్తిచేశా. ఓవైపు పిల్లలకు ట్యూషన్స్ చెబుతూనే.. మరోవైపు యూజిసి పరీక్ష రాశాను. సివిల్స్‌కీ సన్నద్ధమయ్యాను నా శారీరక లోపంకారణంగా కనీసం పేజీలు కూడా తిప్పలేని పరిస్థితి. అయినా మరొకరి సహాయంతో పరీక్ష రాశాను. 913 ర్యాంకు వచ్చింది. ఇటీవలే క్యాలికట్ యూనివర్సిటీలో పిహెచ్‌డి లో చేరాను. ఉద్యోగంలో స్థిరపడ్డానేర్చుకోవడం మాత్రం ఆపను. అంటోంది షెరిన్. ఇక యూపిఎస్స్-2022 ఫలితాలొచ్చిన సమయంలోనూ కారు ప్రమాదానికి గురై ఆస్పత్రి బెడ్‌పైనే ఆమె ఫలితాలు చూసుకోవడం గమనార్హం. ❑

# ముల్లంగితో అందం



**మృత కణాలను తొలగించడం:** చెంచా ముల్లంగి తరుగుకు అరచెంచా పెరుగు, అయిదు చుక్కల బాదం నూనెను కలిపి మిశ్రమాన్ని ముఖానికి, మెడకు లేపనంలా పట్టించాలి. పావు గంట తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. ముఖచర్మం తేమగా మారుతుంది, కాంతివంతమవుతుంది.

**మచ్చలు దూరం :** చెంచా ముల్లంగి గుజ్జుకు అర చెంచా నిమ్మరసం, నాలుగైదు చుక్కల ఆలివ్ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసి పావుగంట అరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రపరచాలి. నిమ్మలోని విటమిన్ సి చర్మాని శుభ్ర పరుస్తుంది. మొటిమల మచ్చలు లేదా ఎండవల్ల కమిలిన చర్మం పూర్వపు కాంతిని సంతరించుకుంటుంది. ముల్లంగి రసంలో దూదిని ముంచి మచ్చలపై మృదువుగా రాసినా ప్రయోజనం ఉంటుంది. ఈ మిశ్రమాన్ని ముఖంపై 20 నిమిషాలు అరనిచ్చి చల్లని నీటితో శుభ్రపరచి మెత్తని వస్త్రంతో అద్దితే చాలు. వారంలో నాలుగైదుసార్లు ఇలా చేస్తే మటుమాయమవుతాయి.

**కాంతివంతంగా..** చెంచా ముల్లంగి రసానికి చెంచా ఓట్ మీల్ పొడర్, ఎగ్‌వైట్‌ను కలిపి ముఖానికి లేపనంలా పట్టించాలి. పావుగంట తర్వాత మృదువుగా రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తేచాలు. మృతకణాలు పోతాయి. చర్మకణాల్లోకర్తప్రసరణ జరిగి కాంతివంతంగానూ మారుతుంది.

**శిరోజాల ఆరోగ్యానికి :** ముల్లంగి రసంలో దూదిని ముంచి మాడుకు మృదువుగా రాసి తలకు టవల్ కట్టి ఓ అరగంట అరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసుకుంటే చుండ్రుండదు. జుట్టు ఆరోగ్యంగానూ పెరుగుతుంది.❑

# శిరోజాలకు పరిమళం..



వేసవిలో చెమటతో జుట్టు తడిసి ముద్ద వుతుంది. ఫలితంగా చుండ్రు, దురదతోపాటు వాసన. దీన్నుంచి రక్షణకు కొన్ని పరిమళ ద్రవ్యాలను తయారు చేసుకోవచ్చు. ఇవి శిరోజాలను తాజాగా ఉంచి, సువాసననూ ఇస్తాయి. పైగా జుట్టునూ పరిరక్షిస్తాయంటున్నారు నిపుణులు. వాటి తయారీ ఎలాగో చూడండి..

**గులాబీ రేకలతో..** రెండు గులాబీ పూల నుంచి రేకలను తీసి ఆరనిచ్చి పొడి చేయాలి. మరో గులాబీ రేకలను విడిగా తీసి ఉంచాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి పావు లీటరు నీళ్లు పోయాలి. అవి వేడెక్కాక గులాబీ రేకలను వేసి చిన్నమంట మీద బాగా మరగనివ్వాలి. గులాబీలో ఉండే ఎసెన్స్ పూర్తిగా నీటిలో దిగుతుంది. ఇందులో గులాబీ రేకల పొడిని రెండు చెంచాలు వేసి పావుగంట బాగా మరిగించి వడ కట్టాలి. ఇందులో చెంచా కలబంద గుజ్జు, అయిదు చుక్కల లావెండర్ నూనె, అరచెంచా రోజ్ ఎసెన్షియల్ ఆయిల్ వేసి మరోసారి కలిపి స్ప్రే సీసాలో భద్రపరుచుకోవాలి. బయటికి వెళ్లేటప్పుడు జుట్టుకు దీన్ని స్ప్రే చేసుకుంటే చాలు. రోజంతా శిరోజాలను తాజాగా ఉంచడమే కాకుండా కాలుష్యం నుంచీ కాపాడుతుంది.మాడును ఆరోగ్యంగా ఉండేలానూ చేస్తుంది.

**నారింజతో...** అరకప్పు గులాబీ నీళ్లలో 15 చుక్కల గులాబీ నూనె, అయిదారు చుక్కల నారింజ నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రాన్ని స్ప్రే సీసాలో నింపి బాగా షేక్ చేసి చల్లని ప్రదేశంలో భద్ర పరచాలి. తలస్నానం చేసి, బయటకు వెళ్లేటప్పుడు జుట్టుకు స్ప్రే చేసుకుంటే చాలు. శిరోజాలకు పరిమళం వ్యాపిస్తుంది. మాడుపై మురికీ పేరుకోదు. ❑

## చెలిచిట్కా



దోసెలపిండి పులిసినప్పుడు అందులో కొద్దిగా కొబ్బరిపాలు కలిపి చూడండి. దోసెలు కమ్మగా, రుచిగా వస్తాయి. ❑

# చిన్నారులకు పొదుపు విలువ..



పిల్లలను ముద్దు చేసే క్రమంలో తల్లిదండ్రులు వారు అడిగిందల్లా కొనిస్తారు. కొందరైతే లెక్కలు అడగకుండానే కోరిన డబ్బులు ఇచ్చేస్తుం టారు. ఇలా డబ్బు, పొదుపు విలువ తెలియకుండా పెంచితే భవిష్యత్తులో ఇబ్బందే.. మరేం చేయాలి అంటారా?

- చిన్నప్పుడు మనికి.. తాతయ్య, అమ్మమ్మ, పెద్దమ్మ.. ఇలా బంధువులు ఇచ్చిన డబ్బుల్ని డిబ్బీలో దాచుకునేవాళ్లం కదా! ఇప్పుడు అదే అలవాటుని మీ చిన్నారికీ చేయండి. తనకి ఎవరు ఏ కారణంతో డబ్బులు ఇచ్చినా.. అందులో కనీసం పదిహేను శాతం పొదుపు చేయాలనే నియమం పెట్టండి. ఇందుకోసం చిన్నపిల్లలైతే వారు మెచ్చే డిజైన్‌లో ఓ కిడ్డీబ్యాంక్ కొనివ్వండి. టీనేజర్స్ అయితే.. పోస్టాఫీసులో పొదుపుఖాతా తెరిపించండి. అప్పుడు వారికి ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది.
- పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శం. డబ్బు-పొదుపు విషయంలో మీరు కచ్చితంగా ఉండండి. నెల ప్రారంభంలో ఆర్భాటాలకు పోయి ఉన్న డబ్బంతా ఖర్చుచేసి నెల చివరల్లో దంపతులిద్దరూ కీచులాడుకోవద్దు. ఈ అలవాటు పసిపిల్లలపై ప్రతికూలంగా ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. ఖర్చులు అదుపు తప్పుతున్నప్పుడు సర్దుబాట్లూ వారికి తెలిసేలా చేయండి. అప్పుడు డబ్బు విలువ అర్థం చేసుకోగలరు. అలానే వారి దగ్గర రూపాయి ఉన్నా సరే! దాన్ని వినియె గించిన విధానం తప్పనిసరిగా పుస్తకంలో రాసుకోమనండి. ఇలా వారి లెక్కలో స్పష్టత ఉంటే ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది.
- పిల్లలకు డబ్బులు ఇచ్చి వదిలేయడం కాదు.. వారు సరిగానే ఖర్చుపెడుతున్నారో లేదో గమనిచండి. వారికి లాభనష్టాల తేడాలు, లావాదేవీల వివరాలు తెలిసేలా చేయండి. అలానే కోరుకున్న వస్తువుని సంపాదించుకోవాలంటే ఎంత కష్టపడాలో వారికి అర్థమయ్యేలా చెప్పాలి.❑

# ఆరోగ్యానికి ఆకుపచ్చని రసాలు..

కొంత మంది అమ్మాయిలకు రోజూ పండ్ల రసం తాగడం అలవాటు. అయితే చక్కెర స్థాయులు పెరిగే ప్రమాదం ఉందేమోననే అనుమానం వాళ్లకు మొదలైంది. వీటికి బదులు ఆకుపచ్చని రసాలను తీసుకుంటే ప్రయోజనాలెక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. ప్రత్యేకంగా ఏం సూచిస్తున్నారంటే..



**పోషకవిలువలతో..** యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే తోటకూ, కొత్తిమీర, కరివేపాకు, పుదీనా, బ్రకోలీ, గోధుమగడ్డి వంటి వాటితో తయారుచేసే రసాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్లు, ఖనిజలవణాలు, ఫైటో న్యూట్రియంట్లు క్లోరోఫిల్, కెరోటినాయిడ్స్ వంటివి ఈ రసాల్లో నిండుగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలోని మలినాలను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగు పడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి.

**పచ్చని పండ్ల తో..** కివీ, గ్రీన్ యాపిల్, జామ, ద్రాక్ష వంటివి కూడా ఈ తరహా పచ్చ రసాల్లోకి వస్తాయి. ఈ వర్ణ పండ్లలో ఉండే కెరోటి నాయిడ్స్, విటమిన్లు శరీరాన్ని శక్తిమంతం చేస్తాయి. ఈ రసాలను క్రమం తప్పక తీసుకుంటే మహిళల్లో తరచూ కనిపించే నీరసం, బలహీనత వంటివి దూరం చేయొచ్చు. అయితే వీలైనంత చక్కెరను కలపకుండా తీసుకోవడం మంచిది. అలాగే ఆకుపచ్చని కూరగాయలు క్యాబేజీ, కీర వంటివాటిలో ఎ,కె,సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అంతే కాదువీటిద్వారా అందే ఐరన్ మహిళలను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుంది. నిత్యం ఆరోగ్యంగానూ ఉంచుతుంది. ❑

# సత్యమే ప్రాణంగా..

**మామూలు** మనుషుల జీవితాలు, అవి నడిచే విధానాలు ఒకవైపుండే పురాణ పురుషుల స్త్రీల కథలు అవి జరిగిన తీర్లు ఆశ్చర్యం గొలిపేలా ఉంటాయి. మహారాజులైనా, దేవకన్యలైనా, రాజకుమారైలైనా విధివంచితులు అయినప్పుడు సర్వసాధారణ పరిస్థితులకే తలవంచి కృష్టాలలోనే కాలం గడిపినా, పురాణ ప్రసిద్ధులుగా, పేరుగాంచి, అందరికీ నీతి బోధలుగావించేలా, ఆదర్శ ప్రాయంగా ఉండిపోతారు. అలాంటి వారిలో, సూర్య వంశపురాజైన హరిశ్చంద్రుడు ఒకరు. భక్తులకే భగవంతుడు అనేక బాధలు కల్పించి, పరీక్షలు పెట్టిచిన వరకు వారిని దరిచేర్చుకుని, వారి జీవనమార్గాలు ఎంత కఠినంగా ఉన్నా, ఎంత గొప్పవో, మానవాళికి హితబోధలు చేసేవిలా రూపొందిస్తాడు. అందరికీ తెలిసిన ఈ కథ ఆసక్తికరం. సత్యమే ప్రాణంగా భావించి తన లక్ష్యంగా ఎంచుకుని, అదేబాటలో అనేక బాధలు ఎదురైనా, తట్టుకుని గమ్యం చేరిన మహానుభావుడు హరిశ్చంద్రుడు. మహర్షి విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని సత్యదీక్షను పరీక్షించదలచి ఆయనను వలసిన ధనం అడిగాడు. అందులో భాగంగా విశ్వామిత్రుడు మాతంగ కన్యలను సృష్టించి వారిని పరిణయం గావించుకొమనగా ఏకపత్నీవ్రతుడిగానే ఉండి రాజ్యాన్నైనా వదులుకుంటానంటాడు. అదే అదనుగా రాజ్యం విడిచి పొమ్మని లేదా తాను కోరిన ధనం ఇమ్మని హరిశ్చంద్రుని శాశించగా హరిశ్చంద్రుడు కట్టుబట్టలతో, భార్యచంద్రమతి, కొడుకు లోహితాస్యునితో, వనవాసానికి బయల్దేరే సమయంలో, ఒక మాసం గడువుకోరాడు. ఆయనను ధనం కోసం పీడించడానికి, నక్షత్రకుడిని, వెంటపంపి అనుక్షణం హరిశ్చంద్రుడి వెంటబడి వేధించగా, కాశీనగరం చేరుకున్న ఆయనను అసత్యమాడించాలనే ఉద్దేశంతో, విశ్వామిత్రుడు కోరిన ధనం ఇవ్వలేనని చెప్పు, నినువీడివెడతాను, అన్న నక్షత్రకుడికి, భార్యచంద్రమతిని కాలకౌశికుడనే బ్రాహ్మణునికి అమ్మివేసి, అది చాలకపోతే తనను తానే కాటికాపరికి, అమ్ముకుని వలసిన ధనంతో నక్షత్రకుడిని పంపివేశాడు. కాలకేశికుడు అతని భర్యపెట్టిన అష్టకష్టాలను అనుభవించే చంద్రమతి కుమారుడైన లోహితాస్యుడిని పాముకాటు వేస్తే, అతను మరణిస్తాడు. మృతదేహంతో కాటికాపరిగా వ్యవహరి స్తున్న హరిశ్చంద్రుడి వద్ద, కాటిసుంకం చెల్లించలేనన్న ఆమెను, మంగళ సూత్రాల్ని అమ్మి బాలుని దహనం చేయమంటాడు మహాపతివ్రతయైన చంద్రమతి భర్తకు తప్ప తాళి ఎవరికీ కనపడదని ఆయనను తన భర్త హరిశ్చంధుడిగా గుర్తిస్తుంది. ఆ తర్వాత ఆమెను శిశుహంతకిగా, రాజకుమారుని చంపిందని చెప్పి భటులు ఆమెను నరికివేయాలని ఆజ్ఞాపిస్తే, సత్యం, ధర్మం, తప్పమరేమీ కోరని హరిశ్చంద్రుడు చివరకు భార్యనే విధించబోగా, ఆయన అనన్యసత్య దీక్షను అనేక రకాలుగా పరిశీలించిన మహర్షి విశ్వామిత్రుడు పార్వతీ పరమేశ్వరుల కటాక్షంతో లోహితాస్యుని బ్రతికించిన, వైనం సత్యంశక్తి ఎంతో హరిశ్చంద్ర గాథమానవాళికి, తెలియజేస్తుంది. అసత్యం ఎంత హీనమో, దాని వల్ల పతనాలేనని, సత్యం అన్నది, అన్ని బాధలను ఎదుర్కొనే అస్త్రం అని రుజువుచేసిన మహారాజు హరిశ్చంద్రుని, వ్యధా భరిత జీవితం, ఆయనను సత్యహరిశ్చంద్రుడిగా ఆ చంద్రార్కం నిలిపి ఆడితప్పని అద్భుత పురాణచరిత్ర కారకంగా అన్ని కాలాలకు, సత్యవ్రత గరిమను, గొప్పను విశదీకరిస్తుంది. కలకాలంనిలిచే సత్యకథ ఇది. ❑

ఆధ్యాత్మికం

# తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకే
# ఆసీస్ ఆలౌట్!

## ఓవల్ మ్యాచ్‌లో పుంజుకున్న భారత్ బౌలర్లు




**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఒకదశలో 73 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియాను ఆదుకున్నారు ఇద్దరూ భారత బౌలర్లను ఎదుర్కొనడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లనష్టానికి 327 పరుగులుచేసింది. మొదటిరోజే హెడ్‌సెంచరీచేస్తే స్మిత్ 95 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండోరోజు ఆటప్రారంభం అయిన కాసేపటికేస్మిత్‌సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో హెడ్ దూకుడుగా ఆడి 150 పరుగులుపూర్తిచేసాడు. ఈజోడీని విడదీసేందుకు షమీ, సిరాజ్ బౌన్సర్లు సంధించి విజయం సాధించారు. సిరాజ్ విసిరిన బౌన్సర్‌ను ఆడేక్రమంలో వికెట్‌కీపర్‌భరత్‌కు క్యాచ్ ఇచ్చిన హెడ్ 163 పరుగులతో పెవిలియన్‌చేరాడు. దీనితో 285 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే గ్రీన్‌ను ఆరుపరుగులకే షమీ ఔట్‌చేయగా స్టీవ్‌స్మిత్‌ను 121 పరుగుల వద్ద శార్దూల్ ఠాకూర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌స్టార్క్‌ను సబ్‌స్టిట్యూట్ పీల్డర్ డైరెక్ట్‌త్రో విసిరి రనౌట్‌చేసాడు. దీనితో రెండోరోజు లంచ్‌విరామం సమయానికి ఆసీస్ ఏడు వికెట్లనష్టానికి 422పరుగులుచేసింది. రెండోసెషన్‌లో అలెక్స్ కేరీ 48 జడేజా బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడాడు. అంపైర్ ఔటివ్వకపోవడంతో రివ్యూకోరిన రోహిత్ ఫలితం సాధించాడు. ప్యాట్‌కమిన్స్ తొమ్మిది, నాథన్ లియాన్‌తొమ్మిది కాసేపు ఢీకిన్నా సిరాజ్ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు పరిమితం అయింది. రెండోరోజు 108 పరుగుల వ్యవధిలో భారత బౌలర్లు ఏడు వికెట్లుతీసారు. మహ్మద్‌సిరాజ్‌కు నాలుగు వికెట్లు దక్కగా షమీ, శార్దూల్‌టాకూర్ చెరో రెండు వికెట్లుతీసారు. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. మొదటిరోజు ఆస్ట్రేలియా ఆడిన తీరుచూస్తే 550 ఆరువందలపరుగులుచేస్తుందనిపించింది. రెండోరోజు భారత్ బౌలర్లు పుంజుకుని వారిని కట్టడిచేసారు.




# 50 వికెట్ల రికార్డు సాధించిన సిరాజ్

## బిసిసిఐ అభినందనల ట్వీట్

**లండన్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ మహ్మద్‌సిరాజ్ అద్భుత ప్రదర్శనచేసాడు. తొలిరోజు ఖవాజాను డకౌట్‌చేసి వికెట్ల ఖాతా తెరిచిన సిరాజ్ రెండోరోజు ఉదయాన్నే హెడ్‌ను ఔట్‌చేసి భారత్‌కు కీలకబ్రేక్ ఇచ్చాడు. తర్వాత టెయిలెండర్లను పెవిలియన్‌చేర్చి ఆస్ట్రేలియాను 469 పరుగులకు పరిమితంచేయడంలో కీలకంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 28.3 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 108 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు.
దీనితో టెస్టుల్లో 50 వికెట్లను తీసిన రికార్డుసాధించాడు. 42వ భారత బౌలర్‌గా సిరాజ్‌నిలిచాడు. బిసిసిఐ హైదరాబాద్‌పేసర్‌ను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో చక్కగా బౌలింగ్‌చేసినసిరాజ్ ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు.
2020 డిసెంబరులో మెల్‌బోర్న్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన టెస్టుద్వారా సిరాజ్ టెస్టుల్లోకి అడుగుపెట్టాడు. 19వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సిరాజ్ ఇప్పటివరకూ 51 వికెట్లను తీసాడు.
తొలిటెస్టులోనే ఐదు వికెట్లు తీసిన సిరాజ్ అందివచ్చిన ఛాన్స్‌లన్నీ వినియోగించాడు. తొలిసిరీస్‌లోనే 13 వికెట్లుతీసినసిరాజ్ 2021లో ఇంగ్లండ్ గడ్డపై 21 వికెట్లు తీసాడు. సిరాజ్ తీసిన 50 వికెట్లలో 35 వికెట్లు విదేశాల్లోనే తీసాడు. దూకుడుగా ఆడే తత్వం ఉన్న సిరాజ్ ఆటలోనేకాకుండా మాటల్లోకూడా దూకుడుగానే ఉంటాడు.

# యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టులోకి మళ్లీ మొయిన్ ఆలీ



**లండన్:** ఇంగ్లండ్‌జట్టులోని ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీ సంచలన నిర్ణయం ప్రకటించాడు. టెస్టు రిటైర్మెంట్‌పై తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. 35 ఏళ్లమొయిన్ ఆలీ 2021 సెప్టెంబరులో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ కోచ్ మెక్‌కలమ్‌లు నచ్చచెప్పడంతో ఆతడు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు అంగీకరించాడు. దీనితో ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు మొయిన్ ఆలీనిఈనెల 16నుంచి ప్రనారంభం అవుతున్న యాషెస్ సిరీస్‌కు ఎంపికచేసింది. వాస్తవానికి యాషెస్ తొలి రెండు టెస్టులకు ఇంగ్లండ్ ఇదివరకేజట్టునుప్రకటించింది. ఐర్లాండ్‌తోమ్యాచ్ సందర్భంగా ఆజట్టు కీలకస్పిన్నర్ జాకలీచ్ గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో యాషెస్ మొత్తానికి దూరం అయ్యాడు. లీచ్‌స్థానంలో ఆల్‌రౌండర్లు రెహాన్ అహ్మద్, విల్‌జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లలో ఎవరో ఒకరిని ఇసిబి జట్టులోకి తీసుకుంటుందని భావించారు. కానీ మొయిన్ ఆలీమాదనే ఇసిబి నమ్మకం పెంచుకోవడంతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకునేలా ఒప్పించి జట్టులోకి తీసుకుంది. 2021లో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆలీ అప్పటినుంచి కనీసం రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఆడలేదు. ఆలీరాకతో ఇంగ్లండ్ స్పిన్ యూనిట్ బలం అవుతుందనిఇసిబి విశ్వసిస్తోంది. ఇప్పటివరకూ 64 టెస్టులాడిన ఆలీ ఐదు సెంచరీలతో 2914 పరుగులుచేసాడు. 112 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 195 వికెట్లుతీసాడు. యాషెస్‌లోభాగంగా తొలిరెండు టెస్టులకు ఇంగ్లండ్‌జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, జానీ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, డాన్‌లారెన్స్, ఓలిపోప్, మాథ్యూపాట్స్, ఓలిరాబిన్‌సన్, జోరూట్, జోష్‌టంగ్, క్రిస్‌వోకన్స, మార్క్‌వుడ్, మొయిన్ ఆలీలు ఉన్నారు.




# టీమిండియాకు సవాల్ విసిరిన స్టీవ్‌స్మిత్

**లండన్:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌కు టీమిండియాతో మ్యాచ్ ఆడటం అంటే ఎంతో తహతహలాడతాడు. టీమిండియాతో టెస్టుల్లో మంచి ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ ఒక్కసారి క్రీజులోకి వచ్చాడంటే ఔట్‌చేయడం మహాకష్టం. టీమిండియాకు కొరకరాని కొయ్యగా తయారయిన స్మిత్ తాజాగా మరో సెంచరీతో మెరిసాడు. టెస్టుల్లో టీమిండియాపై మంచి రికార్డు కలిగిన స్మిత్ ఈసారి ప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌లో సెంచరీమార్క్ అందుకున్నాడు. 229 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్న స్మిత్‌కు టెస్టుల్లో ఇది 31వ సెంచరీకాగా టీమిండియాపై తొమ్మిదోసెంచరీ. ఈనేపథ్యంలో స్మిత్ ఒక అరుదైన రికార్డుసాధించాడు. టీమిండియాపై టెస్టుల్లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్లలో రూట్‌తోకలిసి స్మిత్ తొమ్మిదిసెంచరీలు సంయుక్తంగాచేసి తొలిస్థానంలో నిలిచాడు. తర్వాతస్థానంలో రికీ పాంటింగ్, వివ్‌రిచర్డ్స్, సర్ గ్యారీ ఫీల్డ్‌సోబర్స్‌లు ఎనిమిదేసి సెంచరీలతో నిలిచారు. కాగా స్టీవ్‌స్మిత్ 111 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టాడు.

# ఆసియాకప్ టోర్నీకోసం ఐసిసిని ఆశ్రయించిన పాక్‌బోర్డు




**కరాచి:** ఆసియాకప్ నిర్వహణపై కొనసాగుతున్న వివాదంపై జోక్యంచేసుకుని పరిష్కరించాలని పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించింది. పాకిస్థాన్‌కు ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కాయి. తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించడం కుదరదని బిసిసిఐ తేల్చిచెప్పినసంగతి తెలిసిందే. భారత్ పాకిస్థాన్‌రాకుంటే భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్ తాము బాయ్‌కాట్‌చేస్తామని పాక్ బెదిరించింది. అయినా కూడా బిసిసిఐ దిగిరాలేదు. తమ జట్టును పాక్‌కు పంపించలేమని, ఆసియాకప్‌ను తటస్థ వేదికలో నిర్వహించాలని డిమాండ్‌చేసింది. తమ ఆతిథ్య హక్కులు కోల్పోడానికి పాక్ సుముఖంగా లేదు. ఈక్రమంలో పిసిబి ఛైర్మన్ నజామ్‌సేథీ కొత్తప్రతిపాదనచేసారు. రెండుదశల్లో ఆసియాకప్‌నిర్వహించాలని సూచించాడు. ఒకదశలో పాకిస్థాన్ మిగిలిన జట్లమ్యాచ్‌లు జరుగుతాయని, భారత్‌తో జరిగే మ్యాచ్‌లు అన్నింటినీ యుఎఇలో నిర్వహిస్తామని అలాగే టోర్నీ ఫైనల్‌కూడా అక్కడే ఉంటుందని తెలిపింది. భారత్‌ఫైనల్‌కు చేరకపోయినా ఆమ్యాచ్‌మాత్రం యుఎఇ వేదికగానే కొనసాగిస్తామని చెప్పింది. ఈ హైబ్రిడ్‌మోడల్‌పైనా బిసిసిఐ స్పందించలేదు. ఈమోడల్‌పై ఆసియా మండలిలోని ఇతర సభ్యదేశాలు కూడా ఆసక్తిచూపించలేదు. ఈ క్రమంలో టోర్నీని శ్రీలంక వేదికగా నిర్వహించాలన్న వాదన వచ్చింది. ఇందుకు పాకిస్థాన్ సుతరామూ అంగీకరించలేదు. తమకు న్యాయంచేయాలంటూ పిసిబి చీఫ్ నజామ్‌సేథీ ఇపుడు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించాడు. తమ హైబ్రిడ్‌మోడల్‌కు ఆమోదం లభించేలాచూడాలనికోరాడు. లేదంటే తర్వాతపాక్‌లోజరిగే ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలోకూడా సమస్య వస్తుందని ఐసిసి టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది.

# టెక్ మహీంద్రాలో ఎల్ఐసి వాటాల పెంపు

**ముంబై, జూన్ 8:** దేశంలోని ప్రభుత్వ బీమా సంస్థ ఎల్ఐసి అనేక కంపెనీల్లో పెట్టుబడులను పెడుతుంటుంది. పాలసీని విక్రయం ద్వారా ప్రజల నుంచి సేకరించిన సొమ్మును ఈక్విటీ మార్కెట్లలో, ప్రభుత్వ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది. ఈ క్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓపెన్ మార్కెట్ కొనుగోలు ద్వారా ఐటి సంస్థ టెక్ మహీంద్రా లిమిటెడ్‌లో తన పెట్టుబడుల వాటాను సుమారు 2శాతం మేర పెంచుకుంది. ఈ క్రమంలో ఎల్ఐసి 1.9 కోట్ల షేర్లను సగటున రూ.1,050.77 ధరకు కొనుగోలు చేసినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. నవంబరు 21, 2022- జూన్ 6, 2023 మధ్య కాలంలో ఇన్సూరెన్స్ దిగ్గజం రూ.2వేల కోట్ల విలువైన అదనపు షేర్లను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో ఎల్ఐసి హోల్డింగ్స్ 8.84 శాతానికి పెరిగాయి. ఈ వార్తలు వెలువడిన నేపథ్యంలో టెక్ మహీంద్రా షేర్లపై ఇన్వెస్టర్ల ఫోకస్ పెరిగింది. అనేక మంది టెక్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గురువారం మార్కెట్లో టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం ఎన్ఎస్ఇలో రూ.1,101 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన షేర్లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో షేరు ధర రూ.1,091.60 వద్ద కొనసాగుతోంది. 2023లో ఇప్పటివరకు స్టాక్ దాదాపు 8శాతానికిపైగా రాబడిని అందించింది. అలాగే స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,165వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర 943.70 రూపాయలు వద్ద ఉంది.



# ఆర్‌బిఐ రెపో రేట్లు యధాతథం


**ముంబై, జూన్ 8:** నిపుణులు, పరిశ్రమ వర్గాలు, మార్కెట్లు ఊహించినట్లుగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి కూడా వడ్డీరేట్లను పెంచకూడదని నిర్ణయించింది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేస్తూ ఊరటను ప్రకటించింది. ఎంపిసి తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. ఎంపిసి సమావేశంలో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు తాజా ప్రకటన వెలువడింది. నేటి పాలసీలో




వడ్డీరేట్లను హోల్డ్‌లో ఉంచడానికి ప్రధాన కారణం దేశ సెంట్రల్ బ్యాంకు ద్రవ్యోల్బణం అంచనాలను తగ్గించడం. దీనికి తోడు వినియోగదారుల ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి 2023లో 5.7శాతం నుంచి ఏప్రిల్ 2023లో 18 నెలల కనిష్టమైన 4.7శాతానికి తగ్గింది. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం తగ్గింపు కోసం వడ్డీరేట్లను స్థిరంగా ఉంచాలని కమిటీ నిర్ణయించింది. మార్కెట్లో అనేక మంది ఆర్థికవేత్తలతో పాటు, ఇండస్ట్రీ వర్గాలు గత కొన్ని రోజులుగా వడ్డీరేట్ల పెంపు బ్రేక్ కొనసాగుతుందని ఆశించారు. ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్టస్థాయిల వద్ద ఉన్నందున ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతోంది. రానున్న సమావేశాల్లో కూడా ఇదే ధోరణిని రిజర్వ్ బ్యాంకు కొనసాగించవచ్చని తెలుస్తోంది. తద్వారా వచ్చే యేడాది ప్రారంభంలో రేట్ల తగ్గింపులకు వెళ్లవచ్చని నిపుణులు ప్రస్తుతానికి అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో ద్రవ్యోల్బణం అంచనాలను 5.2శాతం నుంచి 5.1శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. రానున్న కాలంలో నమోదయ్యే ద్రవ్యోల్బణం డేటా ప్రకారం నిర్ణయాలు వేగంగా మారే అవకాశం ఉంది. అలాగే రానున్న యేడాది కాలంలో బ్యాంక్ ఫిక్స్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది.

# డిపాజిట్లపై వడ్డీరేట్ల ఎఫెక్ట్ నిల్

**ముంబై, జూన్ 8:** జూన్ 8న ముగిసిన మానిటరీ పాలసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంకు ప్రజలకు అతిపెద్ద ఊరటను ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే ఈ సారి కూడా రెపోరేటును 6.50 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. తాజా ప్రకటన పర్సనల్ లోన్, హోమ్ లోన్, కార్ లోన్ వంటి రుణాలు పొందిన వారికి పెద్ద ఊరటను అందిస్తోంది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేయడం వల్ల వారిపై కొత్త భారం పడలేదు. ఇప్పటికే యేడాదికి పైగా అధిక వడ్డీ రేట్లు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం విదితమే. ఇకపై రేట్ల పెంపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. కాబట్టి గృహ రుణాలు పొందాలనుకునే వారు ఇప్పుడు కలలను నెరవేర్చుకునేందుకు ముందుకు వెళ్లొచ్చు. మే 2022 నుంచి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటును 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. తాజాగా రేట్లలో మార్పులుండవని చెప్పడం ఫిక్స్‌డ్ డిపాజిటర్లకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. ఇకపై డిపా జిట్ రేట్లు పెరిగే అవకాశం కనిపించడం లేదు కాబట్టి, ఇప్పుడు డబ్బులు డిపాజిట్ చేయాలనుకునే వారికి మంచి సమయంగా చెప్పుకోవచ్చు. రానున్న కాలంలో రేట్లు తగ్గే అవకాశం ఉన్నందున హోమ్ లోన్ తీసుకోవాలనుకునే వారు కూడా ముందుకు వెళ్లొచ్చని ఫైనాన్స్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం 7-8 శాతం వడ్డీని, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 9శాతానికిపైగా వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ఇదే సమయంలో సీనియర్ సిటిజన్లకు సాధారణ కస్టమర్ల కంటే 0.50 శాతం అదనంగా రేట్లను అందిస్తున్నాయి. దేశంలోని వివిధ బ్యాంకులు అందిస్తున్న వడ్డీరేట్లను గమనిస్తే, ఆర్‌బిఎల్ బ్యాంకు 3.50 శాతం నుంచి 7.80శాతం, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.75శాతం, కరూర్ వైశ్యా బ్యాంకు 4శాతం నుంచి 7.50శాతం, కెనరా బ్యాంకు 4శాతం నుంచి 7.25శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.25శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3శాతం నుంచి 7.25శాతం, ఎస్‌బిఐ 3శాతం నుంచి 7.10 శాతం, బంధన్‌బ్యాంకు 3శాతం నుంచి 8శాతం, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 9.10శాతం, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.25శాతం, ఐఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4 శాతం నుంచి 8.50శాతం, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి 9శాతం, ఉత్రిష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8.25శాతం, ఈక్విటీస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.50శాతం నుంచి 8.50 శాతంగా ఉన్నాయి.



# రూ.500 నోట్లు కొనసాగిస్తాం: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, జూన్ 8:** నరేంద్ర మోడీ ప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసి, ఆ వెంటనే రూ.500, రూ.2000 కొత్త నోట్లను తీసుకొచ్చింది. పెద్ద నోట్ల రూపంలో నల్లధనం పేరుకుపోతుందని చెప్పి రద్దు చేసిన ప్రభుత్వం, రూ.2వేల నోటును తేవడం ఏంటనే విమర్శలు వచ్చాయి. రూ.2వేల నోటును కూడా తర్వాత రద్దు చేస్తారనే అంచనాలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. వాటిని నిజం చేస్తూ రూ.2వేల నోటును ఉపసంహరించుకుంటున్నట్లు ఇటీవలే ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసింది. ఈ యేడాది సెప్టెంబర్ చివరి వరకు బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం కల్పించడం తెలిసిందే. ఇక రూ.500 నోటును కూడా రద్దు చేయవచ్చనే అభిప్రాయాలు ఇప్పుడు తెగ వ్యాప్తిలోకి వస్తున్నాయి. ఇదే ప్రశ్నను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్‌ను మీడియా ప్రతినిధులు గురువారం అడిగారు. ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటించే సమావేశంలో ఇది చోటు చేసుకుంది. దీనికి గవర్నర్ శక్తికాంతదాస్ సూటిగా సమాధానం ఇచ్చారు. 'ఆర్‌బిఐ రూ.500 నోట్లను వెనక్కి తీసుకోవాలని అనుకోవడం లేదు. లేదా రూ.1000 నోట్లను ప్రవేశపెట్టాలని కూడా అనుకోవడం లేదు. దయచేసి దీనిపై వదంతులు తీసుకురావద్దని ప్రజలను కోరుతున్నాను' అని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ప్రతిపాదన లేని విషయాన్నే గవర్నర్ చెప్పగలరు కానీ, భవిష్యత్తులో ఇది జరగబోదని ఎవరూ చెప్పలేరన్నది విశేషం. ఇక వ్యవస్థలో ఉన్న రూ.2వేల నోట్లలో సగం మేర ఇప్పటికే బ్యాంకుల్లోకి వచ్చాయని శక్తికాంతదాస్ తెలిపారు. వెనక్కి వచ్చిన రూ.2వేల నోట్ల విలువ రూ.1.80 లక్షల కోట్లు ఉంటుందన్నారు. అంటే మొత్తం మీద వ్యవస్థలో రూ.3.62 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు ఉన్నాయి. వెనక్కి వచ్చిన రూ.1,80 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లలో 85శాతాన్ని ప్రజలు ఖాతాల్లో డిపాజిట్ చేసుకోగా, మిగిలిన 15 శాతాన్ని బ్యాంకులకు వచ్చి మార్చుకుని తీసుకెళ్లినట్లు దాస్ తెలిపారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఉదయం అప్రమత్తంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాల ప్రకటన తర్వాత పుంజుకున్నాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు లాభాల్లోకి మళ్లాయి. కానీ ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయడం కోసం కఠిన విధాన వైఖరిని అవలంబిస్తామని ఆర్‌బిఐ ప్రకటించడం సెంటిమెంటును దెబ్బతీసింది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ అనిశ్చితులు ఎదుర్కొంటోందని, అది భారత్‌పై కూడా ప్రభావం చూపుతుందనడం కూడా ఇన్వెస్టర్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స్ 294.32 పాయింట్లు క్షీణించి 62,848.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 91.85 పాయింట్లు నష్టపోయి 18,634.55 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్ర బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి.

# వాణిజ్యం

## రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులకు ఆర్‌బిఐ ఓకే

**ముంబై, జూన్ 8:** కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు ఆర్‌బిఐ తాజా ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇ-రూపీ వోచర్ల జారీ, రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డుల జారీ వాటిలో ముఖ్యమైనవి. బ్యాంకింగేతర ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్లు (పిపిఐ) జారీదారులు కూడా ఇ-రూపీ వోచర్లను ఇచ్చేందుకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే ఇ-రూపీ జారీ, రిడెమ్షన్‌ను మరింత సులభతరం చేసేలా, వీటిని వ్యక్తుల తరపున కూడా జారీచేసేందుకు అనుమతించింది. ఇ-రూపీ వోచర్ల ప్రయోజనాలను మరింత ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని ఆర్‌బిఐ తెలిపింది.




తద్వారా డిజిటల్ చెల్లింపులు మరింత పుంజుకుంటాయని పేర్కొంది. ఇప్పటి వరకు ఇ-రూపీని ఎన్‌పిసిఐ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 11 బ్యాంకులు మాత్రమే జారీచేస్తున్నాయి. ఈ వ్యవస్థలో ఒక క్యూఆర్ కోడ్ లేదా ఎస్ఎంఎస్ స్ట్రింగ్ వోచర్‌లను లబ్ధిదారుడి మొబైల్ ఫోన్‌కి పంపిస్తారు. వీటినే ఇ-రూపీగా భావించవచ్చు. అందులో నిర్దేశిత డబ్బును ముందే లోడ్ చేసి పెడతారు. ఒక రకంగా చెప్పాలంటే ఇవి ప్రీపెయిడ్ గిఫ్ట్ వోచర్ల లాంటివే. ఈ వోచర్ లేదా క్యూఆర్ కోడ్‌ను లబ్ధిదారుడు తనకు అవసరమైన చోట అంటే సంబంధిత సేవలు అందేచోట వినియోగించుకోవచ్చు. దీనికి బ్యాంకు, యాప్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి మధ్యవర్తిత్వ వేదికలేవీ అవసరం లేదు. విదేశాలకు ప్రయాణిస్తున్న భారతీయులకు అందుబాటులో ఉండే చెల్లింపుల వ్యవస్థను ఆర్‌బిఐ మరింత విస్తరించింది. విదేశాల్లోని ఎటిఎంలు, పిఓఎస్ మెషీన్లు, ఆన్‌లైన్ మర్చంట్ల వద్ద ఉపయోగించుకునేలా రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను జారీచేసేందుకు బ్యాంకులకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే రూపే డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డులను విదేశీ భూభాగాల్లోనూ జారీచేసేందుకు అనుమతించింది. ప్రపంచ వ్యాప్తంగా రూపే కార్డుల వినియోగం పెరుగుతుందని శక్తికాంత దాస్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.